RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 13.12.2024 | సంపుటి : 11 సంచిక : 150 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి 98483 28698

సామాన్యుని స్వరం JANAMSAKSHI TV



## పన్నూ బ్యాంక్ వివరాలివ్వలేం

**భారత్‌కు వెల్లడించిన అమెరికా**

**న్యూయార్క్(జనంసాక్షి):** అమెరికాలోని ఖలిస్థానీ ఉగ్రవాది, సిఖ్స్ ఫర్ జస్టిస్ గురుపత్వంత్ సింగ్ పన్నూ బ్యాంకు వివరాలను భారత్‌కు ఇవ్వడం సాధ్యం కాదని అక్కడి పోలీసులు వెల్లడించారు. 2020లో పంజాబ్‌లోని మోగా డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంపై ఖలిస్థానీ పతాకం ఎగరేసిన కేసుకు

మిగతా 2లో..



**మంత్రివర్గ విస్తరణపై అధిష్టానానిదే**

## తుది నిర్ణయం

**డిప్యూటీ సీఎం భట్టి**

**ఢిల్లీ(జనంసాక్షి):** మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు మల్లు భట్టి విక్రమార్క గురువారం

మిగతా 2లో..

# గడ్కరీజీ!.. రీజనల్ రింగురోడ్డుకు అనుమతులిప్పించండి

**సాంకేతిక,ఆర్థిక అనుమతులతోపాటు హైదరాబాద్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయండి**

**హైదరాబాద్-విజయవాడ ఆరువరుసల విస్తరణ డీపీఆర్‌ను ఆమోదించాలని కేంద్రమంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**



- ఢిల్లీలో కేంద్రమంత్రులతో సీఎం రేవంత్ వరుస భేటీలు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌తోనూ సమావేశమయ్యే అవకాశం
- టీపీసీసీ కార్యవర్గం ఎంపిక, మంత్రివర్గ విస్తరణపై చర్చించనున్న ముఖ్యమంత్రి

**ఢిల్లీ(జనంసాక్షి):** రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగానికి (159 కి.మీ.) అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులు వెంటనే ఇవ్వాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం రాత్రి సమావేశమయ్యారు. 2017లోనే ఆర్‌ఆర్‌ఆర్

మిగతా 2లో..

# రైతుకు బేడీలేస్తారా?

- విచారణ జరిపించి నివేదిక ఇవ్వండి..
- హీర్యానాయక్ ఘటనపై సీఎం సీరియస్
- నిమ్స్‌లో రైతుకు చికిత్స అందిస్తున్న వైద్యులు

**హైదరాబాద్(జనంసాక్షి):** లగచర్ల దాడి కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న రైతు హీర్యానాయక్‌కు సంగారెడ్డి జైలులో వైద్య పరీక్షల సమయంలో ఛాతీనొప్పి వచ్చింది. జైలు నుంచి ఆస్పత్రికి తరలిస్తుండగా రైతు హీర్యానాయక్‌కు బేడీలు వేసి తీసుకెళ్లిన ఘటనపై సీఎం రేవంత్

మిగతా 2లో..



# ప్రార్థనామందిరాల్లో ఎలాంటి సర్వేలు జరపొద్దు

**తీర్పులు, మధ్యంతర ఉత్వర్వులు ఇవ్వొద్దు**

**అన్ని న్యాయస్థానాలకు సుప్రీం కోర్టు ధర్మాసనం హుకుం**

**ఢిల్లీ(జనంసాక్షి):** దేశ వ్యాప్తంగా పలుచోట్ల వివిధ ప్రార్థనా స్థలాల్లో నిర్వహిస్తున్న సర్వేలు ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తున్న తరుణంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న సర్వేలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఏ కోర్టులోనూ ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించిన పిటిషన్లు తీసుకోరాదని, అలాగే ఎలాంటి ఆదేశాలు జారీ చేయరాదని స్పష్టం చేసింది. ప్రార్థనా స్థలాల చట్టం-1991కి సంబంధించి అనుకూలంగా, ప్రతికూలంగా దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టానికి





సంబంధించి బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఆయనతోపాటు వివిధ పార్టీల నాయకులు జితేంద్ర అహ్వాద్, శరద్‌పవార్, మనోజ్ కుమార్ ఝా తదితరులు కూడా వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటన్నింటిపై నాలుగు

మిగతా 2లో..

# జయహో గుకేశ్..

**18 ఏళ్లకే ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన భారతీయుడు**

**రాష్ట్రపతి, ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ అభినందనలు**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 12(జనంసాక్షి):** భారత యువ గ్రాండ్ మాస్టర్ గుకేశ్ ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా అవతరించాడు. చివరిదైన 14వ గేమ్‌లో చైనాకు చెందిన లిరెన్‌ను ఓడించిన గుకేశ్ ప్రపంచ ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నాడు. అత్యంత చిన్న వయసులో 18 ఏళ్లకే గుకేశ్ ఈ ఘనత సాధించి చరిత్ర సృష్టించాడు. మొత్తం 14 గేమ్‌లలో గుకేశ్ 3, లిరెన్ 2 గేమ్‌లో విజయం సాధించారు. తొమ్మిది గేమ్‌లు డ్రాఅయ్యాయి.

మిగతా 2లో..



# పొరపాట్లు లేకుండా సర్వే

- ఈనెల 31లోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి
- సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కూడా భాగస్వామ్యం.. మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు

**హైదరాబాద్,డిసెంబర్ 12 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కలెక్టర్‌ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధించిన మంత్రి.. పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, సామాజిక సర్వే తదితర అంశాలపై సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు మంత్రి. ఈకార్యక్రమంలో సీఎం సలహాదారు, సీఎస్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31 లోగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. దీనికి సంబంధించి ప్రతి 500 మందికి ఒక సర్వేయర్‌ను నియమించుకోవాలన్నారు. సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా

మిగతా 2లో..

# 'జమిలి'కి ఓకే..

**ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ ఆమోదం!**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** జమిలి ఎన్నికలకు సంబంధించి మరో ముందడుగు పడింది. వీటికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాల సమాచారం. దీంతో కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో 13, 14 తేదీల్లో తప్పనిసరిగా సభకు హాజరు కావాలని తమ ఎంపీలకు భాజపా, కాంగ్రెస్‌లు విప్ జారీ చేశాయి. జమిలి ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతోన్న వేళ.. దీనిపై ఏకాభిప్రాయం సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు

మిగతా 2లో..



# ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మళ్లీ తుపాకుల మోత

**నారాయణ్‌పూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్**

**ఏడుగురు మావోయిస్టులు మృతి**



**దంతెవాడ్ల(జనంసాక్షి):** ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ తుపాకుల మోతతో దద్దరిల్లింది. నారాయణ్‌పూర్ జిల్లా లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. యాంటీ నక్సల్ ఆపరేషన్‌లో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగావ్ జిల్లాల భద్రతా బలగాలు బస్తర్ పరిధిలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ దళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో దండకారణ్యంలో కూంబింగ్ చేస్తుండగా భద్రతాబలగాలపైకి మావోయిస్టులు కాల్పులకు దిగారు. దీంతో దళాలు ఎదురుకాల్పులు జరిపాయి. తెల్లవారుజామున 3 గంటల నుంచి ఈ ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఏడుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ సంఖ్య పెరిగే అవకాశముంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో మావోయిస్టుల కోసం ముమ్మర గాలింపు చేపట్టారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా ఇప్పటి వరకు యూనిఫాంలు ధరించిన ఏడుగురు గుర్తుతెలియని నక్సలైట్ల మృతదేహాలు స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ ఐజీ పీ సుందర్ రాజ్ తెలిపారు. సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని చెప్పారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో మావోయిస్టుల

మిగతా 12లో..



## ప్రమాణస్వీకారోత్సవానికి రండి..

**జిన్‌పింగ్‌కు అమెరికా ఆహ్వానం**

**న్యూయార్క్(జనంసాక్షి):** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈక్రమంలో ఆయన మరికొన్ని రోజుల్లో ఆ బాధ్యతలు స్వీకరించనున్నారు. అయితే, ఈ బాధ్యత స్వీకరణ కార్యక్రమానికి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది. ఈమేరకు పలు అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వెలువడ్డాయి. జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని జిన్‌పింగ్‌కు ఆహ్వానం పంపించారట. అయితే, ఈ ఆహ్వానంపై వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయం స్పందించలేదు. మరోవైపు.. ఇటీవల ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చైనా అధ్యక్షుడితో


మిగతా 2లో..

# రైతులేమైనా ఉగ్రవాదులా?

**హీరానాయక్‌కు బేడీలు వేయడం అమానవీయం : కేటీఆర్**

**హైదరాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి):**

**హైదరాబాద్(జనంసాక్షి):** గుండెపోటుకు గురయిన లగచర్ల గిరిజన రైతు హీర్యా నాయక్‌కు బేడీలు వేయడం అమానవీయం, రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. జైలులో ఉన్న రైతు బిడ్డ హీర్యా నాయక్‌కు నిన్న గుండెల్లో నొప్పి వస్తే.. వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబసభ్యులకు చెప్పకుండా, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. ఆస్పత్రికి తరలించకుండా.. చికిత్స అందించకుండా అమానవీయంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం



చేశారు. సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్ గుండెపోటుకు గురవగా అతడిని బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ఖండిస్తూ

మిగతా 12లో..

## 'ధరణి' సేవలు తాత్కాలికంగా నిలిపివేత

- డేటాబేస్ వెర్షన్ అప్ గ్రేడ్ కారణంగా నిలుపుదల
- డిసెంబర్ 16వరకు సేవలకు అంతరాయం
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి):** ధరణి పోర్టల్ సేవలకు సంబంధించి తెలంగాణ సర్కార్ కీలక అప్డేట్ ఇచ్చింది. డిసెంబర్ 16వ తేదీ వరకు పోర్టల్ సేవలు తాత్కాలికంగా అందుబాటులో ఉండవని ఓ ప్రకటనలో పేర్కొంది. డేటాబేస్ వెర్షన్ అప్ గ్రేడ్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 16వ తేదీ ఉదయం వరకు అప్ గ్రేడ్ ప్రక్రియ ముగిసే అవకాశం ఉంటుందని వివరించింది. ధరణి పోర్టల్ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసీకి అప్పగించిన సంగతి తెలిసిందే. ఇదే విషయంపై ఇటీవలే మీడియాతో మాట్లాడిన మంత్రి పొంగులేటి.. కీలక విషయాలను వెల్లడించారు. నిపుణుల కమిటీ రిపోర్టు ఆధారంగా ధరణి పోర్టల్ ను ఎలా ప్రక్షాళన చేయాలని చూస్తున్నామన్నారు. ప్రజలకు మంచి జరిగేలా

మిగతా 2లో..

## మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు

**నమోదు చేసిన పహాడీ షరీఫ్ పోలీసులు**

**హైదరాబాద్(జనంసాక్షి):** సినీనటుడు మోహన్‌బాబపై పహాడీ షరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మీడియా ప్రతినిధిపై దాడి ఘటనలో ఆయనపై తొలుత బీఎన్ఎస్ 118(1) సెక్షన్ కింద కేసు నమోదైంది. తాజాగా లీగల్ ఒపీనియన్ తీసుకున్న పోలీసులు.. 109 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు నమోదు చేశారు. కుటుంబ వివాదం నేపథ్యంలో మంగళవారం జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసానికి మీడియా ప్రతినిధులు వెళ్లారు. ఈ క్రమంలో మోహన్ బాబుతో పాటు వచ్చిన బౌన్సర్లు, సహాయకులు.. గేటు లోపల ఉన్న మీడియా ప్రతినిధులను బయటకు

మిగతా 2లో..

# ఇటు అదానీ.. అటు సోరస్



**ఇరువురి అంశాలపై పార్లమెంట్‌లో గందరగోళ పరిస్థితులు**

**చర్చించాల్సిందేనని అధికార, విపక్షపార్టీ ఎంపీల ఆందోళన**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** లోక్‌సభలో గురువారం కూడా గందరగోళం నెలకొన్నది. సభ ప్రారంభమైన క్షణం నుంచి అధికార, విపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. దీంతో సభను మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత మరోసారి 2 గంటల వరకు వాయిదా వేశారు. అమెరికా వ్యాపారవేత్త జార్జ్ సోరస్‌తో కాంగ్రెస్ పార్టీకి లింకు ఉన్నట్లు బీజేపీ ఆరోపించగా, అదానీ అంశంపై చర్చ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఇరువైపుల సభ్యుల నినాదాలతో సభ హోరెత్తింది. ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయిన తర్వాత.. జీరో అవర్‌లో ప్రతిష్టంభన మొదలైంది. ఎంపీ జ్యోతిమణి మాట్లాడుతూ.. ఓ వ్యాపారవేత్తకు, బీజేపీకి లింకులు ఉన్నట్లు ఆరోపించారు. అయితే ఆ వ్యాపారవేత్త పేరును రికార్డుల్లో చేర్చడం లేదని ప్రభుత్వం తెలిపింది. దీంతో విపక్ష సభ్యులు ఆందోళన ఉధృతం చేశారు. కాంగ్రెస్ నేతలకు, జార్జ్ సోరస్‌కు లింకులు ఉన్నట్లు బీజేపీ నేత నిశీకాంత్ దూబే ఆరోపించారు. ఇండియాను నిర్వీర్యం చేసేందుకు సోరస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తోందని విమర్శించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలుత ఒంటి గంట, ఆ తర్వాత రెండు గంటల వరకు సభను వాయిదావేశారు.

**ప్రజల్లో మార్పు వస్తేనే రోడ్డు ప్రమాదాల**

## నియంత్రణ

**విదేశీ పర్యటనల్లో ఈ అంశం చర్చకువస్తే తలదించుకోవాల్సివస్తోంది: కేంద్రమంత్రి గడ్కరీ**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశ వ్యాప్తంగా చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలపై కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. గత కొన్నాళ్లుగా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోందని, వాటిని నియంత్రించాలంటే ప్రజల ప్రవర్తనలో మార్పు రావాలని అన్నారు. తాను విదేశాల్లో సమావేశాలకు వెళ్లినప్పుడు రోడ్డు ప్రమాదాల

మిగతా 2లో..

# ప్రార్థనామందిరాల్లో ఎలాంటి సర్వేలు జరపొద్దు

వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. కేంద్రం ప్రతిస్పందన తర్వాత ఇతర పార్టీలు రీజాయిండర్‌ దాఖలు చేయటానికి మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఆ తర్వాతే ఈ విషయంపై విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.అంతేకాకుండా ఈ అంశానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల్లోనూ ఎలాంటి తీర్పులు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వరాదని అన్ని జిల్లా కోర్టులు, హైకోర్టులను దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశించింది. ఈ సందర్భంగా జ్ఞానవాపి, మధుర షాహీ ఈద్గా, సంభల్‌ మసీదు అంశాలను ప్రస్తావించింది. కేంద్రం తన స్పందనను తెలియజేసే వరకు ఈ అంశంపై నిర్ణయం తీసుకోలేమని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. 1991 ప్రార్థనా స్థలాల చట్టం ఏదైనా ప్రార్థనా స్థలాన్ని మార్చటాన్ని నిషేధిస్తుంది. అయితే 1947 ఆగస్టు 15న ఉన్న ఏ ప్రార్థనా స్థలం ఏదైనా అలాగే కొనసాగేందుకు అనుమతిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రార్థనా స్థలాల చట్టం 1991ని పరిశీలిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. అయితే విచారణ చేయకుండా ఆదేశాలు జారీ చేయరాదంటూ ఇచ్చిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను హిందువుల తరఫున న్యాయవాదులు వ్యతిరేకించారు.

## 'జమిలి'కి ఓకే..

సమాచారం. విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్‌ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును సిఫార్సు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా వివిధ రాష్ట్రాల శాసనసభ స్పీకర్లతోనూ సంప్రదింపులు జరిపేందుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. దీంతోపాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని భాగస్వామ్య పక్షాలకు అవకాశం కల్పించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.పార్లమెంటు నుంచి పంచాయతీ వరకు అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించడంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌ కోవింద్‌ నేతృత్వంలో రూపొందించిన నివేదికను భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఈ ఏడాది మార్చిలో అందించారు. అనంతరం కోవింద్‌ కమిటీ ఇచ్చిన సిఫార్సులకు కేంద్ర మంత్రివర్గం ఈ సెప్టెంబరులోనే పచ్చజెండా ఊపింది. తాజా పార్లమెంటు సమావేశాల్లోనే ఈ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టాలని భావిస్తోన్న ప్రభుత్వం.. తాజాగా కేంద్ర కేబినెట్‌లో ఆమోదముద్ర వేసింది.దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల ప్రతిపాదనలను 30కిపైగా పార్టీలు సమర్థించగా.. కాంగ్రెస్‌ సహా 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ ప్రతిపాదన ఆచరణాత్మకమైనది కాదని కాంగ్రెస్‌ పేర్కొంటోంది. తమ పార్టీ జమిలి ఎన్నికలకు మద్దతివ్వడం లేదని, ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఎన్నికలు నిర్వహించాలని వాదిస్తోంది.

## 'ధరణి' సేవలు తాత్కాలికంగా నిలిపివేత

ధరణి పోర్టల్‌ లో మార్పులు చేస్తామని చెప్పుకొచ్చారు. 2020 ఆర్‌వోఆర్‌ చట్టంలో లోపాలు సరిచేసి 2024 ఆర్‌వోఆర్‌ చట్టం తెస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. కొత్త ఆర్వోఆర్‌ చట్టాన్ని 9వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదిస్తామన్నారు. ధరణి కొత్త యాప్‌, కొత్త చట్టం సామాన్యులకు చాలా ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు. బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం వీఆర్‌వో వ్యవస్థను రాత్రికి రాత్రే రద్దు చేసిందన్నారు. అయితే రెవెన్యూ గ్రామాలకు ఒక అధికారి ఉండాలనేది స్థానికులు అభిప్రాయం అన్నారు.భూముల నిర్వహణకు సంబంధించి తెలంగాణలో కొత్త చట్టం రాబోతుంది. ఇప్పటికే 'ది తెలంగాణ రికార్డ్‌ ఆఫ్‌ రైట్స్‌ బిల్‌-2024' ముసాయిదాను కూడా ప్రవేశపెట్టింది. ఈ బిల్లుపై ప్రజాభిప్రాయాలను సేకరించారు. ఇప్పుడు జరగబోయే%ః%.అసెంబ్లీ సమావేశాల్లో ఆర్వోఆర్‌ బిల్లు ప్రవేశపెట్టి%ః% ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. ఈ ముసాయిదా బిల్లు పేర్కొన్న వివరాల ప్రకారం%ః%.. ప్రతి భూకమతానికి తాత్కాలిక, శాశ్వత భూదార్‌ (ప్రత్యేక గుర్తింపు సంఖ్య) ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుత రికార్డులను పరిశీలించి తాత్కాలిక సంఖ్య ఇస్తారు. సర్వే చేసిన తర్వాత శాశ్వత భూదార్‌ కేటాయిస్తారు. 2020లో తీసుకొచ్చిన ఆర్వోఆర్‌ చట్ట ప్రకారం%ః% చాలా ఇబ్బందులు ఉన్నాయి. అప్పీల్‌, రివిజన్‌ వ్యవస్థలు లేకపోవటంతో భూ యజమానులకు అనేక సమస్యలు ఏర్పడ్డాయి. కలెక్టర్లకు ఎక్కువ అధికారాలు ఉండటంతో క్షేత్రస్థాయిలోని అధికారులు ఏం చేయలేని పరిస్థితి ఉండేది. అయితే కొత్త చట్టంలో మూడంచెల అప్పిలేట్‌ అథారిటీలను నియమించనున్నారు. తహసీల్దారు, ఆర్డీవోల మ్యుటేషన్లపై అభ్యంతరాలను స్వీకరించే అవకాశం ఉంది. ఆర్వోఆర్‌ రికార్డుల్లో తప్పులుంటే వాటిపై మొదటి అప్పీలుపై రివిజన్‌ అధికారాలు కలెక్టర్‌ లేదా అదనపు కలెక్టర్‌కు ఇవ్వనున్నారు, ఇక రెండో అప్పీలుపై సీసీఎల్‌ఏకు, మూడో అప్పీలుపై ప్రభుత్వానికి చేసుకునే వీలు ఉంటుంది. కొత్త చట్టం ద్వారా పహాణీలను కూడా అప్డేట్‌ చేస్తారు. ఇందుకు సంబంధించి డిసెంబర్‌ 16వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో పూర్తిస్థాయిలో క్లారిటీ రానుంది.

## జయహో గుకేశ్‌ ..

ఈ క్షణం కోసం తాను పదేళ్లుగా కలలు కన్నానని గుకేశ్‌ అన్నాడు. తన కల నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నాడు. ఈ విజయాన్ని తాను ఊహించలేదని, ఈ ఘనత సాధించగానే భావోద్వేగానికి లోనయ్యానన్నాడు. తన దృష్టిలో లిరెన్‌ నిజమైన ప్రపంచ ఛాంపియన్‌ అని పేర్కొన్నాడు. లిరెన్‌కు అతను ధన్యవాదాలు తెలిపాడు. ప్రపంచ చెస్‌ ఛాంపియన్‌షిప్‌గా నిలిచిన గుకేశ్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. ఎక్స్‌ వేదికగా వారు ట్వీట్‌ చేశారు. ప్రపంచ చెస్‌ ఛాంపియన్‌షిప్‌ గెలిచిన అతి పిన్న వయస్కుడిగా నిలిచినందుకు గుకేశ్‌కు హృదయపూర్వక అభినందనలు... మన దేశం గర్వపడేలా చేశారంటూ రాష్ట్రపతి ట్వీట్‌ చేశారు. గుకేశ్‌ విజయం చారిత్రాత్మకమైనది... ఎంతోమంది యువతకు ప్రేరణనిచ్చేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గుకేశ్‌ అద్భుతమైన విజయం సాధించారని ప్రశంసించారు. అతడి అసమాన ప్రతిభ, కృషి, సంకల్పాల ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు. ఈ విజయం చెస్‌ చరిత్రలో గుకేశ్‌ పేరును సుస్థిరం చేయడమే కాకుండా లక్షలాది మంది యువతకు గొప్ప కలలు కనేందుకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. కాగా, చెస్‌కు, భారత్‌కు, డబ్ల్యుసీఏకు, తనకూ ఇది గర్వించదగ్గ విషయమని విశ్వనాథన్‌ ఆనంద్‌ పేర్కొన్నారు.

## పొరపాట్లు లేకుండా సర్వే

భాగస్వామ్యం చేయాలన్నారు. ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ముందు రోజు రాత్రే ప్రజలకు సమచారం ఇవ్వాలని.. స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్లు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. దరఖాస్తూల విషయంలో పొరపాట్లకు తావులేకుండా పారదర్శ కంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్‌లు సమీక్షించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాల కోసం టోల్‌ ఫ్రీ నెంబర్‌ ఏర్పాటు చేసుకోవాలన్నారు మంత్రి.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియని.. ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నట్లు కలెక్టర్లకు మంత్రి పొంగులేని సూచించారు.



# గడ్కరీ.. జీ! రీజనల్‌రింగ్‌రోడ్డుకు అనుమతులిప్పించండి



ఉత్తర భాగాన్ని 161ఏఏ జాతీయ రహదారిగా ప్రకటించారని సీఎం గుర్తు చేశారు. ఇప్పటికే ఈ రహదారి నిర్మాణానికి అవసరమయ్యే భూమిలో 94 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన శ్రీశైలంను హైదరాబాద్‌ తో అనుసంధానించే ఎన్‌.హెచ్‌-765లో 125 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారుల ప్రమాణాలతో ఉందని, మిగిలిన 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్‌ అటవీ ప్రాంతంలో ఉందని తెలిపారు. అటవీ, పర్యావరణ శాఖ నిబంధనల ఫలితంగా ఆ మేరకు రహదారి అభివృద్ధికి ఆటంకంగా ఉందని, కేవలం పగటి వేళలో మాత్రమే రాకపోకలు సాగించాల్సి వస్తోందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఆమ్రాబాద్‌ అటవీ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్‌ కారిడార్‌ నిర్మించాలని, ఇందుకు 2024-25 బడ్జెట్లో నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎలివేటెడ్‌ కారిడార్‌ నిర్మిస్తే హైదరాబాద్‌ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా మధ్య 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య నగరాలైన హైదరాబాద్‌-విజయవాడ (ఎన్‌.హెచ్‌-65) రహదారిని 6 వరుసలుగా విస్తరించే పనుల డీపీఆర్‌ను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి కేంద్ర మంత్రి గడ్కరీని కోరారు. ఈ రహదారి విస్తరణ పనుల పూర్తయితే ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన వారమవుతామని చెప్పారు. తెలంగాణలోని రెండో పెద్ద నగరమైన వరంగల్‌ దక్షిణ భాగం బైపాస్‌ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి కోరారు.
తెలంగాణ-ఛత్తీస్‌గఢ్‌ను అనుసంధానించే ఎన్‌హెచ్‌-63 (16) వరంగల్‌, హన్మకొండ నగరాల మధ్యగా వెళుతోందని.. ఈ రహదారిని నగరం వెలుపల నుంచి నాలుగు చోట్ల కలుపుతూ బైపాస్‌ మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పర్వత్‌ మాల ప్రాజెక్ట్‌ లో యాదాద్రి దేవాలయం, నల్గొండ పట్టణంలోని హనుమాన్‌ కొండ, నాగార్జునసాగర్‌ ప్రాజెక్ట్‌ వద్ద రోప్‌ వే లను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరి, కృష్ణా నదులపై గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్న ప్రాంతాల్లో.. ప్రజా రవాణాకు ఇబ్బందిగా ఉన్న 10 చోట్ల పాంటూన్‌ బ్రిడ్జిలు మంజూరు చేయాలని, నల్గొండ జిల్లాల్లో ఎన్‌.హెచ్‌-65 పక్కన 67 ఎకరాల ప్రభుత్వ భూమిలో ట్రాన్స్‌ పోర్ట్‌ ట్రైనింగ్‌ ఇనిస్టిట్యూట్‌ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి నితిన్‌ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌ రెడ్డి, ఎంపీలు చామల కిరణ్‌ కుమార్‌ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, సురేశ్‌ షెట్కార్‌, మల్లు రవి, కడియం కావ్య, ఎం. అనిల్‌ కుమార్‌ యాదవ్‌, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌ రెడ్డి ఉన్నారు.

**కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి,ధర్మేంద్ర ప్రధాన్‌లతో భేటి**

తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇచ్చేందుకు కృషి చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి విజ్ఞప్తి చేశారు.. ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్‌), హైదరాబాద్‌ మెట్రో ఫేజ్‌ 2 తోపాటు హైదరాబాద్‌, వరంగల్‌ల్లో సీవరేజీ, అండర్‌గ్రౌండ్‌ డ్రైనేజీ ప్లాన్‌... సింగరేణి సంస్థకు బొగ్గు గనుల కేటాయింపు సహా పలు అంశాలపై కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి గురువారం సాయంత్రం కలిశారు. ఈ సందర్భంగా మొత్త రూ.1,63,559.31 కోట్ల విలువైన ప్రాజెక్టుల విషయంలో కేంద్రం నుంచి కావల్సిన చేయూతపై కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. ఆర్‌ఆర్‌ఆర్‌ నిర్మిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2022లోనే ప్రకటించిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు..ఆర్‌ఆర్‌ఆర్‌ ఉత్తర భాగం భూ సేకరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని.. త్రైపాక్షిక ఒప్పందం పూర్తయినా ఇప్పటి వరకు ఎన్‌హెచ్‌ఏఐ అనుమతి ఇవ్వలేదని తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్‌ దక్షిణ భాగానికి ఇంకా అనుమతి ఇవ్వని విషయాన్ని కేంద్ర మంత్రికి సీఎం గుర్తు చేశారు. ఆర్‌ఆర్‌ఆర్‌తో పాటు రేడియల్‌ రోడ్లు పూర్తయితే ఫార్మా పరిశ్రమలతో పాటు ఇండస్ట్రియల్‌ హబ్‌ లు, లాజిస్టిక్‌ పార్క్‌లు, రిక్రియేషన్‌ పార్కులు వంటివి అభివృద్ధి అవుతాయని సీఎం అన్నారు. ఆర్‌ఆర్‌ఆర్‌ రెండు వైపులా పూర్తికి ఈ రహదారికి సంబంధించి వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అనుమతులన్నీ ఇప్పించేందుకు కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మొత్తం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.34,367.62 కోట్లు అని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఓఆర్‌ఆర్‌- ఆర్‌ఆర్‌ఆర్‌ల అనుసంధానానికి రేడియల్‌ రోడ్లు నిర్మించాలని సంకల్పించామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌ రెడ్డి తెలిపారు. 10 గ్రీన్‌ఫీల్డ్‌ రోడ్లతో పాటు ఓఆర్‌ఆర్‌ అనుసంధానించే మెట్రో కారిడార్‌ రేడియల్‌ రోడ్లకు రూ.45 వేల కోట్లు వ్యయమవుతాయని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. మెట్రో ఫేజ్‌ 2లో భాగంగా నాగోల్‌ నుంచి రాజీవ్‌ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, రాయదుర్గం నుంచి కోకాపేట్‌ నియోపొలిస్‌, ఎంజీబీఎస్‌ నుంచి చాంద్రాయణగుట్ట, మియాపూర్‌-పటాన్‌ చెరు, ఎల్‌బీ నగర్‌-హయత్‌ నగర్‌ మధ్య మొత్తం 76.4 కి.మీల నిర్మించనున్న మెట్రో రైలు నిర్మాణానికి రూ.24,269 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేసినట్లు కేంద్ర మంత్రి కిషన్‌ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 50: 50 వాటాతో మెట్రో ఫేజ్‌ను 2 చేప్టటేందుకు సహకరించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీరివర్‌ ఫ్రంట్‌ డెవలప్‌మెంట్‌ ప్రాజెక్టులో భాగంగా చేపట్టనున్న గాంధీ సరోవర్‌ ప్రాజెక్టుకు రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఇప్పటికే కోరిన విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్‌ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి గుర్తు చేశారు. ఆ భూముల బదలాయింపుతో పాటు గాంధీ సరోవర్‌ నిర్మాణం, మూసీ సీవరేజీ ప్రాజెక్టులు, 11 హెరిటేజ్‌ వంతెనల నిర్మాణంతో పాటు ఇతర పనులకు రూ.14,100 కోట్లు వ్యయమవుతాయని అంచనా వేశామని, నిధుల మంజూరుతో పాటు అనుమతులకు సహకరించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.మూసీ పునరుజ్జీవంలో భాగంగా గోదావరి నీటిని మూసీకి తరలించేందుకు, గోదావరి నుంచి నగరానికి 15 టీఎంసీలను హైదరాబాద్‌ తాగు నీరు అవసరాలకు తరలించేందుకు రూ.7,440 కోట్లతో ప్రణాళికలు రూపొందించినట్లు కేంద్ర మంత్రి కిషన్‌ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి తెలియజేశారు. ఆ మొత్తం విడుదలకు సహకరించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్‌ నగరంతో పాటు సమీప 27 మున్సిపాలిటీల్లో 7,444 కి.మీ.మేర సీవరేజీ నెట్‌వర్క్‌ పనులకు రూ.17,212.69 కోట్లతో సమగ్ర సీవరేజీ మాస్టర్‌ ప్లాన్‌ రూపొందించామని, అమృత్‌ 2 లేదా ప్రత్యేక ప్రాజెక్టు కింద దానిని చేపట్టేందుకు సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్‌ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి కోరారు. అలాగే తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్‌ లో అండర్‌గ్రౌండ్‌ డ్రైనేజీ ప్లాన్‌ను రూపకల్పన చేశామని, రూ.4,170 కోట్ల వ్యయమయ్యే ఈ ప్లాన్‌ను అమృత్‌ 2 లేదా ప్రత్యేక పథకం కింద చేపట్టాలని సీఎం కోరారు.హైదరాబాద్‌ నగరంతో పాటు సమీప 27 మున్సిపాలిటీల్లో 7,444 కి.మీ.మేర సీవరేజీ నెట్‌వర్క్‌ పనులకు రూ.17,212.69 కోట్లతో సమగ్ర సీవరేజీ మాస్టర్‌ ప్లాన్‌ రూపొందించామని, అమృత్‌ 2 లేదా ప్రత్యేక ప్రాజెక్టు కింద దానిని చేపట్టేందుకు సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్‌ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి కోరారు. అలాగే తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్‌ లో అండర్‌గ్రౌండ్‌ డ్రైనేజీ ప్లాన్‌ను రూపకల్పన చేశామని, రూ.4,170 కోట్ల వ్యయమయ్యే ఈ ప్లాన్‌ను అమృత్‌ 2 లేదా ప్రత్యేక పథకం కింద చేపట్టాలని సీఎం కోరారు.సెమీకండక్టర్ల ప్రాజెక్టులకు హైదరాబాద్‌ అనువుగా ఉందని, నిపుణులైన కార్మికులు, మౌలిక వసతుల అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను పరిగణనలోకి తీసుకొని తెలంగాణను సెమీకండక్టర్‌ మిషన్‌ లో చేర్చాలని కేంద్ర మంత్రి కిషన్‌ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులకు అనుమతులు, నిధుల విడుదలతో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.. ముఖ్యమంత్రి వెంట ఎంపీలు సురేశ్‌ షెట్కార్‌, బలరాం నాయక్‌, రఘురాంరెడ్డి, చామల కిరణ్‌ కుమార్‌ రెడ్డి, ఎం. అనిల్‌ కుమార్‌ యాదవ్‌, జి. వంశీకృష్ణ, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్‌ రెడ్డి ఉన్నారు.తెలంగాణకు కేంద్రియ విద్యాలయాలు కేటాయించాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఇటీవల రాష్ట్రానికి ఏడు నవోదయ విద్యాలయాలు కేటాయించినందుకు కేంద్ర మంత్రికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయం లో రాష్ట్రానికి ఒక్క కేంద్రియ విద్యాలయం కూడా కేటాయించలేదని, కేంద్రియ విద్యాలయాలతో పాటు నవోదయ పాఠశాలలు లేని జిల్లాలకు వాటిని కేటాయించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. డీమ్డ్‌ యూనివర్సిటీల ప్రకటనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి తప్పనిసరి అని, కానీ ఇటీవల కేంద్ర ప్రభుత్వ అనుమతితోనే డీమ్డ్‌ యూనివర్సిటీలను గుర్తిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## ప్రజల్లో మార్పు వస్తేనే రోడ్డు ప్రమాదాల నియంత్రణ

అంశం చర్చకు వస్తే.. తల దించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని చెప్పారు. 'రోడ్డు ప్రమాదాల నివారణ' అంశంపై ప్రశ్నోత్తరాల సమయంలో ఓ సభ్యుడు అడిగిన అనుబంధ ప్రశ్నకు లోక్‌సభలో గడ్కరీ సమాధానమిచ్చారు.రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రిగా ప్రమాణం చేసినప్పుడు కనీసం 50శాతం ప్రమాదాలను కట్టడి చేస్తానని లక్ష్యంగా పెట్టుకున్నానని చెప్పారు. వాటిని తగ్గించడం సంగతి పక్కన పెడితే.. రోజు రోజుకూ పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తోందని, దీనిని సభాముఖంగా అంగీకరిస్తున్నానని చెప్పారు. ఈ పరిస్థితులు కచ్చితంగా మారాల్సిన అవసరం ఉందన్న ఆయన.. భారతీయుల ప్రవర్తనలో మార్పు రావాలని, నిబంధనలను ప్రతి ఒక్కరూ గౌరవించినప్పుడే ప్రమాదాల నియంత్రణ సాధ్యపడుతుందని చెప్పారు. ఏడాదిలో సగటున 1.78 లక్షల మంది రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని, వారిలో 60 శాతం మంది 18-34 మధ్య వయస్సు వాళ్లేనని గడ్కరీ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల అత్యధికంగా ఉత్తర్‌ ప్రదేశ్‌లో యేటా 23 వేల మంది మృత్యువాత పడుతుండగా.. తర్వాతి స్థానాల్లో తమిళనాడు (18 వేలు), మహారాష్ట్ర (15 వేలు), మధ్యప్రదేశ్‌ (13వేలు) ఉన్నాయని సభకు వివరించారు.రోడ్డు పక్కన నిర్లక్ష్యంగా ట్రక్కులను నిలిపివేయడం ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని గడ్కరీ వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా బస్సులను రూపొందించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. బస్సు కిటికీ పక్కన కచ్చితంగా ఓ సుత్తిని ఏర్పాటు చేయాలని, అత్యవసర సమయంలో పగల గొట్టేందుకు వీలుగా అద్దాలను డిజైన్‌ చేయాలని సూచించానన్నారు. గతంలో తన కుటుంబం కూడా రోడ్డు ప్రమాదం బారిన పడిన విషయాన్ని గుర్తు చేసుకున్న గడ్కరీ.. ఈ అంశం తనకు చాలా సున్నితమైనదని వివరించారు.

## మోదీ నాయకత్వంలో భారత్‌లో గణనీయమైన పురోగతి

**భారత ప్రధానిపై రష్యా అధ్యక్షుడు పుతిన్‌ ప్రశంసలు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో.. భారతదేశం సాంకేతికత, మౌలిక సదుపాయాలు, డిజిటల్‌ ఆవిష్కరణలతో సహా అనేక రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించింది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా.. భారత్‌ తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది.. దీనంతటికీ.. మోదీ సర్కార్‌ తీసుకున్న నిర్ణయాలు కారణమని.. అందుకే భారత్‌ ప్రపంచంలోని శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా నిలుస్తుందంటూ పలువురు విదేశీ నేతలు ప్రశంసలు కురిపిస్తున్నారు.. ఇదే విషయాన్ని స్వయంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌ పుతిన్‌ .. పలు వేదికలపై మాట్లాడటం ఆసక్తి రేపుతోంది.. ఇటీవల రష్యాలో జరిగిన కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌ పుతిన్‌.. భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం.. దార్శనికతను ప్రశంసించారు.. ఆయన మార్గదర్శకత్వంలో భారతదేశం తీసుకున్న ముఖ్యమైన అభివృద్ధి చర్యలను హైలైట్‌ చేయడంతోపాటు.. అదంతా మోదీ క్రెడిట్‌ అంటూ పేర్కొన్నారు..

## రైతుకు బేడీలేస్తారా?

తీవ్రంగా స్పందించారు.రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడిన సీఎం.. ఘటనపై ఆరా తీశారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. ప్రజాప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరించారు. హీర్యా నాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలని సీఎం ఆదేశించారు.ఛాతీనొప్పి రావడంతో రైతు హీర్యానాయక్‌కు మొదట సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందించారు. ప్రస్తుతం హీర్యానాయక్‌ ఆరోగ్యం నిలకడగా ఉందని సంగారెడ్డి ఆసుపత్రి సూపరింటెండెంట్‌ అనిల్‌ కుమార్‌ తెలిపారు. హార్ట్‌ బీట్‌ కొంచెం తక్కువగా ఉందని, గతంలో కూడా గుండె నొప్పి వచ్చిందని చెప్పడంతో మెరుగైన చికిత్స కోసం పంజాగుట్ట నిమ్స్‌కు రిఫర్‌ చేశామని చెప్పారు. నిమ్స్‌ ఎమర్జెన్సీ విభాగంలో రైతుకు చికిత్స అందిస్తున్నారు.కాగా రైతు హీర్యానాయక్‌కు గుండెనొప్పి వస్తే బేడీలు వేసి జైలు నుంచి ఆసుపత్రికి తరలించడం క్షమార్హం కాదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ మండిపడ్డారు. అంబులెన్స్‌లో తీసుకురావాల్సిన వ్యక్తిని బేడీలు వేసి తీసుకురావడం ఏ మేరకు సబబని ప్రశ్నించారు. రైతులను కస్టడీలో చిత్రహింసలు పెట్టారని మేజిస్ట్రేట్‌ ముందు చెబితే.. కుటుంబ సభ్యులను కూడా కొడతామని బెదిరించారని కేటీఆర్‌ ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట వినకపోవడమే వారు చేసిన తప్పా? అని నిలదీశారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు బేడీలు వేశారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో ఉన్న రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. రైతు హీర్యానాయక్‌ ఉగ్రవాదా? దోపిడీ దొంగా? అని ప్రశ్నించారు. రైతుల భూములు లాక్కుంటారు.. తిరగబడితే అరెస్టులు చేస్తారని ఆరోపించారు. మరోవైపు హీర్యానాయక్‌కు మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి నుంచి గాంధీకి అక్కడి నుంచి నిమ్స్‌కు తరలించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై నిమ్స్‌హాస్పిటల్‌ డైరెక్టర్‌ బీరప్ప స్పందించారు. పేషెంట్‌ కండిషన్‌ నిలకడగా ఉందని తెలిపారు. అన్ని రకాల వైద్యపరీక్షలు చేశామని, అన్నీ నార్మల్‌గానే ఉన్నాయని వెల్లడించారు. సీఎం ఆఫీస్‌నుంచి మెరుగైన వైద్యం అందించాలని స్పెషల్‌ఇన్‌స్ట్రక్షన్స్‌ వచ్చాయని ఆయన తెలిపారు. జనరల్‌ ఫిజీషియన్స్‌ డాక్టర్‌,కార్డియాలజీ వైద్యులతో పేషెంట్‌కు చికిత్స అందిస్తున్నామని వివరించారు. లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటును వెనక్కి తీసుకున్న సర్కార్‌, రైతుల పైనా పెట్టిన కేసులను సైతం వెనక్కి తీసుకోవాలని నిందితుల తరపు న్యాయవాది తెలిపారు. మరోవైపు తమ బిడ్డకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని హీర్యానాయక్‌ తల్లిదండ్రులు డిమాండ్‌ చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీఆర్?ఎస్‌ నేతలు కేటీఆర్‌, హరీశ్‌ రావు? స్పందించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న చేతికి బేడీలు వేసిన కాంగ్రెస్‌ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రైతు హీర్యా నాయక్‌ ఉగ్రవాదా..? లేక దోపిడీ దొంగనా..? అని నిలదీశారు. రైతుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా ఎలా వ్యవహరిస్తారని ఆక్షేపించారు.మరోవైపు ఈ ఘటనపై బీఆర్‌ఎస్‌ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ కూడా స్పందించారు. సంగారెడ్డి జైల్లో ఉన్న లగచర్లకు చెందిన రైతు హీర్యానాయక్‌ కు గుండెనొప్పి వస్తే బేడీలు వేసి జైలు నుంచి ఆసుపత్రికి తరలించడం క్షమార్హం కాదని కేటీఆర్‌ మండిపడ్డారు. అంబులెన్స్‌ లో తీసుకురావాల్సిన వ్యక్తిని బేడీలు వేసుకొని తీసుకొని రావడం ఏ మేరకు సబబని ప్రశ్నించారు.కాగా లగచర్ల దాడి కేసులో రిమాండ్‌ ఖైదీగా ఉన్న హీర్యానాయక్‌ను సంగారెడ్డి జైలులో వైద్య పరీక్షలు చేసే సమయంలో ఛాతినొప్పి వచ్చింది. దీంతో అతడిని? మొదట సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్‌?లో చికిత్సను అందించారు. మెరుగైన చికిత్స కోసం గాంధీ హాస్పిటల్‌ కు తరలించారు. అక్కడ హీర్యానాయకు గుండెపోటు రావడంతో పంజాగుట్ట నిమ్స్‌కు తరలించారు.

## పన్నూ బ్యాంక్‌ వివరాలివ్వలేం

సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) ఈ వివరాలను కోరింది. వీటిలో భాగంగా పన్నూ ఫోన్‌ నంబర్‌, బ్యాంక్‌ ఖాతా వివరాలు ఇవ్వాలని అమెరికాను అభ్యర్థించింది. స్థానిక చట్టాలు అందుకు అంగీకరించవంటూ.. వివరాలు ఇచ్చేందుకు అమెరికా అధికారులు నిరాకరించారు. భారత్‌లో పన్నూపై మోపిన అభియోగాలకు శిక్ష ఏడాది లోపే ఉండటంతో.. నిబంధనల ప్రకారం ఇలాంటి వివరాలు అడగకూడదని అమెరికా అధికారులు చెబుతున్నారు. 2020 ఆగస్టు 14వ తేదీన ఇద్దరు వ్యక్తులు మోగాలోని డిప్యూటీ కమిషనర్‌ కార్యాలయానికి వచ్చారు. వారు హఠాత్తుగా అక్కడ ఉన్న జాతీయ పతాకాన్ని తొలగించి ఖలిస్థానీ జెండాను ఎగురవేశారు. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసు బృందాలు సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించారు. వీరు గురుపత్వంత్‌ సింగ్‌ పన్నూ పన్నిన ఉచ్చులో పడ్డారని మోగా ఎస్‌ఎస్‌పీ హర్మన్‌బీర్‌ సింగ్‌ గిల్‌ వెల్లడించారు. ఆ మరుసటి నెలలో ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థకు బదలాయించారు. అక్కడ మరోసారి రీరిజిస్టర్‌ చేశారు. దర్యాప్తులో పన్నూవిగా అనుమానిస్తున్న బ్యాంక్‌ అకౌంట్‌ వివరాలు, ఫోన్‌ నంబర్లను గుర్తించారు. దీంతో సరిపోల్చడానికి అమెరికాలో ఉన్న ది మ్యూచువల్‌ లీగల్‌ అసిస్టెన్స్‌ ట్రీటీని వాడుకొని భారత్‌ సమాచారం కోరింది. కానీ, తాజాగా దీనిని అమెరికా తిరస్కరించింది. దీనిపై దిల్లీలోని ఆ దేశ అధికారులు మాట్లాడుతూ ''భారత్‌-అమెరికా లాఎన్‌ఫోర్స్‌మెంట్‌ ఏజెన్సీలు నేరాల అదుపుపై సహకరించుకొంటున్నాయి. కాకపోతే ఈ అంశానికి సంబంధించి దిల్లీలో మా దౌత్య కార్యాలయం వద్ద ఎటువంటి సమాచారం లేదు'' అని పేర్కొన్నారు.పంజాబ్‌, హరియాణాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని తొలగించి ఖలిస్థానీ జెండాను ఎగురవేస్తే 2,500 డాలర్లు ఇస్తానని పన్నూ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పన్నూకు కెనడా, అమెరికాలో పౌరసత్వం ఉంది. అతడిని ఇప్పటికే భారత హోం మంత్రిత్వశాఖ ఉగ్రవాదిగా ప్రకటించింది.

### ప్రమాణస్వీకారోత్సవానికి రండి

తనకు మంచి సంబంధాలు ఉన్నాయని, ఈ మధ్యే తాము మాట్లాడుకున్నామని ట్రంప్‌ పేర్కొన్నారు.తాను అధికార బాధ్యతలు చేపట్టాక చైనా దిగుమతులపై 10 శాతం సుంకం విధించనున్నట్లు ట్రంప్‌ పేర్కొన్న విషయం తెలిసిందే. దీనిపై చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ ధీటుగా స్పందించారు. చైనా- అమెరికా మధ్య టారిఫ్‌, టెక్‌ యుద్ధాల్లో విజేతలు ఉండరని వ్యాఖ్యానించారు. తమ దేశ ప్రయోజనాలను పరిరక్షించుకుంటామన్నారు.అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్‌ ట్రంప్‌ను ఏటా టైమ్‌ మ్యాగజైన్‌ ఇచ్చే 'పర్సన్‌ ఆఫ్‌ది ఇయర్‌' అవార్డుకు ఎంపికయినట్లు తెలుస్తోంది. ఈమేరకు పలు మీడియాల్లో కథనాలు వెలువడ్డాయి. అయితే, దీనిపై టైమ్‌ మ్యాగజైన్‌ స్పందించలేదు.

## మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానానిదే తుది నిర్ణయం

ఢిల్లీలో అల్పాహారం ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మా ట్లాడుతూ... ఢిల్లీలో గురువారం రాహుల్‌ గాంధీని కలవలేదని అ న్నారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సం తోషంగా ఉంటారనుకోవడం లే దని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు. హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్ప ష్టం చేశారు. ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్య లు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరి ధిలో 25 ఎకరాల స్థలంలో ఇం టిగ్రేటెడ్‌ స్కూల్స్‌ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రక టించామని అన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్‌ఎస్‌ అధికారంలో తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్‌ఎస్‌ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్‌ మార్చారని చెప్పారు. బీఆర్‌ఎస్‌ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు వడ్డీ కట్టామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందనిమల్లు భట్టి విక్రమార్కతెలిపారు. తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డమని అన్నారు. పదేళ్ల తర్వాత హాస్టళ్లకు ఇచ్చే డైట్‌ చార్జీలు పెంచామని తెలిపారు. డిసెంబర్‌ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని ప్రకటించారు. కేసీఆర్‌ పాలన కంటే మెరుగైన పాలన తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు

తోసేయడంతో పాటు కర్రలతో దాడిచేశారు. ఓ ఛానల్‌ ప్రతినిధి చేతిలో నుంచి మోహన్‌బాబు మైకు లాక్కుని ముఖంపై కొట్టారు. బౌన్సర్లు నెట్టేయడంతో ఓ ఛానల్‌ కెమెరామన్‌ కింద పడ్డాడు. ఈ నేపథ్యంలో కేసు నమోదైంది.

# ఉలిక్కిపడ్డ లగచర్ల!

- రైతు హిర్యా నాయక్‌కు గుండెపోటు
- జైల్లో తమ వాళ్లెలా ఉన్నారోనని ఆందోళన చెందుతున్న గిరిజనులు
- రైతులకు ఏదన్నా జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించాలి
- న్యాయవాది రామచంద్రరావు
- ఘటనపై పోలీసులపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరిక



**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 12 (జనం సాక్షి)** : ఓట్లు వేసుకొని గద్దెనెక్కినోడు.. సక్కగున్నాడు. భూమిని నమ్ముకొని రెక్కలు ముక్కలు చేసుకొని జీవనోపాధి గడుపుతున్నోడు జైల్లో ఊసలు లెక్కబెడుతున్నాడు. తమ వాళ్ళు జైలుకు వెళ్లి నెల రోజులు దాటిపోయింది. వాళ్ల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో తెలియదు. పూటకు కూడు దొరుకుతుందో లేదో.. ఇంటికాడ ఉన్నప్పుడే సకల రోగాలు ఉన్నాయి. జైల్లో ఉన్న వాళ్ళ పరిస్థితిపై గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. వివరాలు లోకి వెళితే.. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామం మరొకసారి ఉలిక్కిపడింది. గత నెల 11వ తేదీన అధికారులపై దాడి సంఘటనతో పోలీసులు లగచర్ల రోటిబండ తండాలపై దాడి చేసి రైతులను అదుపులోకి తీసుకున్నప్పుడు గిరిజనులంతా ఉలిక్కిపడ్డారు ఆందోళన చెందారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న రైతు హిర్య నాయక్ గుండెపోటు వచ్చినట్లు





వార్తలొస్తున్న నేపథ్యంలో గిరిజన రైతు కుటుంబాలు మరోసారి ఉలిక్కి పడ్డాయి. దాదాపు నెల రోజులకు పైబడి నుంచి సంగారెడ్డి జైల్లో లగచర్ల రోటిబండ తండా రైతులు రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ములఖత్ ద్వారా రైతులను కలవడానికి సమయం ఇచ్చిన అన్ని విషయాలు చర్చించుకోలేని పరిస్థితి నెలకొంది. అయితే జైల్లో ఉన్న రిమాండ్ ఖైదీ రైతు హిర్య నాయక్ కు జైల్లో గుండెపోటు వచ్చినట్లు వాళ్ల కుటుంబ సభ్యులకు సమాచారం అందడంతో లగచర్ల రోటిబండ తండా రైతు కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. రిమాండ్ ఖైదీలుగా ఉన్న తమవారికి కూడా రకరకాల జబ్బులు ఉన్నాయని వారి పరిస్థితి ఎలా ఉందో అర్థం కావడం లేదని ఆందోళన చెందుతున్నారు. తమకు ఎవరి సహాయం అక్కర్లేకున్నా పొలాల్లో చక్కగా వ్యవసాయం చేసు చేసుకొని జీవనం సాగించామని ఫార్మా కంపెనీ రాజకీయ నాయకులు అధికారులు తమ మధ్య అగ్గి రాజే సిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లగచర్ల రోటిబండ తండా రైతులకు బెయిల్ కోసం ప్రయత్నించిన దాదాపు నెల రోజులు గడిచిన కోర్టులో వారికి బెయిల్ మంజూరు కాలేదు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో సహా 30 మంది రైతులు జైల్లో ఉన్నారు. ఈ తాండల రైతులు జైలుకు వెళ్లిన తర్వాత వారి కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి. తల్లిదండ్రుల పై ఆధారపడి బతికే పిల్లలు కొందరైతే.. కొడుకు పై ఆధారపడి బతికే వృద్ధులు మరికొందరు ఉన్నారు. వారికి పూట గడవడం కష్టంగా ఉంది. తల్లి లేదా తండ్రి కోల్పోయిన పిల్లలకు ఏ ఆసరా లేక పాఠశాలలకు వెళ్ళకు ఇంటి దగ్గరనే ఉంటున్నారు. అలాగే కొడుకు పై ఆధారపడి జీవించే వయోవృద్ధులు అనేకమంది ఉన్నారు. కోడలు కొడుకు కోసం కచేరీలకు అధికారుల దగ్గరకి వకీళ్ల దగ్గరకు తిరిగితే వారికి పూటకు భోజనం ఇవ్వడం ఉన్న జబ్బులకు మందులు ఇవ్వలేని పరిస్థితులు నెలకొన్నాయి. వీళ్లంతా తమ వాళ్ళు జైల్లో నుంచి ఎప్పుడు బయటకు వస్తారు అని కళ్ళల్లో వత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉంటే ఫార్మను రద్దుచేసి ఇండస్ట్రియల్ పార్కు కోసం ప్రభుత్వం మరో నోటిఫికేషన్ జారీ చేయడంతో మూలిగే నక్కపై తాటికాయపడినట్లు గిరిజనుల రైతు కుటుంబాలపై ఈ నోటిఫికేషన్ పిడుగు పడినట్లు అయింది. మళ్లీ ఏమీ ఆందోళన చెందుతున్న గిరిజనులకు జైల్లో ఉన్న వాళ్ల ఆరోగ్య పరిస్థితి ఆందోళన కలిగిస్తుంది. ప్రభుత్వం తమను ప్రశాంతంగా బతుకనివ్వాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఈ విషయమై వికారాబాద్ ప్రముఖ న్యాయవాది రామచంద్ర రావు స్పందించారు. రైతులకు బెయిల్ ప్రయత్నం చేసిన రకరకాల సమస్యలతో రైతులకు బెయిల్ మంజూరు కానీ పరిస్థితి నెలకొందని అన్నారు. జైల్లో ఉన్న రైతుల ఆరోగ్య పరిస్థితిపై తమకు ఆందోళన ఉందని జైల్లో రైతులకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. కాగా గుండెపోటుతో బాధపడుతున్న రైతు హిర్య నాయక్ పరిస్థితిపై సోషల్ మీడియాలో వీడియో వైరల్ అవుతుంది. జైలు అధికారులు సంకెళ్లు వేసుకొని ఆసుపత్రికి తీసుకువెళ్లడం చర్చని అంశంగా మారింది. రైతుల భూములు లాక్కోవడానికి చూసింది ప్రభుత్వమే.. ఎదురు తిరిగితే సంకెళ్లు వేసి నడిపించడం పట్ల ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. ప్రభుత్వం రైతుల పట్ల సానుకూలంగా ఉండాలని కఠినంగా వ్యవహరించకూడదని వారు కోరారు.

### సీఎం ఆగ్రహం

ఘటనపై ముఖ్యమంత్రి స్పందించి సంబంధిత పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆసుపత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులను సీఎం ఆరా తీశారని సమాచారం. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని అధికారులను నిలదీసినట్లు తెలుస్తోంది. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరించారని సీఎంఓ వర్గాలు వెల్లడించాయి.

# రూ.10 లక్షలలోపు ఉన్న ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చేయండి

- సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డికి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ వినతి
- ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ



**హైదరాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి)** : ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి ఆర్థిక శాఖలోని ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ(టీఈజేఏసీ) కోరింది. ఈ మేరకు జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి నేతృత్వంలో ప్రతినిధుల బృందం గురువారం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ-కుబేర్ వద్ద ఉద్యోగులు, ఉపాధ్యాయుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన దృష్టికి జేఏసీ ప్రతినిధులు తీసుకెళ్లారు. వేతన బిల్లులు మినహా మిగతా బిల్లులు ట్రెజరీ, అకౌంట్స్ కార్యాలయాల ఆమోదం లభించినప్పటికీ ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. రూ.10 లక్షల లోపు ఉన్న జీపీఎఫ్, లీవ్ శాలరీ, సరెండర్ లీవ్, సప్లిమెంటరీ, ఏరియర్లు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, అద్దె వాహన చార్జీలు, ఎన్నికల సంబంధిత బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్ బిల్లుల కారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) నూతన అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షం సైతం జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రెవెన్యూ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయించాలని కోరారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సమస్యపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రధా న కార్యదర్శి రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) అధ్యక్షుడు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శి రమేశ్‌పాక తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఆర్టీసీ విన్నపాలపై త్రిసభ్య కమిటీ

- ఏర్పాటు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి)** : ఆర్టీసీ ఉద్యోగులలో సర్వీస్ నిమిత్తం వివిధ కేసుల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసినట్లు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. లేబర్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ చైర్మన్ గా ,ఆర్టీసీ ఎండీ సజ్జనార్ , ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య సభ్యులుగా ఈ త్రిసభ్య కమిటీ పనిచేయనుంది. ఆర్టీసీలో ఉద్యోగుల్లో గతంలో సర్వీస్ రిమూవల్ కేసులు నమోదైన వాటిపై ఈ కమిటీ పరిశీలించనుంది. ఇప్పటికే ప్రజావాణి లో ఆర్టీసీ కి సంబందించిన సర్వీస్ రిమువల్ కేసుల విషయమై ఫిర్యాదులను ఈ త్రిసభ్య కమిటీ పిలిచి రివ్యూ చేయనుంది. త్రిసభ్య కమిటీ కేసులో ఉన్న మెరిట్స్ ను బట్టి ఆర్టీసీ యాజమాన్యానికి రికమెండ్ చేయనుంది..

# 14న సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం రాష్ట్ర తొలి మహాసభలు

- మహబూబ్‌నగర్‌లో నిర్వహణ

**హైదరాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి)** : 14న సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం రాష్ట్ర తొలి మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన సంఘం బాధ్యులు ఎం.రాఘవాచారి, కే. లక్ష్మణ్ గౌడ్, ఎస్.జగపతిరావు, హనీఫ్ అహ్మద్, వామన్ కుమార్, ఖలీల్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. తెలుగు సాహిత్యకారులు విద్వేషాలు లేని సమాజం కోసం, మానవీయ విలువల కోసం గత సంవత్సరం ఆగస్టు నెలలో రాష్ట్రస్థాయి సమూహ సెక్యులర్ రచయితల ఫోరం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో వరంగల్, నలగొండ తదితర జిల్లాలలో సదస్సుల ద్వారా,సమావేశాల ద్వారా లౌకిక ప్రజాస్వామిక జీవన సంస్కృతి కోసం సాహిత్య రంగంలో కృషి చేశామని, ఈ క్రమంలో మహబూబ్ నగర్ పట్టణంలో ఈనెల 14న రాష్ట్ర తొలి మహాసభలు నిర్వహించడానికి సమూహ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు. స్థానిక క్రౌన్ ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటల నుంచి మహాసభలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ జి హరగోపాల్ ప్రారంభోపన్యాసం చేస్తారని, ప్రముఖ రచయిత కల్లూరి భాస్కరం ముఖ్య అతిథులుగా పాల్గొని కీలక ఉపన్యాసం చేస్తారు. వక్తలుగా ప్రముఖ కవి స్కైబాబా, ప్రొఫెసర్ చింతకింది కాసీం, మెట్టు రవీందర్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహె పాల్గొంటారని వారు తెలిపారు. వీరితోపాటు నూరాఫాఖి, జన జ్వాల, ఉదయమిత్ర, ఇక్బాల్ పాషా, సతీష్ బైరెడ్డి, కస్తూరి ప్రభాకర్, గుడిపల్లి నిరంజన్, నరేష్ కుమార్ సూఫీ, వనభట్ల సుబ్బయ్య, పరిమళ్ , కేసి. వెంకటేష్ తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు.

# నడికుడలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి




**నడికూడ, డిసెంబర్ 12 (జనం సాక్షి):** నడికుడ మండల కేంద్రానికి త్వరలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరు ప్రకాశ్ రెడ్డి తెలిపారు. నడికుడ గ్రామంలో మండల ప్రజల సౌకర్యార్థం 108 అత్యవసర సేవలను గురువారం రోజున పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. అత్యవసర సమయం లో 108 వాహనం సేవలు వినియోగించుకొని ప్రజలు ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. త్వరలో మండల ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన ప్రకారం ప్రజలకు ప్రాథమిక వైద్యం, విద్య అందించాలనేదే సంకల్పమనీఅన్నారు. ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున 108 సేవలను ప్రారంభించడం గొప్ప విషయమని, ప్రజలకు సేవలు అందించడంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల ప్రాముఖ్యత ఉందని, వారి పట్ల కృతజ్ఞతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ త్వరలో నడికూడ మండలంలో పిహెచ్‌సి ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లలితా దేవి, ఆర్‌డిఓ నారాయణ, పిహెచ్‌సి రాయపర్తి వైద్యాధికారులు డాక్టర్ స్వాతి, దివ్య, అనూహ్య, తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాస్, 108 ప్రాజెక్టు మేనేజర్ శివకుమార్, లక్ష్మణ్, హనుమకొండ జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, సిహెచ్ఓ సుజాత, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ,ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఐకెపి వివోఏల జేఏసీ ప్రధాన కార్యదర్శిగా రుద్రమదేవి ఎన్నిక



**ములుగు/వెంకటాపూర్,డిసెంబర్ 12 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఐకెపి వివోఏ ల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నూతన కమిటీకి ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామానికి చెందిన రుద్రమదేవి ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 05 డిసెంబర్ 2024 రోజున వెంకటాపూర్ మండలానికి మండల అధ్యక్షురాలిగా మెజారిటీ బై మైనారిటీ ప్రకారము నియమించారు. 28 నవంబర్ 2024 రోజున యాదాద్రి జిల్లా భువనగిరి కేంద్రంలో గురువారం జరిగిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు అన్ని వర్గాల యూనియన్ నాయకులు ఏకతాటి పైకి వచ్చి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడ్డారు.ఈ సమావేశంలో జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొండ రుద్రమదేవి ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గురువారం ఆ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య నెహ్రూ నాయక్ వెల్లడించినారు.ఈ సందర్భంగా రుద్రమదేవి మాట్లాడుతూ జేఏసీగా ఏర్పడితే తమ హక్కులు సాధించుకోవచ్చని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఐకెపి వివోఏ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతూ నిత్యం అందుబాటులో ఉంటూ సమిష్టిగా కృషి చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. అంతేకాకుండా సహకరించిన సంద రమేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మిగతా జిల్లాలోని ఐకెపి అనుబంధ సంఘాలు జేఏసీ తో కలిసి రావాలని కోరారు.తన నియామకానికి సహకరించిన వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు కృతజ్ఞతలు తెలిపారు. నా సొంత మండలం వెంకటాపూర్ మండలం నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎదగడంలో సహకరించిన తన సొంత మండలం వీవోఏలకు, అధికారులకు, జిల్లాలోని వివిధ మండల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. పరోక్షంగా ప్రత్యక్షంగా నన్ను వెన్నుండి నడిపించినటువంటి వ్యక్తులలో సంద రమేష్, మేడారం లలితకు ప్రత్యేక కృతజ్ఞతలు అంతేకాకుండా తన నియమకాన్ని ప్రకటించిన వ్యవస్థాపక అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి సంద రమేష్,కోశాధికారి తైనబోయిన సరోజన, ఉపాధ్యక్షురాలు హట్కారి సుజాత, సహాయ కార్యదర్శి తరాల తిరుపతి, నాగుల సత్యనారాయణ, తడక రాజేశ్వరి, రాజా, లక్ష్మి, జ్యోతి, శిరీష, సరళ, స్వర్ణలత, కుమార్, సాంబయ్య, భద్రమ్మ, మమత, సుమలత,తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో ఫేషియల్ రికగ్నేషన్

**హైదరాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి)** : తెలంగాణ సచివాలయంలో గురువారం నుంచి ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్ అమలులోకి వచ్చింది. మధ్యాహ్నం 12 గంటలు దాటినా కొందరు ఉద్యోగులు విధులకు హాజరు కాకపోవడంపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉద్యోగుల సమయపాలనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఫేస్ రికగ్నిషన్‌కు సంబంధించి సీఎస్ శాంతి కుమారి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ఫేషియల్ రికగ్నేషన్ విధానంపైనే రోజువారి అటెండెన్స్ నమోదు చేయనున్నారు. గురువారం నుంచి అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఇది వర్తిస్తోంది. సచివాలయం ఉద్యోగుల అటెండెన్స్ విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం నుంచి ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్‌ను తప్పనిసరి చేసింది. అందులో భాగంగా ఇప్పటికే సచివాలయంలోని అన్ని విభాగాల్లో ఫేస్ రికగ్నిషన్ డిజిటల్ మిషన్లను ఏర్పాటు చేసింది. ఉద్యోగులకుసంబంధించిన ఐడీ నెంబర్లతో సహా ఫేస్‌లను మిషన్‌లో అధికారులు నమోదు చేశారు. గురువారం ఉదయం నుంచే ఉద్యోగులు తమ విధులకు హాజరయ్యే ముందు ఫేస్ రికగ్నిషన్ మిషన్‌లో తమ అటెండెన్స్ నమోదు చేసుకుని విధులకు హాజరవుతున్నారు. ఇక నుంచి ఉద్యోగుల అటెండెన్స్, వారి జీతభత్యాల చెల్లింపులు ఈ అటెండెన్స్ ద్వారానే జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగుల అటెండెన్స్ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో ప్రధానంగా రాష్ట్ర సచివాలయం పాలన విభాగానికి గుండెకాయ లాంటిది. అయితే కొంత మంది ఉద్యోగులు సమయానికి రావడంలేదని, ఇష్టానుసారంగా వస్తున్నారని, 12 గంటల వరకు కూడా కొంతమంది రావడం లేదని.. ఒక వేళ వచ్చినా.. సాయంత్రం 5 గంటలలోపే తిరిగి వెళ్లిపోతున్నారనే విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్.. మంత్రులు కొందరు తమ శాఖల్లోని ఆకస్మిక తనిఖీలు చేశారు. ఉద్యోగులు సమయానికి రావడంలేదని తేలింది. అలా రాని ఉద్యోగుల నుంచి వివరణ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుని ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ అమలులోకి తీసుకువచ్చింది.

## ఎస్ఐ హరీష్ కుటుంబానికి స్నేహితుల అండ

- కుటుంబానికి 2020 బ్యాచ్ ఎస్సైల ఆర్థికసాయం




**భూపాలపల్లి, డిసెంబర్ 12 (జనం సాక్షి):** ములుగు జిల్లా వాజేడు ఎస్సై హరీష్ కుటుంబానికి 2020 బ్యాచ్ ఏఆర్, సివిల్, టీజీఎస్పీ ఎస్సైలు అండగా నిలిచారు. ఈరోజు ఎస్సై హరీష్ దశదినకర్మ స్వగ్రామం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లిలో జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని, చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులు అర్పించి తమకున్న అనుబంధాన్ని ఎస్సైలు గుర్తు చేసుకుని కన్నీరు పెట్టుకున్నారు. భవిష్యత్తులో కుటుంబానికి ఎటువంటి ఆపద వచ్చినా అండగా ఉంటామన్నారు. ఈరోజు భౌతికంగా మా నుండి దూరమైన జ్ఞాపకాలు మా మదిలో నిత్యం పదిలంగా ఉంటాయని అన్నారు. ఒక కొడుకు దూరమైన దేవుడు ఇచ్చిన 2020 బ్యాచ్ ఎస్సైలు మీకు కొడుకులుగా ఏ ఆపద వచ్చినా మీకు వెన్నంటే ఉంటామని భరోసా ఇచ్చారు. ఎస్సై హరీష్ తల్లిదండ్రులకు రూ.16,15,000/- ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి అందజేశారు.

# వసతి గృహాల్లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 12(జనంసాక్షి)** : ఈనెల 14వ తేదీన జిల్లాలోని గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల్లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల నెలవారీ డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు పై ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ నెల 14న నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. సంబంధిత గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలన్నారు. పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీల వివరాలను తెలిపేలా బ్యానర్లను ప్రతి గురుకుల హాస్టల్ లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గురుకుల, విద్యాసంస్థ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను, కాస్మోటిక్ చార్జీలను విద్యార్థినులకు 275, విద్యార్థులకు రూ 200 కు పెంచిందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. అన్ని కులాల పేద విద్యార్థులకు మెరుగైన వైద్య కల్పనే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కలిగిస్తుందన్నారు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి , డిఈఓ జ్ఞానేశ్వర్ , ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమ అధికారులు పుష్పలత, పెద్ది రెడ్డి భాగ్యలక్ష్మి , సౌజన్య లతో పాటు అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, వసతి గృహాలు, రెసిడెన్షియల్, కేజీబీవీ, పాఠశాలల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రహసనంగా మంత్రివర్గ విస్తరణ



**ఏడాది కాలంగా తెలంగాణ లో ఐదు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. తెలంగాణ లో మంత్రి వర్గం విస్తరణ ప్రహసం అయిపోయింది. ఢిల్లీ కి సీఎం రేవంత్ రెడ్డి వెళ్ళినపుడల్లా ఇదో పత్రికలకు హెడ్లైన్ న్యూస్ అయిపోయింది. ఈ మంత్రి పదవుల కోసం పలువురు ఎమ్మెల్యే లు అవురావురు అంటూ ఎదురు చూస్తున్నారు. ఇందులో కొన్ని మొండి ఘటాలు ఉండడం తో, విస్తరణ కు సీఎం రేవంత్ రెడ్డి వెనక ముందు ఆలోచిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. ఇందులో మంచిర్యాల జిల్లా ప్రత్యేకం! అటు ఉమ్మడి నల్గొండ జిల్లా కూడ ప్రత్యేకమే..**

**తూర్పుకు మంత్రి లేక పాతికేండ్లు :** ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని తూర్పు ప్రాంతం కు మంత్రి పదవి లేక దాదాపు పాతికేండ్లు దాటింది. 2004 లో అప్పటి చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రస్తుతం బెల్లంపల్లి ఎమ్మెల్యే అయిన గడ్డం వినోద్ అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం లో కార్మిక మంత్రి గా పని చేశారు. 2009 లో వినోద్ ఓడిపోయారు. టిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన నల్లాల ఓదెలు ఎమ్మెల్యే అయ్యారు. 2014 లో తెలంగాణ ఏర్పడిన తర్వాత రెండో సారి నల్లాల ఓదెలు గెలిచారు. ఆయనను ప్రభుత్వ విప్ పదవి వరించింది. 2018 లో ఓదెలు పోటీ చేయలేదు. బాల్క సుమన్ పోటీ చేసి గెలిచి ఓదెలు మాదిరే ప్రభుత్వ విప్ అయ్యారు. మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్, బెల్లంపల్లి నుంచి గెలిచిన వారికి మంత్రి పదవులు దక్కలేదు. ఇప్పుడు 2023 లో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లో కొలువు దీరి ఏడాది దాటింది. మొదటి మంత్రి వర్గం లో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో ఎవరికి ఛాన్స్ దక్కలేదు. మంచిర్యాల నుంచి మొదటి సారి కాంగ్రెస్ నుంచి కొక్కిరాల ప్రేంసాగర్ రావ్, చెన్నూర్ నుంచి గడ్డం వివేక్ వెంకట స్వామి గెలిచి ఎమ్మెల్యే లు అయ్యారు. జిల్లా లో రెండో సారి మాజీ మంత్రి, గడ్డం వినోద్ బెల్లంపల్లి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు. ఈ సారి అయినా తూర్పు లో, మంచిర్యాల జిల్లా కు మంత్రి పదవి దక్కాలి! న్యాయం గా మంత్రి పదవి ఇవ్వాలి, అనే డిమాండ్ కొనసాగుతున్నది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పయనం ఈ సారి ఖాళీగా ఉన్న ఐదు మంత్రి పదవుల భర్తీ కి శ్రీకారం చుట్టడానికే అంటున్నారు. ఇప్పటికే ఏడాది దాటింది. మిగిలింది నాలుగేండ్లే! ఇంకా జాప్యం న్యాయం కాదు, అంటున్నారు. నిజంగా ప్రజలకు, ముఖ్యంగా పార్టీ కి, ప్రయోజనం కలిగే విధంగా మంత్రి పదవికి ఎమ్మెల్యే ను ఎంపిక చేసే అవకాశం ఉండాలి. ప్రజల్లో మంచి పేరు, అవినీతి, అక్రమాలకు, అశ్రిత పక్షపాతం కు దూరంగా ఉండే వారికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆదిష్టానువర్గం నిర్ణయించినట్లు చెబుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కులగణన కొనసాగుతున్న నేపథ్యంలో సామాజిక వర్గంను దృష్టిలో పెట్టుకుని మంత్రి వర్గం విస్తరణ ఉండాలని, ఆదిష్టానువర్గం భావిస్తున్నట్లు చెబుతున్నారు. మంత్రి పదవి కోసం ఎవరెంత పైరవీలు చేసినా, ఒత్తిడి చేసినా, పై అన్ని అంశాలను పార్టీ పరిగణ లోనికి తీసుకుని ఖాళీగా ఉన్న ఐదు మంత్రి పదవులను ఇవ్వాలని.

**ఎమ్మెల్యేల క్యారెక్టరే గీటు రాయి**

ఇందులో ఎమ్మెల్యే ల వ్యక్తిగత క్యారెక్టర్ ఒక గీటు రాయి. అదే ప్రధాన అంశంగా తీసుకోవాలని పార్టీ, సీఎం కూడ భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే ఒక సామాజికవర్గంకు ఉన్న మంత్రి వర్గంలో స్థానం ఎక్కువే ఉన్నది. ఎంతమంది సంఖ్య ఆయా సామాజిక వర్గంది ఉంటుందో, అంత అన్నింటిలో భాగస్వామ్యం అనే నినాదం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇచ్చి ఉన్నారు. కుల గణన అందుకే చేస్తున్నారు. కాబట్టి ఈసారి జరిగే మంత్రి వర్గ విస్తరణలో, తెలంగాణాలో మాత్రం అలాగే అమలుకు నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తున్నది. అనవసరంగా డిలే చేయడం వల్ల లేని పోని అనుమానాలు చెలరేగుతాయి. కొన్ని ప్రజా హిత పనులు కావు! పెండింగ్ అయిపోతాయి. పార్టీ ఇష్టం, పార్టీ నిర్ణయం, వెంటనే అమలు చేసి, ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం కృషి చేయాలి.

**మ్యూజికల్ చైర్ కాకూడదు :** మంత్రి వర్గం విస్తరణను మ్యూజికల్ చైర్ ఆట చేయకూడదు. దాని మీదే ధ్యాస ఉండేలా పరిస్థితి ని తీసుకుని రాకూడదు. సకల జనుల కు ఆమోదయోగ్యం కన్నా ముందు పార్టీ కార్యకర్తల ఆమోద యోగ్యంలా మంత్రి వర్గ విస్తరణ ఉండాలి. ఎలా ఉన్నా, అసంతృప్తి వాదులు ఉంటారు. లొల్లి పెట్టేటోళ్ళు లొల్లి పెడుతారు. కాంగ్రెస్ పార్టీ కదా, పార్టీలో భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కాస్త ఎక్కువే కదా. అందుకే అయ్యేది అవుతుంది, జరిగేది జరుగుతుంది. అందుకే మంత్రి పదవి ఎవరికో త్వరగా తేల్చేయండి. సీఎం రేవంత్ రెడ్డి జీ. ఆలస్యం రాజకీయాల్లో, మరీ ఇలాంటి సందర్భాలలో అస్సలు మంచిది కాదు.



ఎండి. మునీర్
సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషకులు, 9951865223

# రిటైర్డ్ గని కార్మికుల పెన్షన్ ఘోష



సింగరేణిలో పదవి విరమణ పొందిన కార్మికులు నేడు అర్ధాకలి చావులకు గురికావడం సింగరేణి చరిత్రలో పెన్షన్ చేసుకున్న తప్పుడు విధానాలే కారణమని సింగరేణి క్షేత్రస్థాయిలో విమర్శలు లేవనెత్తుతున్నాయి. 1998లో మొదటిసారిగా పెన్షన్ అమలైన సమయంలో ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ రివైజ్డ్ చేయాలని రాతపూర్వకంగా అగ్రిమెంట్ జరిగిన ఇంతవరకు దానిని పట్టించుకున్న కార్మిక నాయకులే లేరు.. ఎందుకు పెన్షన్ సింగరేణిలో మొదలైంది ఆనాడు ఆకలి చావులు కార్మికులు బస్టాండ్లలో కార్మిక వాడల్లో బిక్షాటన చేస్తుంటే చూడలేని ఆనాటి కార్మిక నాయకులు గవర్నమెంట్ లాగా సింగరేణి రిటైర్మెంట్ కార్మికులకు కూడా పెన్షన్ అమలు జరుగుతే ఇలాంటి ఆకలి చావులు ఉండవని బిక్షాటనలకు పులిస్టాప్ పెట్టొచ్చని కోల్ ఇండియాలో చర్చలు జరిపి పెన్షన్ అమలయేటట్టు చేయడంలో అలనాటి నాయకులు చిత్తశుద్ధి శభాష్ అనిపించింది. కాలక్రమేపిలో 1998 సంవత్సరం నుండి ఇప్పటివరకు 2024 సంవత్సరం వరకు పెన్షన్ రివైజ్ చేయడం మరిచిన కార్మిక నాయకుల్లారా.. ఇది మీకు తగునా! ఆశలు కల్పించి ఆశలపై అగ్నిజాల సృష్టించడంతో సింగరేణి క్షేత్రస్థాయిలో పెన్షన్ మరణాలు వేలాదిగా నిలిచాయి. ఆ పాపం ఎవరిదో ఆలోచించండి.

ఇట్లు
ఒక రిటైర్డ్ కార్మికుడు

# అప్పుల్లో పల్లెలు.. ఆవేదనలో మాజీలు




జగిత్యాల జిల్లాలో సర్పంచ్‌లు, చిన్న కాంట్రాక్టర్ల పరిస్థితి దయనీయంగా మారింది. సకాలంలో బిల్లులు రాకపోవడంతో వారంతా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. బయట నుంచి తెచ్చిన డబ్బులకు వడ్డీ తడిసి మోపెడవు తుండటంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్ లు, కాంట్రాక్టర్లు ఎన్నో ఏళ్లుగా కష్టపడి పని చేస్తున్నారు. కానీ వాటికి సంబంధించిన బిల్లులు మాత్రం మంజూరు కావడం లేదు. మరోవైపు, జగిత్యాల జిల్లా పరిషత్, ఇంజనీరింగ్ ఆఫీసుల్లో అవినీతి సమస్య పునరావృతమవుతోంది. అక్కడ ఫైల్స్ ముందుకు కదలాలంటే చేయి తడపాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. పర్సంటేజీ ఇవ్వనిదే ఫైల్స్ కదలని దుస్థితి దాపురిస్తోంది. దీనిపై సర్పంచ్‌లు, చిన్న కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడాది నుంచి చేసిన పనులకు బిల్లులు లేక నానా అవస్థలు పడుతున్నారు.

ఇదిలా ఉంటే కొన్ని అభివృద్ధి పనులకు సర్పంచ్ లు, కాంట్రాక్టర్లు వారి సొంత డబ్బు ఖర్చు చేశారు. బయట నుంచి అప్పు తెచ్చి మరీ పనులను కొనసాగించారు. ఇప్పుడు ఆ అసలు కన్నా వడ్డీ ఎక్కువగా చెల్లించాల్సి వస్తోంది. ఒకవైపు బిల్లులు రాక.. మరోవైపు అప్పులు చెల్లించలేక వారి జీవితాలు భారంగా మారాయి. అటు, సంబంధిత కార్యాలయాల్లో 6 నుంచి 10 శాతం పర్సంటేజ్ ఇవ్వకపోతే ఫైల్స్ కదలవని బాధితులు ఆరోపిస్తున్నారు. తమకు వెంటనే తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కాగా, బిల్లులు రాక గ్రామాల అభివృద్ధి ఆగిపోయిందని స్థానిక ప్రజలు కూడా ఆందోళన వ్యక్తం చెందుతున్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సర్పంచ్ లు, కాంట్రాక్టర్లకు బిల్లులు వెంటనే చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నారు. దీంతోపాటు అవినీతిని అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలని అంటున్నారు. ఈ అంశాన్ని సర్కారు సీరియస్ గా తీసుకుని సమస్యకు పరిష్కారం చూపించాలని చెపుతున్నారు. లేకపోతే గ్రామాల డెవలప్ మెంట్ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉత్తర తెలంగాణలో మొదటి ఉన్నత విద్య కేంద్రం కేయూ

ఉత్తర తెలంగాణలో ఏకైక మొట్టమొదటి ఉన్నత విద్యా కేంద్రంగా ఆగస్ట్ 1976లో (640) ఎకరాల విస్తీర్ణంలో ప్రారంభించబడ్డ కాకతీయ విశ్వవిద్యాలయం నేడు 47 వ సంవత్సరంలో కొనసాగుతుంది. కాకతీయ విశ్వవిద్యాలయం కాకతీయుల కాలం నాటి సాహిత్యవేత విద్యారణ్య ప్రాంతంలో కాకతీయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. కాకతీయ విశ్వవిద్యాలయం నాటి ఉత్తర తెలంగాణ జిల్లాలైన వరంగల్, ఖమ్మం, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలకు ప్రాతినిధ్యం వహించింది. ప్రారంభంలో ఆర్ట్స్ విభాగంలో తెలుగు, ఆంగ్లం, సామాజిక శాస్త్రాలలో ప్రభుత్వ పాలన శాస్త్రం, అర్థశాస్త్రం, రాజనీతి, చరిత్ర, టూరిజం, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్, కామర్స్ విభాగం భాగంలో యం కం, సైన్స్ విభాగాల్లో ఫిజిక్స్, రసాయన శాస్త్రం, వృక్షశాస్త్రం జంతుశాస్త్రం, ఫార్మసీ, మైక్రోబయాలజీ, సెరికల్చర్, రసాయన శాస్త్రం ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ , విద్యా విభాగం, క్రీడా విభాగం, బయో కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ విభాగం, సిఐసి విభాగం, రెండు ఇంజనీరింగ్ కళాశాల లో పలు ఇంజనీరింగ్ కోర్సులు జర్నలిజమైన మాస్ కమ్యూనికేషన్, సైకాలజీ మొత్తం కాకతీయ విశ్వవిద్యాలయంలో 30 పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు నిర్వహించబడుతున్నాయి. ఇందులో పీహెచ్డీ పరిశోధన కోర్సులుగా కొనసాగుతున్నాయి. కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో సుమారు 410 డిగ్రీ కళాశాలలో ఉండేవి. ప్రస్తుతం 31 జిల్లాల విస్తీర్ణంలో కొత్తగా పుట్టుకొచ్చిన విశ్వవిద్యాలయాల పరిధిలోనికి కొన్ని కళాశాలలు వెళ్లిపోయాయి. ప్రస్తుతం 293 డిగ్రీ కళాశాలలో, 150 పీజీ కళాశాలలు 6పోస్ట్ గ్రాడ్యుయేషన్( పీజీ సెంటర్లు) కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో నిర్వహించబడుతున్నాయి కాకతీయ విశ్వవిద్యాలయానికి అనుబంధ మినీ విశ్వవిద్యాలయంగా పేరుగాంచిన హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు 96 ఏళ్ల చరిత్ర గల గొప్ప విద్యా కేంద్రం విశ్వ విద్యాలయానికి అనుబంధంగా కొనసాగుతుంది. విశ్వ విద్యాలయం పరిధిలో 120 డిగ్రీ కోర్సులను నిర్వహిస్తుంది. ఇంత పెద్ద విశ్వవిద్యాలయానికి ఉపకులపతులుగా (వైస్ ఛాన్సర్లుగా) పని చేసిన వారు ఈ క్రింది విధంగా.

1. ప్రొఫెసర్. వెంకటరామయ్య( 1976 ఆగస్టు 20 నుండి 1979 ఆగస్టు 19 వరకు)
2. ప్రొఫెసర్ జాఫర్ నిజాం( 1979 ఆగస్టు 20 నుండి 1982 ఆగస్టు 19 వరకు)
3. ప్రొఫెసర్ వాసిదేవ్( 1982 ఆగస్టు 26 నుండి 1988 ఆగస్టు 19 వరకు
4. ప్రొఫెసర్ జాఫర్ నిజాం( 1988 అక్టోబర్ 26 నుండి 1991 అక్టోబర్ 25 వరకు( రెండుసార్లు)
5. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్( 1991 డిసెంబర్ 11 నుండి 1995 డిసెంబర్ 9 వరకు)
6. ప్రొఫెసర్ వైకుంఠం( 1995 జనవరి 21 నుండి 1998 జనవరి 19 వరకు)
7. ప్రొఫెసర్ విద్యావతి( 1998 మే 6 నుండి 2001 మే 5 వరకు)
8. ప్రొఫెసర్ చంద్రకాంత్ కొకటే( 2001 జనవరి 10 నుండి 2004 సెప్టెంబర్ 27 వరకు)
9. ప్రొఫెసర్ .గోపాల్ రెడ్డి( 11 అక్టోబర్, 2004 నుండి 10 అక్టోబర్ 2007 వరకు)
10. ప్రొఫెసర్ లింగమూర్తి( 12 నవంబర్ 2007 నుండి 10 డిసెంబర్ 2010 వరకు)
11. ప్రొఫెసర్ వెంకటరత్నం( 18 మే 2011 నుండి 17 మే 2014 వరకు)
13. ప్రొఫెసర్ సాయన్న( 25 జూలై 2016 నుండి 2021 జులై 24 వరకు)




14. కాకతీయ విశ్వవిద్యాలయానికి 2016 నుండి 2020 వరకు ఐఏఎస్ అధికారులచే నిర్వహించబడింది.
15. ప్రొఫెసర్ తాటికొండ రమేష్( 2020 మే 23 నుండి 2024 మే, 22 వరకు.

**16.19.10.2024న, అధికార బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి.**

కాకతీయ విశ్వవిద్యాలయం దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయంగా పేరు గడిచింది సామాజిక శాస్త్రాలలోనూ, ఫార్మసీ రంగంలో దేశంలోనే రెండవ స్థానంలో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం . ప్రస్తుతం కాకతీయ విశ్వవిద్యాలయం రోజురోజుకు పురోభివృద్ధి సాధిస్తుందని, ముఖ్యంగా, బోధన పరిశోధన, క్రీడా, ఎన్సిసి ఎన్ఎస్ఎస్ విభాగాలలో దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకైన విశ్వవిద్యాలయంగా గుర్తింపు తెచ్చింది జాతీయ సేవా పథకం విభాగంలో దేశంలోనే ప్రథస్థానములో నిలిచి రాష్ట్రపతిచే అవార్డు అందుకున్న ఘనత కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకళపతి రమేష్ కు దక్కింది. అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ విశ్వవిద్యాలయంగా ఎంపికయింది.

2. విశ్వవిద్యాలయంలో ఎంతో ఇస్తారమైన గ్రంథాలయం సుమారు 1000 మంది విద్యార్థులు ఒకేసారి కూర్చొని చదువుకోవడానికి వీలుండే విధంగా గ్రంథాలయాన్ని తీర్చిదిద్దినారు. ఇందులో ముఖ్యంగా విభాగాలకు సంబంధించిన పుస్తకాలతో పాటు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని విద్యార్థులకు అనేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులకు మంచినీటి వసతి, కూర్చొని చదువుకోవడానికి కుర్చీలు, ఆరు బయట కూర్చోవడానికి కూడా విశాలమైన గ్రౌండ్ ఉంది. విద్యార్థులకు హాస్టల్ వసతి , సెంట్రలైజ్డ్ భోజనశాల విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతి కల్పిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు శారీరక శిక్షణ, యోగా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు సామాజిక సేవలను, సామాజిక విలువలను పెంపొందించడంలో కాకతీయ విశ్వవిద్యాలయం ముందు వరుసలో ఉంది. అంతేకాకుండా ప్రతిష్టాత్మకమైన ఇంజనీరింగ్ కోర్సులను నిర్వహిస్తున్నారు.

3. విద్యార్థులు రెగ్యులర్ గా కళాశాలకు వచ్చి చదువుకోవడానికి వీలుగాని వారికి, వివిధ ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగ రంగాలలో ఉన్న వారికి, ఉన్నత విద్యను చదువుకోవాలని ఆకాంక్ష ఉన్నవారికి దూరవిద్య ద్వారా ఉన్నత విద్యను అందించే దిశగా కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం( ఎస్ డి ఎల్ సి) కూడా అనేక రెగ్యులర్ కోర్సులతో పాటు ఉపాధి కల్పన కోర్సులను కూడా నిర్వహిస్తుంది. మార్పుకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలో అనేక మార్పులు తీసుకువచ్చి ప్రస్తుత అవసరాలను తీర్చే విధంగా విద్యార్థులు తమకు తాముగా పెరగడానికి ఉపయోగపడే కోర్సులను కూడా నిర్వహిస్తున్నారు. ఏది ఏమైనా కాకతీయ విశ్వవిద్యాలయం తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద రెండవ విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందిందని చెప్పాలి. అయితే విశ్వవిద్యాలయం గత 9 సంవత్సరాలుగా ఉద్యోగ కొరతను ఎదుర్కొంటుంది. ప్రస్తుతం బోధన పరిశోధన విధానాలను ఒప్పంద అధ్యాపకులు రోజువారి అధ్యాపకులే నిర్వహిస్తున్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు జి సి) రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే నిధులు పూర్తిస్థాయిలో అభివృద్ధికి సరిపోవడం లేదు. అంతేకాకుండా విశ్వవిద్యాలయంలో కొత్తగా పివి నాలెడ్జి సెంటర్ ను కూడా ప్రారంభించారు. గతంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్, కాకతీయ అధ్యయన కేంద్రం, మహిళా అధ్యయన కేంద్రం, మహాత్మా గాంధీ అధ్యయన కేంద్రం, కూడా నిర్వహించబడుతున్నాయి. ఎంతో ఘన చరిత్ర కలిగిన కాకతీయ విశ్వవిద్యాలయం బోధన పరిశోధన రంగాలలో మరింత ఉన్నతమైన స్థానాలకు ఎదగడానికి ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి ఎంతైనా అవసరం ఉంది. కాకతీయ విశ్వవిద్యాలయాన్ని నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్( నెక్) మే 25 – 27 2023 తేదీలలో నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్( నాకు ఫీవర్ టీం కమిటీ) మూడు రోజులు విశ్వవిద్యాలయాన్ని సందర్శించడం ఉంది. ఏం గ్రేడ్ సాధించడానికి విశ్వవిద్యాలయ బోధన బోధ నేతర సిబ్బంది నిరంతరం

**గత కొన్నాళ్లగా యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యూజీసీ) నుంచి ప్రత్యేకంగా నిధులు లేకపోవడంతో పరిశో ధన రంగం పట్టాలెక్కడం లేదు. దీంతో పరిశోదనలు. సవ్యంగా సాగేలా యూజీసీ నుంచి ప్రత్యేకంగా నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటాం.**

**2.కేయూ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక: (కేయూ వీసీ )**

కాకతీయ విద్యాలయాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ వర్సిటీగా తీర్చిదిద్దు తామని ఉపకులపతి (వీసీ) ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డి అన్నారు. విద్యార్థులు, సిబ్బంది సమస్యల పరిష్కారం, అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. ఐదేళ్ల ప్రణాళికతో పాటు నిధుల సేకరణ, అధ్యాపకుల నియామకం, వర్సిటీ అభివృద్ధి అనే మూడు అంశాలపై ప్రధానంగా దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబందించి విశ్వవిద్యాలయ అభివృద్ధికి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రూపొందిస్తున్నట్లు త్వరలోనే దానిని ప్రభుత్వానికి సమ ర్పించనున్నట్లు వెల్లడించారు. వర్సిటీలోని పలు అంశాలు, అబివృద్ధి పనులపై ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

**బ్లాక్ గ్రాంట్ పెంపునకు కృషి :** వర్సిటీలోని ఆచార్యులు, సిబ్బంది వేతనాలు, పింఛన్ చెల్లింపులు ఇతరత్రా అవసరాలకు ఏటా రూ.130 కోట్ల వరకు ఖర్చవుతోంది ప్రభుత్వం బ్లాక్ గ్రాంట్ కింద రూ.100 కోట్ల వరకు చెల్లిస్తోంది. మిగతా మొత్తాన్ని వర్సిటీ వివిధ విభాగాల నుంచి సమకూర్చుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వలతో ప్రత్యేకంగా మాట్లాడి బ్లాక్ గ్రాంట్ పెంపునకు కృషి చేస్తాం. వర్సిటీ అభివృద్ధి పనులు కుంటుపడ కుండా చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు. గత కొన్నాళ్లగా యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యూజీసీ) నుంచి ప్రత్యేకంగా నిధులు లేకపోవడంతో పరిశో ధన రంగం పట్టాలెక్కడం లేదు. దీంతో పరిశోదనలు. సవ్యంగా సాగేలా యూజీసీ నుంచి ప్రత్యేకంగా నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటాం'

**భూముల పరిరక్షణకు సమగ్ర వ్యూహం:**

వర్సిటీ చుట్టూ ప్రహరీ లేకపోవడంతో పలు చోట్ల భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి కొన్ని ఆక్రమణలు అదికారులు స్వాధీనం చేసుకున్నా కొన్ని చోట్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్సిటీ భూముల పరిరక్షణకు సమగ్ర వ్యూహాన్ని అమలు చేస్తున్నాం .సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) లోనూ ఇందుకు సంబంధించి ప్రహరీ పూర్తికి కావాల్సిన నిధులను త్వరితగతిన ప్రభుత్వం నుంచి వచ్చేలా చూస్తాం. డీపీఆర్ను ప్రభుత్వానికి సమర్పించి అక్కడి నుంచి నిర్ణయం వచ్చిన వెంటనే వర్సిటీలోని అంశాల వారీగా సమీక్షించి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తాం. విశ్వవిద్యాలయంలోరెండు ఇంజనీరింగ్ కాలేజీలతో పాటు ఒక పార్మసీ కళాశాల, 47 కోర్సుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు సేవలందిస్తున్నాం. ఇక్కడ 83 ఆచార్యులున్నారు. మిగతా వారు కాంట్రాక్ట్ పద్ధతిలో, పార్ట్ టైం అధ్యాపకులు బోధన కొనసాగిస్తున్నారు. ఆచార్యులు లేనం దువల్ల పరిశోధనలు పట్టాలెక్కడం లేదు దీంతో ప్రభుత్వంతో మాట్లాడి పూర్తి స్థాయిలో నియామ కాలు ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకు సంబందించి దస్త్రాన్ని త్వరలోనే ప్రభుత్వానికి సమర్పిస్తాం ప్రభుత్వ నిర్ణయం రాగానే పూర్తి స్థాయిలో నియామకాలు చేపట్టి విశ్వవిద్యాలయాన్ని సర్వతో ముఖాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్. ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఏది ఏమైనా ఉత్తర తెలంగాణలో మొట్టమొదటి విశ్వవిద్యాలయం, ఉస్మానియా తర్వాత అంతటి ప్రాధాన్యత గల విశ్వవిద్యాలయాన్ని పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రస్తుత వైస్ ఛాన్సర్ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.






డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

## విగ్రహాలెందుకు...?

గుడిలో...
దేవతా విగ్రహాలెందుకు..?
పూజారులు...నిత్యం పూజలు...
అర్చనలు అభిషేకాలు చేసేందుకు...

బడిలో...
సరస్వతీ దేవి విగ్రహాలెందుకు..?
విద్యార్థులు విద్యకు
విజ్ఞానానికి వికాసానికి...
ఆతల్లి ఆశిస్సులు పొందేందుకు...

వీధి వీధిలో వాడ వాడలో
విశిష్ట వ్యక్తుల విగ్రహాలెందుకు..?
వారి త్యాగమయ జీవితాల నుండి
సకల జనులు స్ఫూర్తిని పొందేందుకు...

నిజానికి...
కొన్ని విగ్రహాలు నిగ్రహానికి...
కొన్ని విగ్రహాలు ఆగ్రహానికి...
జాతి అస్థిత్వానికి ఆశలకు
ఆకాంక్షలకు ఆత్మగౌరవానికి...
ప్రతీకలన్నది పరమ సత్యమే...

కాని నదీ నగర సుందరీకరణ పేర
నిరుపేదల "నీడకు నిప్పు" పెట్టే...
నిర్దాక్షిణ్యంగా నిరాశ్రయుల్ని చేసే...
ఆందోళనలకు...ఆక్రందనలకు...
గురిచేసే...ఉత్సవ విగ్రహాలవంటి
ప్రభుత్వాలకు...పతనం తప్పదు...
పాలకులారా..! జాగ్రత్త తస్మాత్ జాగ్రత్త..!

రచన:
"కవి రత్న"
"సహస్ర కవి భూషణ్"
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్

## కవితాతోరణం

అక్షరాలని వడబోస్తా
మనసుని పురికొలుపుతా
అక్షరాలని ఏరుకుంటా
హస్తానికి పనిపెడతా

కాగితాలని కైపడతా
కలానికి కార్యమప్పగిస్తా
రంగములోకి దిగుతా
కవితలని సృష్టిస్తా

అక్షరావిరిని గగనానికి పంపుతా
అంబుదాలను చేసి తేలించుతా
అక్షరమేఘాలని కరిగిస్తా
కవితా జల్లులని కురిపిస్తా

అక్షరజలాన్ని నదిలో కలుపుతా
కవితామృతాన్ని క్రిందకు పారిస్తా
అక్షరసమూహాలని కడలిలో వదులుతా
కవన తరంగాలని ఎగిసిపడేస్తా

అక్షరజ్యోతులని రవికిరణాలకు జోడిస్తా
కైతా కిరణాలని ప్రసరింపజేస్తా
అక్షరవెలుగులని చంద్రునిపై చల్లుతా
కయితా కౌముదిని వెదజల్లిస్తా

అక్షరసంపదని ఆకాశంలో చల్లుతా
నక్షత్రాలనుచేసి కవనతోరణంకడతా
అక్షరసుమాలని బుట్టనిండాతెస్తా
అందంగా అల్లి కవితాతోరణం కట్టేస్తా

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, భాగ్యనగరం

# డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంపు

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12 (జనంసాక్షి)**



సంక్షేమ గృహాలు, పాఠశాలలలో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమమును పండుగ వాతావరణంలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఈనెల 14న శనివారం నాడు జిల్లాలో గల 57 రెసిడెన్షియల్ పాఠశాలల్లో, 99 సంక్షేమ హాస్టల్స్‌లో పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందుకు అధికారులు తగిన ఏర్పాట్లను ముందుగానే చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు పంచాయతీ అధికారులు, జిల్లా స్థాయి స్పెషల్ అధికారులు తమ పరిధిలోని సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని రకాల పాఠశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల పరిసరాలను, తరగతి గదులను, మరుగుదొడ్లను, పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఉండేలా హాస్టల్ వార్డెన్స్, పాఠశాల ప్రిన్సిపల్స్, అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులను కూడా కలిసి భోజనం చేసే విధంగా, అందుకు అనుగుణంగా విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలని,విద్యాసంస్థ ఆవరణలో శానిటేషన్ చేయాలన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డైట్ చార్జీల పెంపు కార్యక్రమం జరగాలని, తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, నాణ్యమైన ఆహార పదార్థాలతో రుచికరమైన భోజనం సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా స్పెషల్ అధికారులు, ఎంపీడీఓలు, హాస్టల్ వార్డెన్స్, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అగ్రగామిగా మెదక్ నియోజకవర్గం

- జిల్లాలో అటవీ శాఖ పనితీరు జిల్లాలకు ఆదర్శం



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

మెదక్ నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. మెదక్ జిల్లాలో గురువారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు విస్తృతంగా పర్యటించారు. మెదక్ పట్టణంలోని అవుసులపల్లి లోని జిల్లా అటవీశాఖ అధికారుల క్వార్టర్స్ ప్రారంభించారు. రూ. 24 లక్షల వ్యయంతో నిర్మించిన అటవీశాఖ వన సంరక్షణ నివాసగృహం ఎమ్మెల్యే ప్రారంభించారు. అటవీ శాఖ పనితీరు ఆదర్శనీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ ఎ జోజి, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్పీడ్ రోలర్ స్కేటింగ్‌లో 2 రజత పతకాలు

- సాధించిన హైదరాబాద్ విద్యార్థి

**హైదరాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి)**






మైసూర్‌లో డిసెంబర్ 05 నుంచి 11 వరకు జరిగిన 62వ జాతీయ స్పీడ్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్-2024లో తెలంగాణ హైదరాబాద్‌కు చెందిన గుడ్ల అర్ణవ్ 2 రజత పతకాలతో మొదటి స్థానంలో నిలిచాడు. సికింద్రాబాద్ మచ్చబొల్లారానికి చెందిన గుడ్ల అర్ణవ్ ఆల్వాల్ లోని భాష్యం స్కూల్ లో 5 వ తరగతి చదువుతున్నాడు. కాగా అర్ణవ్ ఇప్పటి వరకు జిల్లా నుండి 3 రజత పథకాలు,రాష్ట్ర స్థాయిలో 5 బంగారు పథకాలు సాధించాడు. ఓపెన్ నేషనల్ స్కేటింగ్ రేసింగ్ లో 2 రజత పతకాలు సాధించాడు.

# విద్యార్థులందరూ క్షేమమే..

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

గత రెండు రోజుల క్రితం తాండూరు మున్సిపల్ పరిధిలోని సాయిపూర్ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ లో జరిగిన సంఘటనపై ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి విద్యార్థులతో ముఖాముఖిగామాట్లాడి ఆరోగ్య పరిస్థితిలపై తెలుసుకొని ధైర్యంగా ఉండాలని విద్యార్థులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తో కలిసి మీడియాతో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ హాస్టల్ లో జరిగిన సంఘటన బాధాకరం, కానీ ప్రతిపక్ష నాయకులు దీనిని రాజకీయం చేస్తూ రాజకీయ లబ్ధి పొందలనుకోవడం సిగ్గు చేటన్నారు. విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో మాట్లాడటం జరిగిందన్నారు,అందురూ కూడ ఆరోగ్యంగా, క్షేమంగా ఉన్నారు.జిల్లా కలెక్టర్ మూడు రోజులుగా స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. హాస్పిటల్ లో ఉంచుతే పిల్లలు భయభ్రాంతులకు గురి అవుతారనే ముఖ్య ఉద్దేశంతోనే పిల్లలను హాస్టల్ వాతావరణంలోనే ఉంచి పూర్తిగా నాణ్యమైన చికిత్స అందిస్తున్నామని తెలిపారు. పిల్లలందరూ ప్రస్తుతం క్షేమంగా ఉన్నారు, ఎవ్వరికైనా అత్యవసరం అయితే జిల్లా ఆస్పత్రిలో ఉంచి వైద్య సేవలు అందిస్తాము. పిల్లలకి నాణ్యమైన ఆహారం అందించడంలో ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉంది, దీనిలో భాగంగానే ఇప్పటికే మెస్ ,కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు.మీడియా కవరేజ్ కోసం ప్రతిపక్ష నాయకుల తాపత్రయం యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. పిల్లలందరూ దేవతలతో సమానమని,ఇలాంటి విషయాల్లో రాజకీయం చేయడం మంచిదికాదని ప్రతిపక్ష నాయకులు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.



## క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

- ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

క్రీడలతో శారీరక దారుఢ్యం, స్నేహభావం పెంపొందుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ సమీపంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో గత మూడురోజులుగా జరుగుతున్న సీఎం కప్ మండల స్థాయి పోటీల లో భాగంగా గురువారం క్రీడలలో గెలుపొందిన విజేతలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ పట్టణ బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్, ఆర్డీవో మైపాల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ మధులత , మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం గౌడ్,ప్రసాద్,పార్టీ మండల అధ్యక్షులు భోగ శేకర్, దలావత్ రాజు, కల్లూరి హరి కృష్ణ,దుర్గా రెడ్డి,నాయికోటి , లక్ష్మి కాంతం,సంతోష్ గౌడ్ ,రాజు ,సామ్యా నాయక్,రవికుమార్, విఠల్ గుప్త, ఆనంద్ రావు,కృష్ణా గౌడ్,సలీం,సైఫ్ , సాయి గౌడ్,సాకేత్ గౌడ్ ,సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలపై చర్యలకు ఆదేశాలు



**అల్వాల్, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

మచ్చ బొల్లారం డివిజన్‌లో తుర్కపల్లి కాలనీ సీసీ రహదారి నిర్మాణ పనులను కార్పొరేటర్ జితేందర్ నాథ్ సమీక్షించారు. రూ. 37.4 లక్షల వ్యయంతో 300 మీటర్ల రహదారి నిర్మాణం జరుగుతుండగా, ఆయన పనుల పురోగతిని పరిశీలించారు. పూర్తయిన బాక్స్ డ్రైన్ పనుల తర్వాత, ప్రస్తుతం సీసీ బిట్స్ నిర్మాణం జరుగుతున్నట్లు జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ అధికారులు మహేష్ దేవ్, ఏ ఇ రవళి వివరించారు. సందర్శన అనంతరం, సారన్ నగర్ ప్రధాన రహదారిని పరిశీలించిన కార్పొరేటర్ జితేందర్ నాథ్, కొందరు భవన యజమానులు రహదారిని అక్రమంగా ఆక్రమించారని గుర్తించారు. ఆక్రమణల కారణంగా ట్రాఫిక్ తీవ్రత పెరిగి ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన కార్పొరేటర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆక్రమణలను తొలగించేందుకు సమయం ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, ఆనంద్, ఇతర స్థానిక నేతలు, ప్రజలు పాల్గొన్నారు

## అన్నాసాగర్‌లో అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు

- పంచాయతీ నోటీసులు అంటే ఇస్తే ధిక్కరణ
- అధికార పార్టీ అడ్డుపెట్టుకొని అక్రమ నిర్మాణాలు

**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 (జనంసాక్షి)**



దామరగిద్ద మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణాలు పార్టీని అడ్డుపెట్టుకొని కొందరు ఇలాంటి పనులు చేస్తూన్నారేనే ఆరోపణలు గ్రామస్తుల నుండి వినిపిస్తున్నాయి. గ్రామపంచాయతీ కార్యదర్శి కూడా పలు మార్లు ఈ విషయమై సదరు వ్యక్తి నోటీస్ కూడా ఇచ్చిన పట్టించువడం లేదని వాపోయారు. ఈ విషయంపై అధికారులతో వివరణ కోరగా గ్రామ కంఠం భూమిలో అనాధికారంగా నిర్మాణాలు గుర్తించమని అందుకు సంబంధించిన నోటీసులు కూడా జారీ చేసిన లెక్కచేయకుండా అక్రమ నిర్మాణ పనులను యదావిధిగా కొన సాగిస్తున్నారు. ఇట్టి అక్రమ నిర్మాణాలు గ్రామంలో చాలానే జరుగుతున్నాయని ఇట్టి విషయంపై గ్రామ ప్రజలు అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన దౌర్జన్యాలకు దిగుతున్నారని గ్రామ ప్రజలు అంటున్నారు.ఇప్పటికైనా అధికారులు గ్రామంలో జరిగే అక్రమ నిర్మాణాల పైన సమగ్రమైన విచారణ జరిపించి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోతే గ్రామ పంచాయతీలోని భూములు ముందు ముందు కనుమరుగు అవుతాయని నేడు ఒకరితో మొదలుకొని ఎక్కడపడితే అక్కడ కబ్జాలు అక్రమ నిర్మాణాలు కొనసాగే అవకాశం ఉందని కాబట్టి ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి గ్రామ కంట భూములను అన్యక్రాంతం కాకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈవిషయమై ఎంపీఓ కు వివరణ కోరగా గ్రామ పంచాయతీ స్థలం వివాదంలో నోటీస్ ఇచ్చి పోలీస్ ప్రోటక్షన్ తో అట్టిపనులను నిలిపేయడం జరుగుతుందన్నారు.

# దేశంలో కుల గణన చేయండి

- ఢిల్లీగడ్డపై బీసీల సమర శంఖారావం పూరిస్తాం
- బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్


**శివ్వంపేట, డిసెంబర్ 12 (జనంసాక్షి)**



కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి భారతదేశంలో కుల గణన చేపట్టవలసిన ఎంతైనా ఉందని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్ పేర్కొన్నారు. చట్టసభల్లో బీసీల వాటకై మేమెంతో మాకంత నినాదంపై జనగణలో కులగణన జరపాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ధర్నాలో బండారి గంగాధర్ గురువారం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి సంవత్సరాలు 77 సంవత్సరాలు అవుతున్న చట్టసభల్లో బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేదన్నారు. ఇప్పటికైనా బీసీలకు న్యాయం జరగాలన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వచ్చి దేశవ్యాప్తంగా జనగణన జరిపే సమయంలో కుల గణన కూడా జరపాలని గంగాధర్ విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఢిల్లీ గడ్డపై త్వరలో బీసీల సమర శంఖారావం పూరిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు చిరంజీవి, హిందూ బిసి మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్ ఆజాద్, తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఓయూ స్టూడెంట్ ఫోరం ఆర్గనైజర్ కిరణ్, బిసి సోషల్ ఆర్గనైజర్ పిడికిలి రాజు, మున్నూరు కాపు అధ్యక్షులు పుట్టం పురుషోత్తమ రావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, రాజ్యసభ ఎంపీ వద్ది రాజు రవిచంద్ర, కె.వి గౌడ్, బీసీ రాష్ట్ర నాయకులు స్వామి, శంభుని రాజ్ కుమార్ గౌడ్, కుమ్మరి నాగరాజు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హరితహారం చెట్లు బుగ్గి

**మఖ్తల్, డిసెంబర్ 12 (జనంసాక్షి)**



చెట్ల విషయంలో రైతులకు ఎంత అవగాహన కల్పించినా నిర్లక్ష్యం వీడడం లేదు. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం గొలపల్లి కి వెళ్లే దారిలో పొలానికి నిప్పు పెట్టడంతో గట్టు వెంబడి ఉన్న దాదాపు 15 నుండి 20 హరితహారం చెట్లు బుగ్గిపాలయ్యాయి. ఇది సదురు పొలానికి సంబంధించిన రైతు చేసిన పనేనా లేక వేరే ఎవరైనా చేశారో తెలియ రాలేదు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వెంకటమ్మ ను వివరణ కోరగా విషయం తమ దృష్టికి రాలేదని, పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏది ఏమైనా చెట్లను పెంచాలని ప్రభుత్వ ఉద్దేశం, ప్రజల సొమ్ము నిప్పు పాలవుతోందని పర్యావరణ ప్రేమికులు వాపోతున్నారు.

## నేరాల అదుపునకు నిఘా నేత్రాలు

- ఎస్పీ యోగేష్ గౌతమ్





**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

నేరాల అదుపుకు నిఘా నేత్రాలు ఎంతగానో దోహదపడతాయని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు.భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.6 లక్షల వ్యయంతో నారాయణపేట పట్టణంలో ఏర్పాటుచేసిన 20 సీసీ కెమెరాలను గురువారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.అడిగిన వెంటనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డిని ఎస్పీ యోగేష్ గౌతమ్ అభినందించారు. అంతకుముందు ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డిని ఎస్పీ యోగేష్ గౌతమ్ శాలువతో సన్మానించారు.అనంతరం ఎస్పీ యోగేష్ గౌతమ్ ను ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి శాలువ, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా డీఎస్పీ ఎన్.లింగయ్య, నారాయణపేట సీఐ బి.శివశంకర్, ఎస్ఐ ఎ.వెంకటేశ్వర్లు తదితరులను ఫౌండేషన్ చైర్మన్, నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. పేదలను ఆదుకునేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పీఈటీ సురేష్ కుమార్, అధ్యాపకులు మణిమాల, ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, బాలాజీ, గోపాల్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, ఉమేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, సంతోష్, అభిషేక్ రెడ్డి, రమణ, అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు డ్వాక్రా భవనం మంజూరు చేయండి

- మహిళా సంఘాల విఓఏలు వేడుకోలు



**దోమ, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

మండల కేంద్రంలో మొత్తం నాలుగురు విఓలు,ఈ వీఓలకు 4 గ్రామ సంఘాలలో మొత్తం 125 గ్రూపులు, సంఘాల గ్రూప్ ల సమావేశం ఏర్పాటుకు సరైన గది లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళా సంఘాల విఓఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల గ్రూప్ ల వారిగా నెలకు రెండు సమావేశలు ఏర్పాటుకు ఇబ్బంది కలుగుతుందని, అలాగే గ్రూప్ సంఘాల డబ్బులను బ్యాంక్ లకు చేరడానికి భద్రపరచ డానికి నానా ఇబ్బందులు పడాల్సివస్తుందని వస్తుందని వారు వాపోతున్నారు.సంబంధిత అధికారులు,ప్రజా పాలకులు మహిళా సంఘాల, డ్వాక్ర భవనం విషయంలో పట్టింపులేని విదంగా వ్యవహరిస్తు న్నారని దోమ గ్రామ విఓఏలు వాపోతున్నారు. డ్వాక్రా భవనం విషయంలో సంబంధిత అధికారులు చొరవ తీసుకొని భవనన్ని మంజూరు అయ్యే విదంగా చూడాలని వీఓలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు, బిఎల్ఓలు చంద్రశేఖర్ గౌడ్,సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
13 డిసెంబర్ 2024

# విద్యార్థుల జీవితాల్లో ర్యాగింగ్ రాంగ్‌రూట్

**• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

ర్యాగింగ్ అనేది తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని, విద్యార్థులు ఎవరు అటువంటి కార్యకలాపాల్లో జోక్యం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల చెప్పారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్వహించిన జిల్లా యాంటీ ర్యాగింగ్ కమిటీ అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది విద్యార్థుల జీవితాల్లో తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని చెప్పారు. కాబట్టి ఎవరు ర్యాగింగ్ జోలికి పోకూడదని అన్నారు. మానసికంగానూ, శారీరకంగానూ జూనియర్లను గాని తోటి వారిని గాని వేధించడం రాగింగ్ కిందకి వస్తుందని, అటువంటి చర్యలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని సూచించారు. వైద్యవృత్తికి మంచి గౌరవం ఉంటుందని ఎవరు ర్యాగింగ్ వంటి వాటి జోలికి పోకుండా భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలన్నారు. ప్రభుత్వం వైద్య విద్యార్థుల కోసం ఎంతో వెచ్చిస్తుందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ర్యాగింగ్ అనేది భవిష్యత్తును నాశనం చేస్తుందని, అందులో ఎవరు తలదూర్చావొద్దని చెప్పారు. కళాశాలలో ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్‌కు గురైనట్లయితే వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా విద్యార్థులు తాము డిప్రెషన్‌కు గురైనట్లు భావిస్తే 14416 టెలిమానస్ హెల్ప్ లైన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఎస్పీ




గిరిధర్ రావుల మాట్లాడుతూ ర్యాగింగ్ వంటి చర్యలకు పాల్పడితే భారతీయ న్యాయ సంహిత చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాల వనపర్తిలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆక్టివ్ గా ఉందని, ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్‌కు గురైతే కమిటీలో ఫిర్యాదు చేయడం ద్వారా ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అదేవిధంగా ప్రిన్సిపల్ పేషీలోను కంప్లైంట్ బాక్స్ ఉంచినట్లు చెప్పారు. అందరి వద్ద ప్రిన్సిపల్ మొబైల్ నెంబర్, మెయిల్ ఐడి ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు మెడికల్ కాలేజీ ఆవరణలో ఉన్న మహిళా శక్తి క్యాంటీన్ సందర్శించారు. మహిళా శక్తి ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న మహిళను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సునందిని, తాసిల్దార్ రమేష్ రెడ్డి, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

**• పరిగి నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్లకు తరలింపు**

**• తాండూర్ వికారాబాద్‌లో ఉద్రిక్తత**

**వికారాబాద్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లి చౌరస్తా మర్రి చెన్నారెడ్డి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభ ప్రద పటేల్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అరెస్టయ్యారు. తాండూరు పట్టణంలోని సాయిపూర్ లో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా 15 మంది గిరిజన బాలికలు అస్వస్థకు గురి కావడంతో వారిని పరామర్శించడానికి వీరంతా హైదరాబాద్ నుంచి బయలుదేరారు. ఈ విషయాన్ని ముందుగానే సమాచారం అందుకున్న పోలీసులు వికారాబాద్ పట్టణంలోని మర్రి చెన్నారెడ్డి విగ్రహం దగ్గర వారిని తాండూరు వెళ్లకుండా అరెస్టు చేశారు. దీంతో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తమ కార్యకర్తలు నాయకులతో కలిసి రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. దీంతో ఎన్నెపల్లిలో కొంతసేపు హైడ్రామా చోటుచేసుకుంది. ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. శాంతియుతంగా హాస్టల్ విద్యార్థులను పరామర్శించడానికి వెళితే పోలీసులు అనుమతి నిరాకరించడంతో వీరంతా రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. వీరిని అరెస్టు చేసి



పరిగి నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాజీ మంత్రి రాథోడ్ మాజీ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్ ను పరిగి పోలీస్ స్టేషన్ కు తరలించగా మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను నవాబుపేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిని తీసుకువెళ్తున్న పోలీసు వాహనాలను బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అడ్డుకున్నారు. పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. పోలీసులు వీరందరిని అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. దీంతో ఉధృత పరిస్థితి నెలకొంది. తమ నాయకులను వెంటనే విడిచి పెట్టాలని వికారాబాద్ తాండూర్ పట్టణాల్లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆందోళన చేశారు.

## 4 లారీల కర్ణాటక ధాన్యాన్ని తిప్పి పంపిన పోలీసులు

**కృష్ణ, డిసెంబర్ 12 (జనంసాక్షి)**



కర్ణాటక నుంచి తెలంగాణ రాష్ట్రంలోకి అక్రమంగా 4 లారీల వరి ధాన్యం రాష్ట్రం లోకి రాకుండా పోలీసులు గురువారం తిప్పి పంపారు. కర్ణాటక ధాన్యం రాకుండా కృష్ణ చెక్ పోస్టు వద్ద అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అర్ధరాత్రి నారాయణ పేట జిల్లా కృష్ణ మండలం పరిధిలోని ఉన్న బార్డర్ చెక్ పోస్టు 167 జాతీయ రహదారి పైన, కర్ణాటక రాయచూరు నుండి వరి ధాన్యం తరలిస్తున్న 4 వాహనాల్లో వస్తున్న వరి ధాన్యాన్ని విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, శీను కానిస్టేబుల్, తాయప్ప విఆర్ఓ, తిరిగి పంపించారు.

## మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే ..

**• అయ్యప్ప స్వాములకు బీఆర్ఎస్ యువ నేత మహమ్మద్ ఎజాజ్ (అడ్డు) భిక్ష**

**షాద్‌నగర్, డిసెంబర్ 12 (జనంసాక్షి)**



మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో యువకులు ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని షాద్ నగర్ బీఆర్ఎస్ యువ నాయకుడు, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులోని చౌడమ్మ గుట్ట దేవాలయంలో అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని బిఆర్ఎస్ యువనాయకుడు మహమ్మద్ ఎజాజ్ (అడ్డు) చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువనేత వై రవీందర్ యాదవ్ తో పాటు సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ మాజీ జెడ్పి వైస్ చైర్మన్ దేవేందర్ యాదవ్ పిల్లి శేఖర్ చిన్న యాదగిరి సాదత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వై రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేసిన ముస్లిం యువ నాయకుడు అడ్డు తన మత సామరస్యాన్ని చాటుకున్నాడనీ పేర్కొన్నారు. మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో యువనేత స్వామివారికి భిక్ష పెట్టడం గొప్ప కార్యమని పేర్కొన్నారు. నేటి సమాజంలో కులాలు మతాలు అంటూ సమాజానికి హానికరంగా మారకుండా అంతా ఒకటే అనే నినాదంతో సమాజంతో పాటు దేశం ముందుకు పోతుందని అన్నారు. అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన యువ నాయకుడు మహమ్మద్ అజాజ్ అడ్డు మాట్లాడుతూ.. రంజాన్ సమయంలో ఎంతోమంది మిత్రులు ఇఫ్తార్ విందు ఇస్తారని అలాగే హిందూ సోదరులకు కూడా భిక్షపెట్టడం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. మనిషి కంటే మానవత్వం గొప్పదని కుల మతాల కన్నా సమానత్వం గొప్పదని అడ్డు తెలిపారు.

## గడువులోపు వ్యవసాయ గణన పూర్తి చేయాలి



**• జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**వికారాబాద్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా వ్యవసాయ గణన పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 11వ ప్రపంచ వ్యవసాయ గణనపై రెండవ దఫాగా క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ.... జిల్లా పరిధిలోని రెవెన్యూ గ్రామం యూనిట్ గా తీసుకొని సర్వే నంబర్ల వారిగా పంట సాగు వివరాలు సేకరించాలన్నారు. నీటిపారుదల, రైతు సామాజిక, ఆర్థిక స్థితిగతులు, రుణాల సేకరణ రైతులు వ్యవసాయ శాఖలో అనుసరిస్తున్న వివిధ పద్ధతులు, ఎరువులు, పురుగు మందుల వినియోగం తదితర వివరాలను మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎలాంటి పొరపాటు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిపిఓ అశోక్ , వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, ప్లానింగ్ స్టాటికల్ అధికారులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి

**• తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్)**

**హైదరాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రామినేనీ వెంకటేశ్వర్లు (ఆర్.వి), తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి జంగిటి కైలాసం, హైదరాబాద్ జిల్లా బాధ్యులు చిత్తలూరి వెంకటేశ్వరరావు మేడ్చల్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల శిబిరంను సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామినేనీ వెంకటేశ్వర్లు(ఆర్.వి) మాట్లాడుతూ సర్వ శిక్ష ఉద్యోగులు లేకపోతే విద్యాశాఖలోని అన్ని కార్యక్రమాలు



కుంటుపడతాయని, విద్యార్థులకి సంబంధించిన డేటా అప్లోడ్స్, మధ్యాహ్న భోజన పథకం బిల్లులు, మండల వనరుల కేంద్రంలో అన్ని రకాల పనులు ఆగిపోతున్నాయని, ఉపాధ్యాయులకు మండల వనరుల కేంద్రంలో ఏమైనా పనులు ఉంటే అవి ఆగిపోతున్నయని తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ఉద్యోగ భద్రత లేకుండా, కనీసం పనికి తగ్గ వేతనం లేకుండా వెట్టి చాకిరి చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. కాబట్టి ఉద్యోగ సంక్షేమం దృష్ట్యా ఎన్నికల సమయంలో గౌరవ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వారికి కనీస వేతనంతో ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో ఉండగా ప్రభుత్వం ఉపాధ్యాయులతో వారి పని చేపించుకోవాలని చూడటాన్ని వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయులు కూడా సమగ్ర శిక్ష ఉద్యోగులు మన మిత్రులేనని గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చుకోవడానికి మనవంతు సహకారం అందించాలని సూచిస్తూ వారికి సహకరించాలని కోరారు.

# కొడంగల్‌లో కలెక్టర్ ప్రతీక్ జైన్ పర్యటన

**• ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ సర్వే పరిశీలన**



**కొడంగల్, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ ప్రతీక్ జైన్ బుధవారం పరిశీలించారు. కొడంగల్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిదిలో వార్డ్ నెంబర్ 8 నందు ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కలెక్టర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## హాస్పిటాలిటీ, హెూటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సుతో నిరుద్యోగ సమస్యకు చెక్

**• ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ సంజయ్ కే. ఠాకూర్**

**• బీఎస్సీ హాస్పిటాలిటీ, హెూటల్ అడ్మినిస్ట్రేషన్ కు దరఖాస్తుల ఆహ్వానం**

**హైదరాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

హాస్పిటాలిటీ, హెూటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సుతో నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ సంజయ్ కే ఠాకూర్ తెలిపారు. ప్రఖ్యాత కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్‌మెంట్ (ఐహెచ్‌ఎం) హైదరాబాద్ డీడీ కాలనీ క్యాంపస్‌లో క్రిస్మస్ గాలా లంచ్ ఘనంగా జరిగింది. ఇనిస్టిట్యూట్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నిరుద్యోగ సమస్య అధికంగా



ఉందన్నారు. అయినా, ఐహెచ్‌ఎం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పూర్తయ్యే సమయానికి మూడు లేదా నాలుగు జాబ్ ఆప్షన్స్ ఉంటాయన్నారు. హెూటల్ మేనేజ్‌మెంట్ పూర్తయ్యాక నిరుద్యోగం అనేది ఉండదన్నారు. ఎయిర్‌లైన్స్, క్రూయిజ్ లైనర్స్, ఫాస్ట్ ఫుడ్ చెయిన్‌లు, స్టార్ హెూటళ్లలో ఉద్యోగాలు పొందుతారన్నారు. హైదరాబాద్‌లో 1980లో కేవలం ఒక 5-స్టార్ హెూటల్ ఉండగా.. ఇప్పుడు 18కు పైగా 5-స్టార్ హెూటల్స్ ఉన్నాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని రానున్నాయని తెలిపారు. ఐహెచ్‌ఎం మాజీ విద్యార్థులు చాలా మంది ఉద్యోగాలు సృష్టిస్తున్నారన్నారు. వ్యాపారస్థులుగా మారి చైన్ రెస్టారెంట్స్ ప్రారంభించారన్నారు. యూకే, యూఎస్‌లో హెల్త్‌కేర్ సంస్థలను నిర్వహిస్తున్నారని చెప్పారు. కొందరు సివిల్ సర్వెంట్స్ కూడా అయ్యారన్నారు. జమ్మూ, కాశ్మీర్ ముఖ్యమంత్రి కూడా హెూటల్ మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్ అన్నారు. నటుడు అక్షయ్ కుమార్ కూడా హెూటల్ మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్ అన్నారు.

## సిద్దిపేట జిల్లాకు పూర్తిస్థాయి ఈడీని నియమించండి

**• ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను కోరిన కాంగ్రెస్ నాయకులు**



**దౌల్తాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

తెలంగాణ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం తో హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు కాంగ్రెస్ నాయకులు. ఈ సంధర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛన్ని అందజేశారు. సిద్దిపేట జిల్లా ఎస్సీ కార్పోరేషన్ కు పూర్తి స్థాయి ఈడి ని నియమించాలని కోరారు. దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలు త్వరితగతిన అందించేవిధంగా చొరవ చూపాలని ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన దుబ్బాక నియోజకవర్గ ఎస్సీ కుటుంబాలకు లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, రాంపూర్ తాజా మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సిందం శశికాంత్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి తదితరుల ఉన్నారు.

## ఉపాధ్యాయులు సేవలు ఎనలేనివి

**• ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**శంషాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

శంషాబాద్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పని చేసి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల ఓయసిస్ పాఠశాలలో గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ సుస్మారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు సహజమని బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు శంషాబాద్ మండలంలోని పాఠశాలకు ఎనలేని సేవలు చేశారు. మంచి ఫలితాలు తీసుకవచ్చారని అందరు గర్వించే దేశభక్తి, జాతీయ భావాలు కలిగిన విద్యార్థులను తయారు చేసారని అన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాలువాలతో సత్కరించి మూమెంట్లు అందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్‌కు భారీగా నష్టం..?

**• బీఎస్ఎన్ఎల్ లైన్లు,వైర్లు,సంబంధిత వస్తువులు ధ్వంసం**

**• అధికారులు నష్టం అంచనా వేస్తున్నట్లు సమాచారం**

**మేడ్చల్, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

మేడ్చల్ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అక్రమం అంటూ ఫుట్ పాత్లను తొలగిస్తున్న క్రమంలో భారత్ సంచార్ నిగం లిమిటెడ్ కు సంబంధించినటువంటి టెలిఫోన్ కేబుల్ వైర్లు,లైన్లకు పూర్తిస్థాయిలో నష్టం వాటిలినట్లు బీఎస్ఎన్ఎల్ అధికారులు తెలియజేశారు. సంబంధిత టెలిఫోన్ అధికారులు నష్టం ఏ మేరకు వాటిల్లిందో అంచనా వేస్తూ జరిగిన నష్టానికి మున్సిపల్ నుండి రాబట్టనున్నట్లు సమాచారం. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రభుత్వ ధనానికి నష్టం వాటిల్లడం శోచనీయం. ఇలా ముందస్తు సమాచారం లేకుండా ప్రభుత్వ సొమ్ముకు నష్టం వాటిల్లేటట్లు వ్యవహరించిన




అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జరిగిన నష్టానికి వారిని బాధ్యులను చేస్తూ సంబంధిత అధికారి నుండే వారి వారి సొంత నిధులనుండి నష్టపరిహారం రాబట్టాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

## డిసెంబర్ 14న జాతీయ మెగా లోక్ అదాలత్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 (జనంసాక్షి):**



**జాతీయ లోక్ అదాలత్ ని సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీదేవి**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూ ఢిల్లీ మరియు తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు డిసెంబర్ 14వ తేదీన రంగారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది. ఇదివరకు కోర్ట్ ముందుకు రాని కేసులు కానీ కోర్ట్ లందు పెండింగ్ లో ఉన్న కేసులు కానీ పరిష్కరించుకునే/రాజీ చేసుకునే వేదిక ఈ లోక్ అదాలత్ .లోక్ అదాలత్‌లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసు లోక్ అదాలత్‌కు పంపబడి, ఆ తర్వాత పరిష్కరించబడినట్లయితే, వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించబడుతుంది. లోక్ అదాలత్ లో కేసు పరిష్కరించుకుంటే ఇరు వర్గాలు గెలిచినట్టే. ఈ లోక్ అదాలత్ ల ద్వారా సమయం మరియు డబ్బు వృధా కాకుండా ఉంటుంది .ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు మరియు ఇతర రాజీకి వీలున్న కేసులు సులభంగా పరిష్కరించుకోవచ్చు అని అన్నారు ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి అని సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీదేవి అన్నారు.

## మమ్మల్ని రెగ్యులర్ చేయాలి

### సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షా

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



గత పద్నాలుగు సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి మమ్మల్ని రెగ్యులర్ చేయాలని, అంతవరకు మినిమం టైం స్కేల్ అందించాలని రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు అందులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో నేడు మొదటిరోజు సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కు ధర్నా సెంటర్ దగ్గర నిరసన చేపట్టారు. గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసనలో భాగంగా అప్పటి పీసీసీ అధ్యక్షులు గా ఉన్న రేవంత్ రెడ్డి మేము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో మీ సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు మీరు ఇచ్చిన హామీ ని నెరవేర్చాలంటూ నిరవధిక సమ్మె చేపట్టారు. కెజిబివి ఎస్ఓ శాలిని మాట్లాడుతూ మాకు ఉద్యమం ఎంత ముఖ్యమో మా విద్యార్థినిలు భద్రత మరియు బాధ్యత కూడా అంతే ముఖ్యం కావున జిల్లాలోని 11మండలాల కెజిబివి ఉద్యోగులు సమ్మెలో ఉన్న విద్యార్థినిలకు ఇబ్బందులు కలగకుండా డ్యూటీ టీచర్లు ఉంచి సమ్మెలో పాల్గొనటం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు ఎల్లాగౌడ్, ప్రధాన కార్యదర్శి అల్తాఫ్,ఎస్ఓ లు శాలిని, గంగమ్మ,ఎంఐఎస్ రత్నమాల,సరస్వతి, సిఆర్పి రాజు,శివకుమార్, నారాయణ పవర్,నాగేందర్,పిటిఐ లు వెంకన్న,రఘువీర్,మనోహర్,రాజేష్,రవి, ఐఈఆర్పి తిమ్మప్ప,శ్రీనివాస్ లు పాల్గొన్నారు జిల్లాలోని సిఆర్పి లు,కెజిబివి ఉద్యోగులు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు,ఎమ్మార్పి ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

**గద్వాల నడిగడ్డ డిసెంబర్ 12 (జనంసాక్షి)**




గత కొన్ని రోజులుగా గద్వాల్ లో సర్వశిక్షా అభియాన్ లో ఉద్యోగుల తమ ఉద్యోగాలను రెగ్యులర్ చెయ్యాలనీ డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మెకు సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంట్రాక్టు ఉద్యోగులు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు శ్రమ దోపిడికి వివక్షకి గురవుతున్నారని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,కాంట్రాక్టు ఉద్యోగులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు చెల్లించే వేతనాల్లో చాల వ్యత్యాసంవారి జీవిత ప్రమాణాలపై పడుతుందని, దుర్భర పరిస్థితుల్లో జీవితాన్ని గడుపతువస్తున్నారని, అలాంటి వారికి రెగ్యులర్ చేసి వారి,జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె కాలంలోను వారికి వేతనం చెల్లించాలని,ఎంతో కష్టపడి పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు నిరాశ, నిస్పృహలు కలిగి జీవిస్తున్నారని,గత ప్రభుత్వాలు,ప్రస్తుత ప్రభుత్వంకాంట్రాక్ట్ ఉద్యోగులను, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వాడుకొని వదిలేస్తున్నాయని,ఎన్నికల్లో హామి ఇచ్చిన విదంగా వారిని రెగ్యులర్ చెయ్యాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బువ్వ పెట్టే రైతు చేతికి సంకెళ్లా?

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 12( జనం సాక్షి )**



**రైతును సంకెళ్లతో ఆసుపత్రికి తీసుకెళ్తారా..**

**లగచర్ల రైతు ఈర్యా నాయక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే**

అహర్నిశలు చెమటోర్చి బువ్వ పెట్టే రైతు చేతికి సంకెళ్లు వేస్తారా? అనిసంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో లగచర్ల రైతు ఈర్యా నాయక్‌ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంది సెంట్రల్ జైల్లో ఉన్న లగుచర్ల ఇద్దరు ఖైదీలు రాఘవేందర్, బసప్ప లను ఎమ్మెల్యే పరామర్శించారు. సంగారెడ్డి లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ లగచర్ల రైతు ఈర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆస్పత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డలపై అకృత్యాలు చేసే దుర్మార్గులపై చర్యలు ఉండవని, మత్తు పదార్థాల మాఫియాకు శిక్షలు లేవు, భూ కబ్జాలు చేసే కాంగ్రెస్ నాయకులపై కేసులు ఉండవు, తన రక్తాన్ని చెమటగా మార్చి బుక్కెడు బువ్వ పెట్టే రైతు చేతికి సంకెళ్లా?..సిగ్గనిపించడం లేదా అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం పునరాలోచించి రైతులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీఎన్జీవోస్ సంగం రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ , రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి ,మాజీ సిడిసి చైర్మన్ కాసాలా బుచ్చిరెడ్డి , ఆర్ వెంకటేశ్వర్లు , సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

## డైట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**



ఈ నెల14న అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో, ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చెప్పారు. 14న నూతన డైట్ కార్యక్రమం ప్రారంభించనున్న సందర్భంగా గురువారం క్యాంపు కార్యాలయం నుండి వసతి గృహల సంక్షేమ అధికారులు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, కెజిబివి, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో 14న జిల్లాలోని 61 పాఠశాలల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారి సమక్షంలో వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు. ప్రజా ప్రతినిధులను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించాలని సూచించారు.

# 29 కోట్ల 18 లక్షల రూపాయలతో.. మెదక్ కెతిడ్రల్ చర్చి సుందరీకరణ

**పరిసరాల్లో సిసి రోడ్లకు 2 కోట్ల 55 లక్షల రూపాయలు**

**మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 (జనం సాక్షి):**



మెదక్ కేతిడ్రల్ చర్చి సుందరీకరణకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 29 కోట్ల 18 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయడం గొప్ప పరిణామం అని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. జిల్లాలోని రామాయంపేట, హావేళిఘణాపురం మండలాల్లో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలపై పర్యటించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ శతవసంతాలు పూర్తి చేసుకుంటున్న మెదక్ మహాదేవాలయం అభివృద్ధి కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 29.18 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి. నెం. 320 ప్రకారం జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ కెతిడ్రల్ చర్చిలో వివిధ అభివృద్ధి పనులకు నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ విజ్ఞప్తి చేయడంతో స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 29 కోట్ల 18 లక్షల 50 వేల రూపాయలు స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ నుండి విడుదల చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా యాత్రికుల సౌకర్యార్థం 24 కోట్ల 50 లక్షల రూపాయలతో వసతి గృహాల నిర్మాణం, మంచినీటి సరఫరా కోరం 1 కోటి 50 లక్షల రూపాయలు, చర్చి ఆవరణలో ఏసుక్రీస్తు విగ్రహ ఏర్పాటుకు 45 లక్షల రూపాయలు, చర్చి ప్రాంగణంలో సెంట్రల్ లైటింగ్ కు 18 లక్షల 50 వేల రూపాయలు, చర్చి పరిసరాల్లో సిసి రోడ్లకు 2 కోట్ల 55 లక్షల రూపాయలు విడుదల అయినట్లు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు.

**ఏడుపాయల, పోచారం అభయారణ్యంపై ఫోకస్**

తెలంగాణ రాష్ట్రమే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రాల నుండి తల్లిలాగా పోల్చుకునే ఏడుపాయల వనదుర్గమ్మ దేవాలయం తో పాటు ప్రకృతి రమణీయతను చాటే పోచారం అభయారణ్యాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. వందేళ్ళ మహాదేవాలయానికి ఏ ప్రభుత్వం చేయని విధంగా సంవత్సర కాలం పూర్తి అయిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి అభివృద్ధి పై చిత్తశుద్ధిని చాటుకుందని, అదే విధంగా ప్రత్యేక నిధులతో ఏడుపాయల దేవస్థానం మరియు పోచారం అభయారణ్యాలను అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**


మెదక్ వందేళ్ళ మహాదేవాలయానికి అభివృద్ధి కొరకు 29 కోట్ల 18 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పర్యాటక శాఖ మాత్యులు జూపల్లి క్రిష్ణారావు, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రివర్యులు కొండా సురేఖ, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహా లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయం

**స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు**

**మాజీ మంత్రి జహీరాబాద్ ఇంచార్జ్ డా:ఏ. చంద్రశేఖర్**

**జహీరాబాద్ , డిసెంబర్ 12( జనంసాక్షి)**





స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రముఖ పారిశ్రామికవేత్త, సంఘ సేవకులు ప్రసాద్ రెడ్డి విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయమని మాజీమంత్రి, కాంగ్రెస్ జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్ అన్నారు. గురువారం జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండల పరిధిలోని పిచారగడి తండా, మాచిరెడ్డి పల్లి, సజ్జాపూర్,గ్రామాల్లో ప్రముఖ పారిశ్రామిక వేత్త కె. ప్రసాద్ రెడ్డి నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ద్వారా సొంత మండలంలోని గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు చేయూత నివ్వడం అభినందనీయమన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి కోహీర్ మండలంలోని కొత్తూర్ (కే) గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించి ప్రజల అభివృద్ధి కొరకు పాటుపడుతూ ప్రజలకు సేవలు అందించడం పట్ల కే ప్రసాద్ రెడ్డిని మాజీ మంత్రి చంద్రశేఖర్ అభినందించారు. అనంతరం శాలువతో సన్మానించారు. స్వచ్ఛంద సంస్థ అధినేత ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన మండలానికి తనకు తోచిన సహాయం చేయాలని ఉద్దేశంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గురువారం 80 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టీఎస్ ఐడీసీ చైర్మన్ తన్వీర్, డిసిసి ప్రెసిడెంట్ ముల్తాని, ఉగ్గెల్లి రాములు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హర్షద్, మాజీ వైస్ ఎంపీపీ షకీర్ అలీ, మాజీ ఎంపీపీ షౌకత్, కోహీర్ పట్టణ అధ్యక్షులు షౌకత్, మాజీ ఎంపీటీసీలు దుర్గ ప్రసాద్, జ్ఞాన రత్నం,హన్నన్ జావీద్ , వీరారెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు ముజమిల్, ఫయాజ్ , కాంగ్రెస్ నాయకులు మురజల్, వినోద్, అడవి రెడ్డి , జగదీష్ స్వామి, సురేష్, సుధాకర్ ,నయీమ్, గౌస్ ఉద్దీన్, మోయిజ్, నర్సింలు, ప్రభు, దేవప్ప, రియాజ్, అంజయ్య గారు, నర్సింహులు,రవి , అనిల్,మంగునాయక్ పాల్గొన్నారు.

## మహిళలకు, పిల్లలకు షీ టీం సహాయపడుతుంది

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**






ఆపదలో ఉన్న మహిళలకు, పిల్లలకు షీ టీం ఎంతో సహాయ పడుతుందని డి.ఎస్పి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు షీ టీమ్, భరోసా టీమ్ సభ్యులతో కలిసి గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. షీ టీమ్ అంటే ఏమిటి, అది ఎలా పని చేస్తుంది, అది వారికి ఎలా ఉపయోగపడుతుందో క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు. ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులను పెంచడం, మహిళల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మికులు, చైల్డ్ లైన్ 1098, బోండెడ్ లేబర్ పోస్కో చట్టం పని వేధింపులు, మంచి టచ్, చెడు టచ్, యాంటీ-ర్యాగింగ్, సెల్ఫ్ డిఫెన్స్, సైబర్ క్రైమ్ ల సమస్యల్లో షీ టీమ్ ఎల్లప్పుడూ సహాయం చేస్తుందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే అత్యవసరంగా 100 కు డైల్ చేయాలని, లేదా షీటీమ్ నంబర్ (8712659365) కు గాని క్యూ ఆర్ కోడ్ ఇది షీటీమ్, రోడ్డు భద్రతను చేరుకోవడానికి కొత్త మార్గమన్నారు. “భరోసా సెంటర్” అనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రత్యేక సేవా కేంద్రమని, ఇది మహిళలు, పిల్లలు, కుటుంబ హింస బాధితుల కోసం మద్దతు, న్యాయం పొందడానికి సహాయపడుతుందన్నారు. భరోసా సెంటర్ వివిధ విభాగాలతో పనిచేస్తూ, బాధితులకు ఒకే చోట అన్ని సేవలను అందిస్తుందన్నారు. బాధితుల సమస్యలకు న్యాయ పరమైన పరిష్కారం కోసం లీగల్ కౌన్సిలింగ్, డాక్టర్ల ద్వారా వైద్య పరీక్షలు, అవసరమైన చికిత్స, మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు కౌన్సెలింగ్ సేవలు అందిస్తుందన్నారు. బాధితులు ఫిర్యాదు చేసేందుకు (8712659280) నంబర్ ను సంప్రదించాలన్నారు. విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేక పోలీసు విభాగం ఉంటుందని, అవసరమైన బాధితులకు తాత్కాలిక ఆశ్రయం అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఏజాజుద్దీన్, భరోసా ఇన్చార్జి ఎస్ ఐ సుజాత, షీ టీం సభ్యులు వెంకట్ రెడ్డి, కాలేజ్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## విద్య, వైద్య రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**నియోజకవర్గ అభివృద్ధే నా ఏజెండా**

**స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 12 , ( జనం సాక్షి ) :**





రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని మాజీఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ పీహెచ్ సీ కి మంజూరైన 108 సర్వీస్ అంబులెన్స్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామీణప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిం చడమే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 681 మంది వైద్యులను నియమించిందని స్పష్టం చేశారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగుల కు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగై న వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డిని పలుమార్లు కలిసి వంద పడకల ఆసుప త్రిని మంజూరు చేసుకోవడం జరిగిందని తెలిపారు. అందుకు ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని 100 పడకల ఆసుపత్రికి కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరగా మంజూరు ఇచ్చినట్లు వెల్లడించారు. త్వరలో 45 కోట్లతో ఆసుపత్రి భవనాన్ని నిర్మించుకోబోతున్నామని తెలియజేశారు. నియోజక వర్గంలో మొత్తం 9 పీహెచ్ సీ లు ఉన్నాయని మరో 3 పీహెచ్ సీ లు చిల్పూరు, పెద్ద పెండ్యాల, కంచనపల్లికి రాబోతున్నాయని వెల్లడించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనేదిశగా 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను త్వరలో నిర్మించుకోబోతున్నామని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధే నా ఏజెండా అని ఎమ్మెల్యే తెలిపారు. ఒక్క ఏడాది పాలనలోనే నియోజ కవర్గ అభివృద్ధి పనులకు 750 కోట్ల జీవోలు తీసుకువచ్చానన్నారు. ఉమ్మడివరంగల్ జిల్లాలో ఏ నియోజకవర్గానికి ఇన్ని నిధులు రాలేదన్నారు. జనవరి నెలలో సీఎం చేతుల మీదగా ఈ అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేసుకోబోతున్నామని, భారీ బహిరంగసభఉంటుం దని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో నియోజక వర్గం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. వచ్చే నాలుగేళ్లలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో చిల్పూరు దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, వైద్య అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధు లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో 75 శాతం ఉత్తీర్ణత సాధించాలి

- మానసిక ఒత్తిడికి లోను కాకుండా టెలిమానస్
- ర్యాగింగ్ డ్రగ్స్ మీద అవగాహన కల్పించిన సర్కిల్ ఇన్స్పెక్టర్
- జూనియర్ కళాశాలల ప్రిన్స్ పాల్‌లతో కలెక్టర్ హనుమంతరావు సమీక్ష



**భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

ఇంటర్మీడియట్ లో 75 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ హనుమంత రావు ఆదేశించారు. గురువారం జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్, లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య అధికారి మాట్లడుతూ టేలీ మనస్ గురించి వివరించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ర్యాగింగ్, డ్రగ్స్ మీద అధ్యాపకులకు, ప్రిన్సిపాల్ కి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. యువత డ్రగ్స్ కు బానిస కాకుండా ఎలా అవగాహన కల్పించాలో కళాశాల ప్రిన్సిపల్ కు అవగాహన కల్పించారు. టెలి మానస్ ద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉండడానికి టెలిమానస్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి మంచి మార్కులు వచ్చే విధంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు కృషి చేయాలని తెలిపారు. మొదటి, రెండవ సంవత్సరంలో చదువుతున్న అన్ని కోర్సుల విద్యార్థులకు టెస్ట్ ల ను నిర్వహించాలని, వాటిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థుల ప్రతిభను పర్యవేక్షించాలని తెలిపారు. ఇంటర్ విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. కళాశాలల అధ్యాపకులతో సమావేశాలను నిర్వహించారు. ఇంటర్ చదివే విద్యార్థులకు ప్రిన్సిపల్ లకు అవగాహన కల్పించారు. హాస్టల్స్ చదివే పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్, జిల్లా ఇంటర్మీడియట్, నోడల్ అధికారి రమణి, బీ సీ సంక్షేమ అధికారి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా రైస్ మిల్లులకు వరి ధాన్యాన్ని తరలించాలి

- డిఎస్ఓ వెంకటేశ్వర్లు



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

రైతుల నుండి తేమ వచ్చిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని చింతకుంట్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వరి దాన్యం ఎంత మొత్తంలో వస్తుందని, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని రైతులతో కలిసి పరిశీలించారు. వరి ధాన్యాన్ని తీసుకుని తేమ శాతం ఏ విధంగా ఉందని ఆయన తనిఖీ చేశారు. ప్రస్తుతం ధాన్యాన్ని ఎంత వరకు కొనుగోలు చేశారని, ఇంకా ఎంత వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను వివరాలు అడిగి ఆయన తెలసుకున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. రైతులకు ప్రభుత్వ సెంటర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసి వేగవంతంగా రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆయన ఆదేశించారు. మండల పరిధిలోని సాయి శ్రీనివాస, సాయి లక్ష్మీ, సాయి నారాయణ పార్ బాయిల్డ్ రైస్ మిల్లులలో ధాన్యం నిలువలను తనిఖీ చేశారు. అనంతరం పార్ బాయిలు రైస్ మిల్లులలో ధాన్యం పరిశీలించి 2023-24 రబీ సీజన్ కు సంబంధించి కష్టం మిల్లింగ్ రైస్ ఎఫ్ సి ఐ కి ఎంత పంపించారో రికార్డులను పరిశీలించారు. వారివెంట జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ హరీష్, డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, సైదులు, సీఈఓ తిరుపతిరెడ్డి, ఏఈఓ సురేష్, సెంటర్ ఇంచార్జ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యవసాయ శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**టేకులపల్లి, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

విద్యార్థులు వ్యవసాయ శాస్త్రవేత్తలుగా ఎదగాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. టేకులపల్లి మండలంలో గల ఏకలవ్య గురుకుల పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. విద్యార్థులు చేస్తున్న మట్టి నమూనా పరీక్షలను ఆయన పరిశీలించారు. నేల లో ఉండే ఎన్పీకే, ఎంపీఓల స్థాయిలను ఎప్పటికప్పుడు మట్టి నమూనా పరీక్షల ద్వారా తెలుసుకొని అందుకు తగ్గట్లుగా రైతులు పంటలు సాగు చేసుకోవాలని, కానీ రైతుల్లో అవగాహన కొరవడిందన్నారు. విద్యార్థులు మట్టి నమూనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ బాబురావు, ఏడిఏ లాల్ చందు, తహసిల్దారు నాగ భవాని, ఎంపీడీవో రవీంద్రావు, మండల వ్యవసాయ అధికారిని అన్నపూర్ణ, ప్రిన్సిపల్ నిశాంత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

గ్రూప్-2 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15, 16వ తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోదాడ రీజినల్ పరిధిలో 19, సూర్యాపేట రీజినల్ లో 30 పరీక్ష కేంద్రాలలో మొత్తం 16857 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్లు, శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట్ తో తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 బీఎన్ ఎస్ఎస్ సెక్షన్ విధించనున్నట్లు తెలిపారు. జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 49 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 16857 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే టిజిపిఎస్సీ హెల్ప్ లైన్ నెంబర్స్ 040- 67445566, 040-222335566, కంట్రోల్ రూమ్ నెంబర్ 040-24746887,040-24746888లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన



**బూర్గంపహాడ్, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సోంపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి తాసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి గురువారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఉపాధి పథకంలో 20 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని వారు తెలిపారు. గ్రామంలో దగ్గరలో ప్రభుత్వ భూమి లేకపోవడంతో ఇంతవరకు భవన నిర్మాణం చేపట్టకుండా నిలిచిపోయిందని తెలిపారు. 2018 సంవత్సరంలో సోంపల్లి పాఠశాలకు దగ్గరలో ఉన్న స్థలాన్ని గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు విరాళాల ద్వారా సేకరించిన నగదుతో 23 కుంటల భూమిని కొనుగోలు చేసిన విషయం గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చారని, ఈ భూమిలో కొంత స్థలాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం భవన నిర్మాణానికి ఇవ్వడానికి గ్రామస్తులు ముందుకు వచ్చారని తెలిపారు. ఈ స్థలానికి రోడ్డు మార్గం లేకపోవడంతో నడిపింటి వెంకటేశ్వర్లు, గోనె జయమ్మను సంప్రదించి ఇరువురు వారి సొంత స్థలాల నుండి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రావడంతో వారిని అభినందించారు. అనంతరం త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలలో భాగంగా సోంపల్లి పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్ ను పరిశీలించారు. అదేవిధంగా గతంలో నిర్వహించిన ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు దరఖాస్తు చేసుకున్న ఇండ్లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహారావు గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, బోరెం సంపత్ కుమార్, పండగ రాములు, ధనుగూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనములు సద్వినియోగం చేసుకోవాలి



- ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ ఇలాత్రిపాటీ

**కనగల్లు.. డిసెంబర్ 12 (జనంసాక్షి)**

ప్రాథమికఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం కేటాయించిన 108 వాహనము ను ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటిసూచించారు. ఆరోగ్య కేంద్రానికి గతంలో ఉన్న అంబులెన్స్ స్థానంలో మెరుగైన సౌకర్యాలతో నూతన అంబులెన్స్ ను మండలానికి కేటాయించింది. గురువారం కలెక్టర్ అంబులెన్స్ జెండా ఊపి ప్రారంభించారు అనంతరం సబ్ సెంటర్ల వారిగా మల్టీ లేబర్ హెల్త్ ప్రొవైడ్లలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ త్రిపాటి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు చొరువ చూపాలన్నారు అధునాతన 108 అంబులెన్స్ వాహనంలో మానిటరింగ్ వ్యవస్థతో పాటు పాయిజన్ కేసులు ఇతర ప్రమాదకర కేసులకు అంబులెన్స్ లోనే మెరుగైన చికిత్స అందించే విధంగా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఆరోగ్య ఉప కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పెంచి మెరుగైన సేవలు రోగులకు అందించాలని కోరారు ప్రభుత్వ ఆసుపత్రిలోకి పేదలు మాత్రమే వస్తారని వారికి వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేయవద్దని చెప్పారు. రోజువారీగా ఎంతమంది ఒపీలు నమోదు అవుతున్నాయని వారి జబ్బులకు అందిస్తున్న మందుల వివరాలను వైద్య సిబ్బంది నీ అడిగి తెలుసుకున్నారు. పక్కనే నూతనంగా నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్ర భవనమును పరిశీలించి అన్ని హంగులతో భవనం పూర్తి అయినందున ప్రారంభోత్సవానికి కావలసిన ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో పుట్ల శ్రీనివాస్ డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు తాసిల్దార్ పద్మ మండల వైద్య అధికారి రామకృష్ణ ఆర్ ఐ యాదగిరి వైద్య సిబ్బంది ఉన్నారు.

## 16న జిల్లాస్థాయి సీఎం కప్ ఎంపిక



**భద్రాచలం, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగనున్న సీఎం కప్ 2024 లో భాగంగా జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు నిర్వహిస్తున్నట్లు భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, పవర్ లిఫ్టింగ్ లో పాల్గొనే క్రీడాకారులు, తమ ఆధార్ కార్డ్ తీసుకొని 16ఉదయం 8:30 గంటలకు సిటీ స్టైల్ జిమ్ అంబేద్కర్ సెంటర్, భద్రాచలం లో రిపోర్ట్ చేయాలని సూచించారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, జూనియర్ బాయ్స్ అండ్ జూనియర్ గర్ల్స్ వయస్సు 23 ఏళ్ల లోపు వారై ఉండాలని సూచించారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులను ఈనెల 27 నుంచి జనవరి 2 వరకు జరిగే స్టేట్ కాంపిటీషన్ కు అర్హత సాధిస్తారని తెలిపారు. పోటీలలో పాల్గొనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తామని, అర్హత కలిగిన ప్రతి క్రీడాకారుడికి ప్రవేశం ఉచితం అని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

## సీఎం కప్ 2024 విజేతలకు బహుమతులు ప్రదానం



**దేవరకొండ, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని, విద్యార్థుల జీవితాలలో క్రీడలు కూడా ముఖ్యమని దేవరకొండ మునిసిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఎంపీడీవో డానియల్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గత మూడు రోజుల నుండి జరిగే పట్టణ, మండల స్థాయి సీఎం కప్ 2024 ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీడీవో డానియల్, ఎంఈఓ మాతృ నాయక్ , సీఐ నరసింహులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కబడ్డీ,వాలీబాల్, కోకో ఆటలలో గెలుపొందిన 12 టీంలలో బాల,బాలికలు ఎంతో ఉత్సాహంతో క్రీడలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో వచ్చిన ముఖ్య అతిథులు విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని సానుకూల దృక్పథంతో స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఎస్ ఐ కోటేష్,మున్సిపల్ ఏఈ రాజు,శనిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, మేనేజర్ రాకేష్,ఉపాధ్యాయులు ఆభిద్ అలీ, పండరినాద్,పలు పాఠశాలల పిడిలు,పిఈటీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

- కలెక్టర్ హనుమంత రావు



**భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వే ప్రక్రియను గురువారం జిల్లాలో యాదగిరిగుట్ట మండలం మాసాపేట గ్రామం, యాదగిరిగుట్ట లోని మున్సిపాలిటీ లో ని ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలించిన కలెక్టర్ హనుమంత రావు సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని కలెక్టర్ పర్యవేక్షించారు. అలాగే కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా.. అని తదితర అంశాలను పరిశీలిస్తూ, యాప్ లో వివరాలు నమోదు చేయించారు. రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంత మంది వివరాలను సేకరించారు? అని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా వివరాలను సేకరించి, ఆన్లైన్ లో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీ పరిధిలో వార్డు అధికారిని, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి

**భద్రాచలం, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ఎయిడెడ్ పాఠశాలల్లో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు డబ్ల్యూ డబ్ల్యూ డ. తెలంగాణ ఈపాస్. సిజిజి.గోవ్. ఇన్ అనే వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ చేసుకోవాలని ఐటీడీఏ పి ఓ బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు."న్యూ-స్కీం డేస్-స్కాలర్స్"ద్వారా 05 నుండి 08 వరకు చదువుతున్న బాలురకు రూ.1000/-, బాలికలకు రూ.1500/-ఏడాదికి మంజూరు అవుతాయని, మరియు"రాజీవ్ విద్యా దీవెన స్కీం"ద్వారా 9 %ఽ% 10 తరగతులు చదువుతున్న డేస్-స్కాలర్స్ కు రూ.2,250/లు, హాస్టలర్స్ కు రూ.4,500/-సంవత్సరానికిమంజూరు అవుతాయని పిఓ పేర్కొన్నారు. కావున విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువపత్రములు, బ్యాంకు పాస్ పుస్తకములతో పైన తెలిపిన వెబ్సైట్ ద్వారా ఈ స్కీం నందు ఈనెల 31వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన కోరారు.

## విజ్ఞాన సదస్సును జయప్రదం చేయండి

- సేంద్రియ వ్యవసాయ రైతులను పుడమిపుత్ర అవార్డులతో సత్కారం



**భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

గాంధీ విజ్ఞాన సదస్సు ను విజయవంతం చేయాలని, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. డిసెంబర్ 22 యాదగిరిగుట్టలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన, కార్యక్రమాన్ని ప్రత్యేక ఉంది అన్నారు. సదస్సు సందర్భంగా ఒక ఫీట్ పొడవు కలిగిన 500.మహాత్మా గాంధీ విగ్రహాలు ప్రదర్శించనున్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదు కాబోతుందని, ఈ మహత్కార్యంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మెరుగు మధు, జిల్లా అధ్యక్షులు మాటూరి అశోక్ లు మాట్లాడుతూ సదస్సులో 10 రాష్ట్రాల నుండి 115 మంది సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులను పుడమి పుత్ర అవార్డులతో సత్కరించ నున్నట్లు వివరించారు. సదస్సులో భాగంగా రైతుల ఉత్పత్తులు గ్రామ నిర్మాతల ఉత్పత్తుల ప్రదర్శన వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ కౌన్సిలర్లు పోత్నక్ ప్రమోద్ కుమార్, వెంకన్న, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తాడూరు నరసింహ, తాడూరి సాయికుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, గ్యాస్ చిన్న, మచ్చ నరసింహ గౌడ్,జి జి ఎఫ్ జిల్లా నాయకురాలు పోత%శీ%శెట్టి మంజుల, కొత్త బాలరాజు, పులి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇక సేమ్‌డే సెటిల్మెంట్.. ఎప్పటి నుంచంటే?

స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేస్తున్న వారికి అదిరే శుభవార్త అందించింది రెగ్యులేటరీ సంస్థ సెబీ. షేర్ల క్రయవిక్రయాలకు సంబంధించి అదే రోజున సెటిల్మెంట్ చేయనున్నట్లు తెలిపింది. ఈ సదుపాయం అందుబాటులోకి ఎప్పటి లోపు తీసుకొస్తామనే విషయంపై సెబీ ఛైర్‌పర్సన్ తాజాగా వెల్లడించారు. ఆ వివరాలు తెలుసుకుందాం.



ఒకప్పుడు స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేయడం ఎంతో క్లిష్టమైన ప్రక్రియగా ఉండేది. కానీ, ఇప్పుడు చాలా సులభంగా మారిపోయింది. దీంతో లక్షల మంది నిత్యం ట్రేడింగ్ చేస్తున్నారు. స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల సౌలభ్యం కోసం స్టాక్ మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) కొత్త కొత్త సౌకర్యాలను అమలుతోకి తీసుకొస్తోంది. ఇన్వెస్టర్ల రక్షణతో పాటు వారికి మెరుగైన సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అనేక కీలక మార్పులు చేపడుతోంది. షేర్ల కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన సెటిల్మెంట్ సమయాన్ని మరింత తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. లావాదేవీలు జరిగిన రోజునే సెటిల్మెంట్ పూర్తయ్యే సమయం దగ్గరలోనే ఉందని పేర్కొంది. షేర్లు కొనుగోలు చేసే వారికి ఇది శుభవార్త అని చెప్పవచ్చు.

మార్చి 2025 నాటికి దేశీయ స్టాక్ మార్కెట్లలో నిర్వహించే ట్రేడ్‌లను అదే రోజు సెటిల్‌మెంట్ పూర్తి చేసేందుకు రోడ్‌మ్యాప్‌ను రూపొందించినట్లు సెబీ చీఫ్ మాధబీ పూరీ బచ్ వెల్లడించారు. శనివారం జరిగిన సెబీ బోర్డు సమావేశం తర్వాత ముంబైలో విలేకరులతో మాట్లాడారు మాధబీ పూరీ బచ్. ట్రేడింగ్ జరిగిన రోజునే సెటిల్మెంట్ పూర్తి చేసేందుకు మార్కెట్ మౌలిక సదుపాయాలు, బ్రోకరేజీలకు అధునాత సాంకేతికత అవసరమని అభిప్రాయపడ్డారు. దీని తర్వాత సెబీ తక్షణ సెటిల్మెంట్ వైపు అడుగులు వేస్తుందని చెప్పారు. ' స్టాక్ మార్కెట్లలో ఉన్న వారు ప్రస్తుతం ప్రారంభించాలని.. ఆ తర్వాత తక్షణ సెటిల్మెంట్ వైపు వెళ్లాలని సూచిస్తున్నారు. అయితే తక్షణ సెటిల్మెంట్ అందుబాటులోకి రావటానికి మరో ఏడాది సమయం పడుతుంది. 2026లో పెట్టుబడిదారులు మరింత వేగవంతమైన సెటిల్మెంట్ వ్యవస్థను చూస్తారు.' అని పేర్కొన్నారు సెబీ చీఫ్ మాధబీ పూరీ బచ్. ఈ ఏడాది జనవరి నుంచే ఇండియన్ స్టాక్ మార్కెట్లలో సెటిల్మెంట్ పద్ధతి కి మారింది. అంటే ట్రేడింగ్ జరిగిన మరుసటి రోజునే ట్రాన్సాక్షన్ల సెటిల్మెంట్ పూర్తవుతుంది. సేమ్ డే ఈక్విటీ మార్కెట్ ట్రేడ్‌ల సెటిల్‌మెంట్‌ను అనుమతించే మార్కెట్ రెగ్యులేటర్ ప్రణాళిక ఆఫ్‌షోర్ పెట్టుబడిదారుల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంటోందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీంతో ట్రేడింగ్ ఖర్చు పెరుగుతోంది. ఎందుకంటే అదే రోజులో లావాదేవీలు జరిపి, వ్యాపారాన్ని సెటిల్ చేయడానికి ఒక విదేశీ పెట్టుబడిదారుడు ట్రేడ్‌కు ఒక రోజు ముందర నిధులను భారతీయ రూపాయిలలోకి మార్చవలసి ఉంటుంది.



# టాటాల కంపెనీ షేరు..

దేశంలో టాటా గ్రూప్ కంపెనీలపై ఇన్వెస్టర్లకు ఎంతో నమ్మకం ఉంటుంది. అలాంటి గ్రూప్ నుంచి వచ్చిన ఓ కంపెనీ స్టాక్ మదుపరులకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ ఇచ్చింది. రూ.10 వేలను ఏకంగా రూ.1.40 లక్షలు చేసింది. మరి ఆ స్టాక్ వివరాలేంటో తెలుసుకుందాం. దేశీయ స్టాక్ మార్కెట్లలో టాటా గ్రూప్ కంపెనీ షేర్లకు మంచి డిమాండ్ ఉంటుంది. కచ్చితమైన రిటర్న్స్ అందిస్తాయమని ఇన్వెస్టర్లు నమ్ముతుంటారు. అలాంటి టాటా గ్రూప్‌నకు చెందిన టైటాన్ తమ ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ ఇచ్చింది. ఇటీవలే ఈ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఏకంగా రూ. 3 లక్షల కోట్ల మార్క్‌ను దాటింది. గత 10 ఏళ్ల కాలంలో చూసుకుంటే ఈ కంపెనీ స్టాక్ భారీగా పెరిగింది. ఆ వివరాలేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం. టాటా గ్రూప్ కంపెనీ టైటాన్ షేర్లు గత 10 ఏళ్ల కాలంలో ఏకంగా 1400 శాతం మేర పెరిగాయి. ఒక పెట్టుబడిదారు ఇందులో 10 ఏళ్ల క్రితం రూ. 10 వేలు పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లియితే.. ఇప్పుడు వాటి విలువ రూ. 1. 40 లక్షలు అవుతుంది. అదే దశాబ్దం క్రితం రూ.1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే రూ. 14 లక్షలు లాభం వస్తుంది. అలాగే గత 5 ఏళ్ల కాలంలో చూసుకుంటే ఈ కంపెనీ షేర్లు కొన్న వారి సంపదను మూడు రెట్లకుపైగా పెంచింది. అయితే గత ఏడాది కాలంలో కాస్త తగ్గినప్పటికీ 30 శాతం రిటర్న్స్ ఇచ్చింది. అయినప్పటికీ నిఫ్టీ బెంచ్‌మార్క్ వృద్ధి 7 శాతాన్ని దాటింది.

టైటాన్ అనేది వివిధ ఉత్పత్తులను అందించే కన్స్యూమర్స్ గూడ్స్ కంపెనీ. భారత్‌లో ఈ కంపెనీ ప్రధానంగా గడియారాలు, జువెలరీ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. ఎక్కువ మందికి టైటాన్ అంటే వాచ్‌లు గుర్తొస్తుంటాయి. గడియారాలు, నగలతో పాటు ఐకేర్ సెగ్మెంట్స్‌లో సేవలందిస్తోంది. ఈ కంపెనీ ఈపీఎస్ ట్రేయిలింగ్ 12 మంత్ టీటీఎంపై 38 శాతంగా ఉంది. ప్రస్తుతం ఈ కంపెనీ పీఈ వాల్యూ 88. 6 వద్ద కొనసాగుతోంది. ప్రస్తుతం కంపెనీలో ఉన్న షేర్ హోల్డర్ల ప్యాటర్న్ ప్రకారం.. 52. 9 శాతం ప్రమోటర్ల చేతిలో ఉంది. మిగిలిన 42. 1 శాతం పబ్లిక్ షేర్ హోల్డర్ల వద్ద ఉంది. మళ్లీ పబ్లిక్ షేర్ హోల్డర్లలో మ్యూచువల్ ఫండ్స్ 5.28 శాతం వాటా కలిగి ఉండగా.. విదేశీ పెట్టుబడి దారులు 18. 2 శాతం కలిగి ఉన్నారు. సెప్టెంబర్ 30, 2023 తో ముగిసిన రెండో త్రైమాసికంలో ఈ కంపెనీ నెట్ ప్రాఫిట్ 10 శాతం మేర పెరిగి రూ. 940 కోట్లుగా నమోదు చేసింది.

# ఈ బ్యాంక్‌లో వడ్డీ రేట్లు పెంపు.. ఎక్కువ లాభం!



మీరు బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకుంటున్నారా? అయితే మీకో గుడ్‌న్యూస్. ప్రముఖ బ్యాంక్ వివిధ టెన్యూర్లపై ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లు పెంచింది. అలాగే గరిష్ఠంగా 8 శాతం మేర వడ్డీ ఇస్తోంది. ఈ క్రమంలో ఎందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ లాభమో తెలుసుకుందాం. బ్యాంకులో డబ్బులు దాచుకుని అధిక వడ్డీ రేట్లు పొందాలను భావిస్తున్న వారికి ఇదే మంచి తరుణం. దేశీయ దిగ్గజ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన ఆర్‌బీఎల్ బ్యాంకు తమ కస్టమర్లకు శుభవార్త అందించింది. రూ. 2 కోట్ల లోపు ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంచింది. పెంచిన వడ్డీ రేట్లు నవంబర్ 24, 2023 నుంచి అమలులోకి వచ్చినట్లు ప్రకటించింది. ఎంపిక చేసిన టెన్యూర్ డిపాజిట్లపై 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ పెంచుతున్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఆర్‌బీఎస్ బ్యాంకులో 7 రోజుల నుంచి 10 ఏళ్ల టెన్యూర్ గల డిపాజిట్లపై 3.5 శాతం నుంచి 8.00 శాతం వరకు వడ్డీ అందిస్తోంది. అందులో.. 546 రోజుల నుంచి 24 నెలల లోపు డిపాజిట్లకు గరిష్ఠంగా 8.00 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 8.50 శాతం వడ్డీ అందిస్తోంది. ఆర్‌బీఎల్ బ్యాంకు లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు 7 రోజుల నుంచి 14 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై జనరల్ కస్టమర్లకు 3.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. 15 రోజుల నుంచి 45 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 4.00 శాతం వడ్డీ ఇస్తోంది. 46 రోజుల నుంచి 90 రోజుల టెన్యూర్ కలిగిన డిపాజిట్లపై 4.50 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.




# ఫైనాన్స్‌లో కారు కొంటున్నారా?




మీరు బ్యాంకు లోన్ తీసుకుని లేదా ఇతర ప్రైవేట్ ఫైనాన్స్‌లో కొత్త కారు కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? అయితే, మీకో హెచ్చరిక. కారు కొనేటప్పుడు బాగానే ఉన్నా తర్వాత అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. కారు ఆన్-రోడ్ ధర ఆధారంగా బడ్జెట్ రూపొందించుకోవాలని నిపుణుల సలహా. అందుకు 20/4/10 రూల్ పాటించాలంటున్నారు. ఈ రూల్ గురించి ఇప్పుడే తెలుసుకుందాం. ప్రస్తుతం రోజుల్లో ప్రతి ఒక్కరు సొంత కారు ఉండాలని కలలుగంటున్నారు. ఒకప్పుడు కారు అంటే లగ్జరీగా భావించేవారు. కానీ ఇప్పుడు అది ఒక అవసరంగా మారిపోయింది. దీంతో తమకంటూ ఓ చిన్న కారైన ఉండాలని భావిస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. కారు కొనుగోలు అంత సులభమేమీ కాదని చెప్పవచ్చు. కానీ, బ్యాంకులు, ఇతర ఫైనాన్షియల్ సంస్థలు వాహన రుణాలు అందిస్తున్నాయి. తక్కువ వడ్డీకే లోన్ లభిస్తున్న కారణంతో చాలా మంది ఎలాంటి ఆలోచన లేకుండా కారును ఇంటికి తెచ్చుకుంటున్నారు. సరైన ఆర్థిక ప్రణాళిక లేకుండా ఇలా చేయడం ద్వారా ముందు ముందు ఇబ్బందులు పడాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కారు, ఈఎంఐలు కట్టలేక బ్యాంక్ వేలం వేసే పరిస్థితులు వస్తాయని చెబుతున్నారు. కారు కొనేముందు మన బడ్జెట్ ను దృష్టిలో పెట్టుకుని కొనుగోలు చేయడం మంచిది. కారు అనేది డిప్రిసియేషన్ ఎసెట్. కాలగడుస్తున్న కొద్దీ దాని విలువ తగ్గిపోతుంది. అందువల్ల భారం కాదు, ఖర్చును భరించగంల అనుకున్నప్పుడే కారు కొనాలి. అందుకు 20/4/10 రూల్ పాటించాలని సూచిస్తున్నారు.

బ్యాంకులో లోన్ తీసుకుని కారు కొనుగోలు చేసే వారు బడ్జెట్‌ను నిర్ణయించేందుకు కొన్ని రూల్స్ సహాయాపడతాయి. అందులో ముఖ్యమైనది 20/4/10 థంబ్ రూల్. ఈ నియమం ప్రకారం.. కారు ఆన్ రోడ్ ధరలో 20 శాతం డౌన్‌పేమెంట్‌గా మీ పొదుపు నుంచి చెల్లించగలగాలి. రుణం మొత్తం టెన్యూర్ గరిష్ఠంగా 4 ఏళ్లలోపు ఉండాలి. తిరిగి చెల్లింపుల కోసం ఎంచుకునే ఈఎంఐ మీ నెలవారీ ఆదాయంలో 10 శాతానికి మించకూడదు. ఈ విధంగా మీరు మీ బడ్జెట్‌ను నిర్ణయించుకున్నట్లయితే ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉండదని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

ఉదాహరణకు.. మీ శాలరీ నెలకు రూ.1 లక్ష అనుకుందాం. అంటే వార్షిక ఆదాయం రూ.12 లక్షలు అవుతుంది. మీరు కొత్త కారు కోనుగోలు చేయాలనుకున్నప్పుడు ఓ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి.




## తిరుపతిలో భారీ వర్షం

**తిరుమల, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

తిరుపతిలో గురువారం భారీ వర్షం కురిసింది. వర్షం కురవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. చలి తీవ్రత కూడా పెరిగింది. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్లపై వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు హితవు చెప్పారు. కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో సిబ్బంది అప్రమత్తం అయ్యారు. పాప వినాశనం, శ్రీవారి పదాలకు వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసివేశారు. గో గర్భం, పాప వినాశం పూర్తిగా నిండిపోయి బయటకు నీరు ఔట్ ఫ్లో అవుతున్నది. భారీగా కురిసిన వర్షం వల్ల తిరుపతి వీధులు జలమయం అయ్యాయి. గొల్లవానిగుంట, లక్ష్మీపురం కూడలి తదితర లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ప్రవహిస్తున్నది. వెస్ట్ చర్చి చౌరస్తాలోని రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతం వర్షపు నీటితో నిండిపోవడంతో అధికారులు వాహనాలను దారి మళ్లించారు.

## వైసీపీని వీడిన మాజీ మంత్రి

**అమరావతి, డిసెంబర్ 12 (జనంసాక్షి) :**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాల్కెన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. కీలక నేతలు పార్టీని వీడుతున్నారు. ఆ క్రమంలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడిరచారు. తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్, పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త విజయసాయిరెడ్డికి పంపానన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని వైఎస్ జగన్‌కు అవంతి శ్రీనివాస్ సూచించారు. ఐదేండ్లు పాలించాలని కూటమికి రాష్ట్ర ప్రజలు తీర్పు చెబితే కనీసం ఐదు నెలలు కూడా టైం ఇవ్వకుండా ధర్నాలు అంటే ఎలా అని ప్రశ్నించారు. పార్టీ అంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. గత ఐదేండ్లు పార్టీ కార్యకర్తలు నలిగిపోయారన్నారు.

## యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయం



**అమరావతి,డిసెంబర్ 12 (జనంసాక్షి) :**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కలెక్టర్ల సమావేశం జరిగింది. ఇందులో భాగంగా పరిశ్రమల శాఖపై ఆ శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఎంతమంది యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించా రన్నది ముఖ్యమని వ్యాఖ్యానించారు. 175 నియోజకవర్గా ల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాల్సి ఉందని వెల్లడిరచారు. భూసేకరణ సమయంలో స్థానిక రైతులను కూడా భాగస్వాములను చేయాలని సీఎం ఆదేశించారు. ఆర్సెలార్ మిట్టల్ పరిశ్రమ, రామాయపట్నం వద్ద బీపీసీఎల్ రిఫైనరీ ఇలా వేర్వేరు పరిశ్రమలకు భూమి అవసరమని పేర్కొన్నారు. అమరావతి తరహాలోనే రైతులను పరిశ్రమలకు భూములిచ్చే అంశంలో భాగస్వాములను చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. వివిధ రంగాల్లో ఎంఎస్‌ఎంఈలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. ఎంఎస్‌ఎంఈలను ఎన్యూమరేషన్ చేయించే పని త్వరితగతిన పూర్తి కావాలని సూచించారు. ఒక పరిశ్రమ తయారు చేసిన ఉత్పత్తి మరో పరిశ్రమకు ముడి సరుకు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై కేబినెట్ సబ్ కమిటీ కూడా వేశారని మంత్రి లోకేష్ అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలోనూ చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ప్రతీ పెట్టుబడి విషయంలోనూ కలెక్టర్లు జాగ్రత్తగా డీల్ చేయాలన్నారు. ఆర్సెలార్ మిట్టల్‌కు ఎన్ఎండీసీ ముడి ఇనుము ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని.. పైప్ లైన్ ద్వారా ముడి ఇనుము ఖనిజం వచ్చేలా చేయాలని కోరుతున్నారని లోకేష్ తెలిపారు.ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం ఉక్కుమంత్రికి, ఎన్ఎండీసీకి స్వయంగా నేనే ఫోన్ చేసి ఫాలోఅప్ చేస్తున్నాని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. కలెక్టర్లు కూడా పెట్టుబడుల విషయంలో ఇదే తరహాలో సీరియస్‌గా ఫాలోఅప్ చేయాలని సూచించారు. "నేను మంత్రిని, కలెక్టర్‌ను అంతా నా దగ్గరకే రావాలన్న ఆలోచన వదిలేయాలి" అని సీఎం సూచించారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టిన ఇబ్బందుల కారణంగా ఏపీకి మళ్లీ రాబోమని వెళ్లిపోయారని దాన్ని సరిదిద్దేందుకు నానా తంటాలు పడుతున్నామని సీఎం వ్యాఖ్యానించారు. ప్రాజెక్టు ఆలస్యమైతే వారికి వయబిలిటీ విషయంలో ఇబ్బందులు వస్తాయని ఆ కారణంగా ఇతర రాష్ట్రాలవైపు వారు చూసే అవకాశం ఉందన్నారు. అందుకే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై పదేపదే చెబుతున్నట్టు వెల్లడిరచారు. పర్యాటకం కూడా ఉపాధి కల్పనలో కీలకమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## ఓటర్లను ఆకర్షించేందుకు ఆప్‌ఆద్మీపార్టీ హామీల వర్షం

**ఎన్నికల్లో గెలిస్తే ప్రతి మహిళకు రూ.2,100**

**న్యూఢల్లీ,డిసెంబర్ 12 (జనంసాక్షి) :**

ఢల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడు పెంచింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు అనేక హామీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే ఆటో డ్రైవర్లకు ఐదు కీలక హామీలు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మహిళలకు ఆమ్ ఆద్మీ పార్టీ గుడ్ న్యూస్ చెప్పింది. వచ్చే ఎన్నికల్లో ఆప్‌ను గెలిపిస్తే 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకూ నెలకు రూ.2,100 అందజేస్తామని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. గురువారం సీఎం అతిశీతో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేజ్రీవాల్ మాట్లాడుతూ.. 'ప్రతి మహిళకు రూ.1,000 ఇస్తామని గతంలో హామీ ఇచ్చాము. అయితే, కొంతమంది మహిళలు నా వద్దకు వచ్చి ద్రవ్యోల్బణం కారణంగా రూ.1,000 సరిపోవడం లేదని చెప్పారు. అందుకే వారి అభ్యర్థన మేరకు 18 ఏళ్లు పైబడిన మహిళలందరికీ నెలకు రూ.2,100 ఇస్తాం' అని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలోకే ఈ మొత్తాన్ని జమ చేయనున్నట్లు వెల్లడిరచారు.

## రాజమండ్రి నుంచి ఢిల్లీకి విమానసర్వీసులు


**అమరావతి,డిసెంబర్ 12 (జనంసాక్షి)**

: ఏపీలోని రాజమండ్రి నుంచి నేరుగా ఢిల్లీ, ముంబాయి విమాన సర్వీస్ గురువారం నుంచి ప్రారంభమయ్యింది. ఢిల్లీ నుంచి రాజమండ్రి మధురపూడి ఎయిర్‌పోర్టుకు మొదటిసారిగా వచ్చిన ఇండిగో ఎయిర్ బస్‌లో కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, పార్లమెంట్ సభ్యురాలు పురందేశ్వరి రాజమండ్రికి వచ్చారు.ఈ సందర్భంగా విమానానికి వాటర్ కెనాన్లతో సిబ్బందితో స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఇంతకుముందు ఢిల్లీకి, విదేశాలకు వెళ్లాలంటే విజయవాడ, విశాఖ, హైదరాబాద్‌కు వెళ్లాల్సివచ్చేదని అన్నారు. ఇకపై ముంబాయి, ఢిల్లీకి వెళ్లి అక్కడి నుంచి విదేశాలకు వెళ్లవచ్చని తెలిపారు. కాకినాడు ఎయిర్‌పోర్టు విషయంలో ల్యాండ్‌తో సహా ఫిజిబిల్టిని పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ తిరుపతి, షిర్డీ, జైపూర్, గుజరాత్ రాష్ట్రాలకు, ప్రధాన నగరాలకు బిజినెస్ కనెక్టివిటీని పెంచడానికి అవకాశముందని అన్నారు. 2027లో రాజమండ్రి పుష్కరాలకు కూడా విమానశ్రయాలు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు.



## టెక్నిక్ కోసం బెగ్గర్ మర్డర్

**అమరావతి, డిసెంబర్ 12 (జనంసాక్షి) :** తాను బెదిరించి లొంగదీసుకున్న మహిళతో ఆమె భర్తను హత్య చేయించేందుకు ఓ వైసీపీ నేత అమాయకుడ్కెన ఓ బిక్షగాడిని హత్య చేశాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెంకు చెందిన ఆ పార్టీ నేత దేవరకొండ నాగేశ్వరరావు అలియాస్ ఓంకార్ సాగించిన అకృత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇతని ఆరాచకాలపై బాధిత కుటుంబం ఈ నెల 2న గుంటూరు జిల్లా ఎస్పీని ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బాధితులు ఫిర్యాదుతో నగరంపాలెం పోలీస్ స్టేషన్లో ఓ కేసు, మహిళా పోలీస్ స్టేషన్లో మరో కేసు నమోదు చేశారు. ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించిన తర్వాత కేసుల్కెతే నమోదు చేశారు గానీ ఇంతవరకు నిందితుడిని



అదుపులోకి తీసుకోలేదు. ఇప్పటికీ కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బాధిత కుటుంబం నిర్వహించే దుకాణం వద్ద, ఇంటి సమీపంలో రెకీ నిర్వహిస్తుండటంతో ఆ కుటుంబం హడలిపోతోంది. వైసీపీ నేత నాగేశ్వరరావు ఓ బంగారు షాపులో పనిచేసే వ్యక్తి వద్ద నుంచి సైనెడ్ తెప్పించి బిక్షగాడికి నీటిలో కలిపి తాగించాడు. దీంతో అతను చనిపోయాడు. ఈ మొత్తం వ్యవహారాన్ని తన సెల్ ఫోన్లో వీడియో తీసి ఆమెకు చూపించాడు. ఇదే విధంగా ఆమె భర్తను చంపాలని ఆమెను బెదిరించాడు. దీంతో భయపడిన మహిళ తన భర్తకు ఆహారంలో సైనెడ్ కలిపింది. అయితే ఆ ఆహారం నోట్లో పెట్టుకోగానే వికారంగా ఉండటంతో భర్త దానిని ఊసేశాడు. దీంతో ఏమాత్రం అనుమానం రాకుండా ఆమె వెంటనే ఆహార పదార్థాలను బయట పడేసింది. ఈ ప్రయత్నం విఫలం కావడంతో ఆ తర్వాత విజయవాడలో కుక్కలు పట్టుకునే వారి వద్ద నుంచి తీసుకొచ్చిన ఇంజక్షన్ ఆమెకు ఇచ్చి భర్త నిద్రపోయే సమయంలో చేయాలంటూ బెదిరించాడు. కానీ ఆమె ఇంజక్షన్ చేయలేకపోయింది. భర్తతో ద్విచక్ర వాహనంపై వచ్చే సమయంలో నీ చేతిలో ఉన్న సంచి కింద పడేసుకుంటే దానికోసం బండి ఆపుతాడని, ఆ సమయంలో తాము వచ్చి అతనికి ఇంజక్షన్ గుచ్చి వెళ్తామని చెప్పాడు. ఆ విధంగా చేయాలని నాగేశ్వరావు ఒత్తిడి తెచ్చినా బాధిత మహిళ అంగీకరించలేదు. దీంతో హత్య చేయడానికి నాగేశ్వరావు తన అనుచరులతో స్వయంగా రంగంలోకి దిగాడు.

# గ్రూప్ 2 పరీక్షలను సమస్యలు లేకుండా నిర్వహించాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 (జనం సాక్షి)**

ఈ నెల 15,16 తేదీల్లో జరుగనున్న గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిపార్ మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, రూట్ అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంతవరకు జరిగిన గ్రూప్స్ పరీక్షలను విజయవంతం చేయడం జరిగాయని, ప్రస్తుతం జరుగనున్న గ్రూప్ 2 పరీక్షలను కూడా జాగ్రత్తగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థులను వేగవంతంగా నిశితంగా పరిశీలన చేసి పరీక్ష హాలులోకి పంపించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణకు కేటాయించిన సిబ్బందిని వారి విధులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. శిక్షణ సమయంలో తెలిపిన వివరాలను క్షుణ్ణంగా తెలుసుకొని విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్.సి. ఓ. డాక్టర్ విజయ్ కుమార్, అడిషనల్ ఆర్.సి.ఒ. శంకర్, పాల్గొన్నారు.

# మొబైల్ యాప్ ఆన్ లైన్ ఇళ్ల సర్వే విధానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**మొబైల్ యాప్ ఆన్ లైన్ ఇళ్ల సర్వే విధానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్. తప్పిదాలకు తావులేకుండా వివరాలు సేకరించాలి.**

**ఆర్మూర్,డిసెంబర్ 12 (జనం సాక్షి):**



ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు.ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి, పెర్కిట్ లలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ,మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు. ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తుచ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, తహశీల్దార్ గజానంద్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

**ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు కాకుండా చూడాలి**

**14న సంక్షేమ గృహాలు, పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో , డిసెంబర్ 12( జనంసాక్షి):**



విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధనలు జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్ని మండలాల ఎంఈఓ లు, వసతి గృహాల వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులతో అన్నారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో గురువారం అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణతో కలిసి అన్ని మండలాల ఎంఈఓలు, వసతి గృహాల వార్డెన్ లు, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40 శాతం డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఈ నెల 14న జిల్లాలోని (80) విద్యాసంస్థల్లో పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.అలాగే అదే రోజు రోజు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ముఖ్య అతిథిచే పాఠశాలల పర్యవేక్షణ, 12 నుంచి 12:30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు/విద్యార్థులతో ముఖాముఖి ఉంటుందని, 12:30 నుంచి 1 వరకు డైట్ ప్లాన్ బ్యానర్, హ్యాండ్ బుక్ ఆవిష్కరణ, ముఖ్య అతిథి స్పీచ్ అనంతరం 1 కి మధ్యాహ్న భోజనం ఉంటుందని తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లను సమన్వయంతో పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముఖ్య అతిథి స్పీచ్, బ్యానర్, హ్యాండ్ బుక్, తదితరాల పట్ల చర్యలు చేపట్టాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, కార్యక్రమాన్ని సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తారని, ఇందుకు అనుగుణంగా ప్రజాప్రతినిధులకు, విద్యార్థినీవిద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలన్నారు.పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా విద్యాసంస్థలను పరిశుభ్రంగా ఉంచాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, నాణ్యమైన పదార్థాలతో శు చిరుచికరమైన ఆహారాన్ని సిద్ధం చేయాలని సూచించారు. సోమవారం నుంచి జిల్లాలో గల మొత్తం రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో కంప్లయింట్ బాక్స్ లను ఏర్పాటు చేయాలని, పాఠశాలలు, వసతి గృహాల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు

ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ నీలిమ, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్మల నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, బీసీ, సంక్షేమ, మైనారిటీ పాఠశాలల ప్రిన్సిపాల్స్, వసతి గృహాల వార్డెన్లు, ఎంఈఓలు, హెడ్ మాస్టర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను పరిశీలించిన సబ్ కలెక్టర్

**పెద్ద కొడప్గల్ డిసెంబర్ 12 (జనం సాక్షి):**



పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను బుధవారం సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. సర్వేను త్వరితంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో, ఎంపీఓ లక్ష్మీ కాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

# చాయ్ తాగండి సమస్య పరిస్కరిచండి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 (జనం సాక్షి)**



సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె మూడవరోజు కామారెడ్డి జిల్లాలో ఉద్యోగులు సీఎం తో చాయి పే చర్చ చేయడం జరిగింది. గురువారం చాయ్ గ్లాస్ తో నిరసన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం ఉన్నప్పుడు సమ్మె చేసిన సమయంలో హనుమకొండ జిల్లా ఏకశిలా పార్క్ వద్ద ప్రస్తుత ముఖ్యమంత్రి కాంగ్రెస్ పీసీసీ హోదాలో వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనకి వస్తే వంద రోజులు మీ సంఘ నాయకులను ప్రజా దర్బాల్లో కూర్చుండబెట్టి సమస్యలపై చర్చించి టీ తాగినంత సమయంలో జీవో ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్న గడిచిన ఎమ్మెల్యేను మంత్రాలను కలిసిన ఫలితం లేకపోవడంతో తాము నిరవధిక సమ్మెలో పాల్గొన్నామని సీఎం చాయ్ తాగి మా సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు మా సంఘ నాయకులతో చర్చలు విఫలం కావడంతో కస్తూర్బా గాంధీలో పాఠశాలలో బోధన జరగటంలేదని, ఓ ఎస్ సి సర్వేను బహిష్కరించామని, మధ్యాహ్న భోజన బిల్లు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ చెయ్యాలని, అప్పటివరకు వెంటనే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి మా సత్తా ఏంటో చూపిస్తామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉపాధ్యాయ సంఘ నాయకులైన టిటియు జిల్లా అధ్యక్షులు ఎండి ముజ్బుద్దీన్ వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది మరియు అధ్యక్షులు రాజ్ కుమార్ రెండు వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది పి ప్రవీణ్ కుమార్ ఎస్ టి యు టి ఎస్ అధ్యక్షులు 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తూ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మీకు అండగా ఉంటామని ఇంకను ప్రభుత్వము స్పందించకుంటే టీచర్ అండ్ సైతం మీ సమ్మె దీక్షలో ఉంటామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మహిళా అధ్యక్షురాలు వాసంతి గౌరవ అధ్యక్షులు శ్రీధర్ కుమార్, నాయకులు రాములు,సంతోష్ రెడ్డి, రోబో శీను శైలజ,రాణి,కాళిదాస్,వీణ, గంగ ప్రసాద్, రమేష్, వనజ, కృష్ణ,లక్ష్మణ్,దినేష్ అశోక్ ఇతరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల సమాచారాన్ని ఈ యాప్ లో పొందుపరచాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 (జనం సాక్షి)**



ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో లబ్ధిదారుల సమాచారాన్ని పక్కగా సేకరించి యాప్ లో పొందూపరచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేయాలని, అవసరమైన భూమి పత్రాలు, ఆహార భద్రత కార్డు, ఇంటి యజమానురాలు ఫోటో లను సేకరించాలని, తద్వారా యాప్ లో పొందుపరాచాలని తెలిపారు. సర్వేకు ఒకరోజు ముందు ఆ గ్రామంలో చాటింపు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్ల మీద దుమ్ము దూళితో శ్వాస కోశా వ్యాధులు

**నూగూర్ వెంకటాపురం డిసెంబర్ 12(జనం సాక్షి)**



వెంకటాపురం మండలంలోని ముత్రవానిగూడెం గ్రామ పరిధిలో ఉన్న ప్రధాన రహదారి అధ్వానంగా మారిందని ప్రజలు వాపోయారు. గ్రామం మధ్యలో రోడ్డు రిపేర్ వర్క్ జరిగి పూర్తి చేయకపోవడంతో రోడ్డు పైన వాహనాలు తిరగడం వలన దుమ్ము, దూళి, ఇళ్లలో వచ్చి ప్రజలు తీవ్రంగా అనారోగ్యం ఫాలో అవుతున్నారని ప్రజలు తెలిపారు.ప్రధాన రహదారిపై చిప్స్ మెటల్ పోసి వదిలేసారని ప్రజలు అన్నారు.ప్రధానంగా ముత్రవాణి గూడెం గ్రామంలో రోడ్డు పక్కన అంగన్వాడి పాఠశాల, ప్రాథమిక పాఠశాల,ఉన్నందువలన వాహనాలురోడ్ల పై తిరగడంతో పాఠశాలలో దుమ్ము, ధూళి వెళ్లి విద్యార్థులు శ్వాసకోస ఖవ్యాధులతో తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని ప్రజలు తెలిపారు. దుమ్ము, దూళి కారణంగా కళ్ళు ఎర్రబడటం, చర్మ సంబంధ వ్యాధులు, ఊపిరితిత్తులు పాడవడం వంటి వ్యాధులు వస్తున్నాయని విద్యార్థులు,తల్లిదండ్రులు,ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు రోడ్డు పనులు పూర్తిచేయాలని కోరారు. ప్రధాన రహదారిపై రోడ్డు వేసే వరకైనా వాటర్ ట్యాంక్ తో రోడ్డు తడపాలని సంబంధిత అధికారులను కోరారు.

# డ్రాప్ ఔట్ అయిన వారిని గుర్తించి కళాశాలలో చేర్పించాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 (జనం సాక్షి)**

ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులు డ్రాప్ ఔట్ అయిన వారిని గుర్తించి తిరిగి కళాశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మధ్యలో కళాశాల మానివేసిన డ్రాప్ ఔట్ విద్యార్థులను మళ్ళీ తరగతి గదిలో కూర్చోబెట్టాలనీ తెలిపారు. కళాశాలల విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కళాశాలకు దగ్గరలో ఉన్న మత్తు, డ్రగ్స్ దుకాణములు ఉన్నట్లయితే పోలీసు అధికారులకు తెలియజేసి మూసి వేయించాలని సూచించారు. మానసికంగా బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి టెలీమానస్ నెంబర్ 14416 కు తెలియజేసి కౌన్సిలింగ్ ఇప్పించాలని తెలిపారు. ఆత్మహత్యల నిరోధానికి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉదయం పూట మెడిటేషన్, యోగా వంటి కార్యక్రమాలను కళాశాలల్లో నిర్వహించాలని తెలిపారు. వార్షిక పరీక్షల రుసుములను విద్యార్థులు చెల్లించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి షేక్ సలాం, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో అందరికీ మంచి రోజులు



**ట్రైకార్ కార్యాలయంలో కవులు, కళాకారులకు ఘన సన్మానం**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలో అందరికీ మంచి రోజులు వచ్చాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సన్మానించిన కవులు, కళాకారులకు ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ట్రైకార్ కార్యాలయంలో ఉద్యమకారుల సమక్ష్యంలో మరోసారి గురువారం ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సన్మాన గ్రహితలను ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం శ్రమించిన పలువురు కవులను, కళాకారులను ట్రైకార్ కార్యాలయంలో మరోసారి సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కవులను, కళాకారులను సన్మానించి గౌరవించుకోవడం మన సంప్రదాయమని, ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈరోజు ట్రైకార్ కార్యాలయంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందని, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి నింపి, తెలంగాణ కీర్తిని నలుదిశలా వ్యాప్తి చేసిన కవులను, కళాకారులను తెలంగాణ ఉద్యమకారుల సమక్ష్యంలో మరోసారి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ను ఆయన అభినందించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యక్తి పూజకు మాత్రమే ప్రాముఖ్యత ఇచ్చిందని, ఎప్పుడు కూడా ఇలాంటి మంచి ఆలోచనలు చేయలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్, కవులు, కళాకారులు అందెశ్రీ, అశోక్ తేజ, పాశం యాదగిరి, సూర్యం, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## డీఈవో రమేశ్ కుమార్



**చారకొండ, డిసెంబరు 12 (జనంసాక్షి)**

ఉపాధ్యాయులు ప్రత్యేక సమావేశం నిర్వహించుకొని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీఈవో రమేష్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆయా సబ్జెక్టుల్లో ఉత్తమ స్థాయి నిర్ధారణకై వార్షిక పరీక్షలపై ప్రత్యేక చర్యలు తీసుకొని వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులు మంచిగా చదివి వార్షిక పరీక్షలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాదించాలని అన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యతమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. 10వ తరగతి విద్యార్థినులు ఉత్తమ శ్రేణి సాధించుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పాఠశాల ఎస్ వో మంజులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో ఝాన్సీరాణి, జీహెచ్ఎం భగవాన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కోసం సీఎంతో చర్చలు జరుపుతున్నాం
మోహన్ బాబుపై రౌడీషీట్ ఓపెన్ చేయాలి
కరీంనగర్ జిల్లా సర్వసభ్య సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

# జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం రూపొందించాలి

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 12 (జనంసాక్షి) :**

టియుడబ్ల్యూజే (ఐజేయు) కరీంనగర్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం జిల్లా హడ్ హాక్ కమిటీ కన్వీనర్ నగునూరి శేఖర్ ఆధ్వర్యంలో ఎల్ఎండిలోని తాపాల లక్ష్మీనరసింహస్వామి ప్రాంగణంలో అట్టహాసంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరాహత్ అలీ, రామ్ నారాయణలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు ఆసుపత్రులకు బిల్లులు చెల్లించకపోవడంతో హెల్త్ స్కీములు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిందని దీనిపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో చర్చలు జరిపినట్లు స్పష్టం చేశారు. త్వరలోనే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల విధి విధానాలు రూపొందుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వడమే లక్ష్యంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. కరీంనగర్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పై నెలకొన్న సమస్యను పరిష్కరించడం కోసం ప్రత్యేకంగా దృష్టి సాధించామని అతి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులుగా మొదటిసారి జిల్లాకు వచ్చిన విరాహత్ అలీ, రామ్ నారాయణలను జిల్లా శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, రాష్ట్ర సబ్ కమిటీ సభ్యులు బల్మూరి విజయసింహారావు, నర్సింగోజు మహేంద్ర చారి, ఈద మధుకర్ రెడ్డి, ప్రకాష్ రావు, ఎన్నికల ప్రత్యేక పరిశీలకులుగా కూతురు రాజిరెడ్డి తోపాటు పలువురు పాల్గొన్నారు.



**టియుడబ్ల్యూజే కరీంనగర్ జిల్లా శాఖ ఎన్నిక**

టియుడబ్ల్యూజే కరీంనగర్ జిల్లా శాఖ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి బుర్ర సంపత్ గౌడ్ పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైన ఎన్నికలు రాత్రి 7 గంటల వరకు కొనసాగాయి. అనంతరం ప్రారంభమైన కౌంటింగ్ తెల్లవారు జాము మూడు గంటల వరకు కొనసాగింది. ముందుగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ఎన్నికల కౌంటింగ్ జరిగింది. అధ్యక్షులుగా గాండ్ల శ్రీనివాస్ 28 ఓట్ల మెజారిటీతో, ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ చంద్రశేఖర్ 106 ఓట్లతో, కోశాధికారిగా వెంకట్ 93 ఓట్ల మెజారిటీతో విజయం సాధించగా ఉపాధ్యక్షులుగా శ్కైలేందర్ రెడ్డి, ఎండి సుకూర్, ఎలక్ట్రానిక్ మీడియా కోటా కింద గాండ్ల సంపత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా సహాయ కార్యదర్శులు దాడి సంపత్ కుమార్, పోలు సంపత్, సిర్ర తిరుపతి, విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కార్యవర్గ సభ్యుల కౌంటింగ్ ప్రక్రియ గురువారం రోజు ఉదయం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించగా కార్యవర్గ సభ్యులుగా జన్నారం శ్రీనివాస్, కె.గంగరాజు, ఎలిగేటి శ్రీనివాస్, బుర్ర పరశురామ్, కె.వేణుగోపాల్, కొంద్ర విజయశంకర్, బి.తిరుపతి, డి.రాజశేఖర్, కె.రఘు, ఎండి రఫీ, రేండ్ల నర్సింగం, కొత్తపెల్లి చేతన్ క్రాంతి, సిరిసిల్ల అనిల్ కుమార్, మోసిన్, దొడ్డే కుమారస్వామి, సారా బుడ్ల రాజిరెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ప్రథమ కార్యవర్గ సమావేశాన్ని స్థానిక కరీంనగర్‌లోని ప్రెస్ భవన్‌లో జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించి పలు తీర్మానాలను ఆమోదించారు.

## పెండింగ్ సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తాలి



**ఖానాపూర్ డిసెంబర్ 12 (జనంసాక్షి)**

నియోజకవర్గంలో నెలకొన్న పెండింగ్ సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తాలని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా నేతలతో కలిసి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సన్ నాయక్ కలిశారు. గురువారం తెలంగాణ భవన్ లో కేటీఆర్ ను కలిసిన సందర్భంగా పలు అంశాలను వెల్లడించినట్లు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నెలకొన్న పెండింగ్ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా అసెంబ్లీలో గలం విప్పాలని కోరారు. కేటీఆర్ ను కలిసిన వారిలో బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ జెడ్పి చైర్ పర్సన్ లోలం శ్యాంసుందర్, బి ఆర్ ఎస్ పార్టీ నిర్మల్ జిల్లా సమన్వయకర్త రామ్ కిషన్ రెడ్డి, ఉట్నూర్ మాజీ జెడ్పిటిసి చారులత, తదితరులు ఉన్నారు.

## పిఎసిఎస్ ల ద్వారా కామన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటు

**భూపాలపల్లి, డిసెంబర్ 12 (జనం సాక్షి):**



ఐ డి ఓ సి మీటింగ్ హాలులో గురువారం పిఎసిఎస్ కార్యదర్శులకు, సహకార సంఘాల సిబ్బందికి కామన్ సర్వసు సెంటర్ల ఏర్పాటు నిర్వహణకై జిల్లా సహకార అధికారి వాఖ్యా నాయక్ ఆధ్వర్యంలో సిఎస్సీ జిల్లా మేనేజరు మాధురి శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో కామన్ పర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేస్తూ ప్రస్తుతం 27 రకాల సేవలు అందుబాటులోకి తెస్తున్నారు, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు పి.రాజు, సి. నాగనారాయణ , ఏరియా అధికారులు. పి శ్రవణ్ , రిలీఫ్ రెడ్డి ,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

**అభ్యర్థులు సమయపాలన పాటించాలి**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ బ్యూరో, డిసెంబర్12 (జనంసాక్షి)**



గ్రూప్ -2 పరీక్షల నిర్వహణకు పగడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి సంబధిత అధికారులతో ఆమె గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. నిర్మల్ పట్టణంలో 24 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 8080 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. డిసెంబర్ 15న ఉదయం 10:00 నుండి 12:30, వరకు మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు, అలాగే 16వ తేదీన ఉదయం10:00 గంటల నుండి 12:30 వరకు, మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్, స్మార్ట్ వాచీలు వంటి వస్తువులతో రాకూడదని అన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతో పాటు జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని కలెక్టర్ సూచించారు. కేంద్రాలలో విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పొరపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించేలా అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పరీక్షల కోఆర్డినేటర్ పీజీ రెడ్డి, డిపార్ట్మెంట్ అధికారులు, గోవింద్, శ్రీనివాస్, నరసింహారెడ్డి, అంబాజీ, రమణ, కిరణ్ కుమార్, శ్రీనివాస్, సుదర్శన్, సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగి అకౌంట్ల నుంచి రూ. 1.15 లక్ష మాయం

**- బ్యాకు ఉద్యోగిని మోసం సైబర్ నేరగాళ్లు**

పాలకుర్తి, డిసెంబరు 12(జనంసాక్షి) ఓ బ్యాంకులో పని చేస్తున్న ఉద్యోగి అకౌంట్ల నుంచి రూ. 1 లక్షా 15 వేలను సైబర్ నేరగాళ్లు మాయం చేసిన ఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో జరిగింది, బాధితుడు తెలిపిన వివరాలి ఉన్నాయి, మండలంలోని, కొండాపురం శివారు మేకలతండాకు చెందిన లాకావత్ ప్రతాప్ పాలకుర్తిలోని సంజాబ్ నేషనల్ బ్యాంకులో పని చేస్తున్నాడు. ప్రతావ్ కు మూడు అకౌంట్లు ఆ బ్యాంకులో ఉన్నాయి, వారం రోజుల క్రితం అదే బ్యాంకులో గోల్ట్ లోను తీసుకోగా రూ.3. లక్షల 50 బ్యాంకులో జమ అయ్యాయి. అయితే అక్కర నిమిత్తం రూ.2 లక్షల 50 వేలు వారం రోజుల క్రితం తీసుకున్నాడు. మిగిలిన డబ్బులను ఆ అకౌంట్లలో ఉంచాడు. మంగళవారం రాత్రి తన మోబైల్లో బ్యాలెన్సు చూసుకోగా డబ్బులు లేక పోయే సరికి ఆందోళన చెందాడు. ఒక ఆకౌంటులో రూ.1000, ఇంకోక అకౌంటులో రూ.14 వేలు, మరో అకౌంటులో రూ. 1 లక్షా మాయమయ్యాయి.. తన డబ్బులను సైబర్ నేరగాళ్లు మాయం చేశారని నిర్ధారణకు వచ్చాడు. ఎలాంటి ఓటీపీ కూడా రాలేదని సైబర్ నేరగాళ్లు రూ.1 లక్షా 15 వేలను మాయం చేశారని తాను మోస పోయినట్లు ఆవేధనతో చెప్పారు. బాదితుడు ఈ ఘటనపై పోలీస్ స్టేషన్లో విర్యాదు చేశాడు. మండలంలోని గత నాలుగు నెలల క్రితం ఇలాంటి మటనలు జరిగాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్, బ్యాంకు అధికారులతో పేరుతో పోన్లు కాని లింకులు వస్తే ఎత్తకూడదని పోలీసులు తెలిపారు.

# గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలకు మహర్దశ

**జిల్లాలో రు. 6 కోట్లతో 30 జి. పి భవనాలకు మంజూరు**

**ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ , పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పనులు**

**ఉత్తర్వులు జారీచేసిన జిల్లా కలెక్టర్**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 12 (జనం సాక్షి)**



గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం నెరవేరాలంటే గ్రామాల్లో అన్ని రకాల సౌకర్యాలు ఉండాలి. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తుంది. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో గల వివిధ మండలాల్లో గల గ్రామపంచాయతీలో పక్క భవనాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 30 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు రు.6 కోట్ల నిధులు మంజూరు చేసింది. జిల్లాలోని 10 మండలాల్లో వీటిని నిర్మించేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ ఈ మేరకు తేదీ 20-11-2024 నాడు ఉత్తర్వు నెంబర్ (ప్రొసీడింగ్) %ూజుజు% 101/2024 విడుదల చేశారు. ఇప్పటికే పలు మండలాల్లో గల కొన్ని భవనాలకు స్థానిక ప్రజాప్రతి నిధులు భూమీ పూజలు సైతం చేశారు. కాగజ్ నగర్ మండలంలోని అంకుసా పూర్, దేహగం మండలంలోని కేస్లాపూర్ గ్రామపంచాయతీ భవనాలకు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పూజలు చేశారు. జిల్లాలోని తి ర్యాని మండలంలోని చింతపల్లి, గోయగం,వాంకిడి మండలంలోని ఇందాని, సరండి, లక్ష్మీపూర్, చింతలమానపల్లి మండలంలోని బూరెపల్లి, దేహెగాం మండలంలోని బోర్లకుంట, పీపీ రావు కాలనీ, కలవాడ, గర్రె, కర్జి, కాగజ్ నగర్ మండలంలోని అంకుసాపూర్, కొత్త సార్సాల, కెరమెరి మండలంలోని బోలా పటాస్, కేళీ - బి, ఇందాపూర్, జోడేఘాట్ , కౌటాల మండలంలోని శీర్ష, పెంచికల్పేట్ మండలంలోని దారోగపల్లి, రెబ్బెన మండలంలోని కైరు కూడా, ఇంద్రనగర్, రాజారం, లక్ష్మీపూర్, పాసిగా 0, సిర్పూర్ టి మండలంలోని ఇటిక్యాల పహాడ్, కర్జపల్లి, లక్ష్మీపూర్, మేడిపల్లి, నవేగం గ్రామపంచాయతీ భవనాలకు నిధులు మంజూరు చేస్తూ కలెక్టర్ వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పనులను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఇంజనీర్ల ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద చేపట్టబోతున్నారు. దీంతో 30 గ్రామ పంచాయతీ భవనాలు నిర్మాణం పూర్తి చేసుకుంటే ఆయా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుతాయి.

## పత్తి కొనుగోళ్లు బంద్

**బోథ్, డిసెంబర్ 12 (జనంసాక్షి)**

బోథ్ మార్కెట్ కమిటీ పరిధిలోని ఉన్న జిన్నింగ్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోళ్లు మూడు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు సీసీఐ అధికారులు తెలిపారు. జిన్నింగ్ లో పత్తి నిలువలు ఎక్కువగా ఉండటం వలన ఈ నెల 13 నుండి 15 వరకు కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. రైతులు గమనించి సహకరించాలని కోరారు.

## హైదర్ షా కోట్ లో 4 ఇళ్లలో దొంగల బీభత్సం

**రాజేంద్రనగర్,డిసెంబర్12(జనం సాక్షి)**



గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ హైదర్ షాకోట్ శాంతినగర్ కాలనీలో దొంగలు బీభత్సం సృష్టించారు. హైదర్ షాకోట్ శాంతినగర్ ఫేస్ 1లో శుభకార్యానికి దైవదర్శనానికి వెళ్లిన ఇంటి యజమానులు ఇదే అదునుగా భావించి తాళం వేసిన ఇండ్లనే టార్గెట్ చేసి ఇంటి తాళాలు పగలగొట్టి, ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడేసిన దుండగులు బంగారం, వెండి, డబ్బుతో ఉడాయించారు. దీంతో బాధితులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి దిగిన నార్సింగ్ పోలీసులు క్లూస్ టీం ఆధారాలతో వివరాలు సేకరిస్తు దర్యాప్తు చేస్తున్నారు.

## శనగ మొక్కజోన్న పంటల సాగువైపు రైతుల ఆసక్తి

**ఆశాజనకంగా శనగ, మొక్కజొన్న పంటలు**

**ఝరాసంగం, డిసెంబరు 12(జనం సాక్షి):**



ఖరీఫ్ లో సాగు చేసిన పత్తి పంట ఈ సంవత్సరం రైతులకు ఎంతగానో నష్టాన్ని మిగిలించింది. పంట చేతికి వచ్చే సమయంలో వాతవరణం అనుకూలించక పోవడంతో ఆశించిన స్థాయిలో దిగుబడులు రాక మార్కెట్లో ధర లేకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. దీంతో రైతులు నష్టాల నుంచి గట్టెక్కాలనే ఆలోచనతో శనగ, మొక్కజోన్న పంటలను సాగు చేశారు. మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు మండల పరిధిలోని కు ప్పానగర్, మాచూనూర్, బర్ధీపూర్, బొరెగావ్, జీర్లపల్లి, ఏడాకులపల్లి, బోప్పనపల్లి గ్రామాల్లో శనగ, మొక్కజోన్న పంటలను రైతులు బోరు, బావుల కింద సాగు చేశారు. సుమారు 4 వేల ఎకరాల్లో శనగ, 600 ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెపుతున్నారు. ఈ పంటలను సాగు చేసి ఇప్పటికి 15 నుంచి 20 రోజులు కావడంతో మొలుక దశలో కన్పిస్తున్నాయి . ప్రస్తుతం పంటలు ఆశాజనకంగా ఉండడంతో రైతుల ఆశలన్నీ శనగ, మొక్కజొన్న పంటలపైనే ఆధారపడి ఉన్నాయి. శనగ, మొక్కజొన్న పంటలకు మార్కెట్లో గిట్టుబాటు ఉండటంతో పాటు మండలంలోని వ్యవసాయ పరపతి సంఘంలో కొనుగోలు చేయడంతో రైతులు ఈ పంటల సాగు పై మొగ్గ చూపుతున్నారు.

# మీ సేవలో 9 రకాల నూతన సర్వీసులు






- త్వరలో మరికొన్ని సర్వీసులు
- ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్

**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 12(జనంసాక్షి)**

కొత్తగా రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి 6 రకాల సర్వీసులు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి 2 రకాల సర్వీసులు మరియు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, సీనియర్ సిటిజెన్ డిపార్ట్మెంట్ నుండి ఒక సర్వీసు అందుబాటులోకి వచ్చాయి అని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తెలిపారు.

1. గ్యాప్ సర్టిఫికేట్ (రెవిన్యూ)
2. నేమ్ చేంజ్ అఫ్ సిటిజెన్ (రెవిన్యూ)
3. లోకల్ కాండిడేట్ సర్టిఫికేట్ (రెవిన్యూ)
4. మైనారిటీ సర్టిఫికేట్ (రెవిన్యూ)
5. సర్టిఫికేట్ పునః జారీ (ఆదాయం, కులం) (రెవిన్యూ)
6. క్రీమీ లేయర్, నాన్-క్రీమీ లేయర్ సర్టిఫికేట్ (రెవిన్యూ)
7. సీనియర్ సిటిజెన్ మెయిన్టనేన్సు మోనిటరింగ్ సిస్టం అప్లికేషను
8. వన్యప్రాణులచే చంపబడిన మానవ/పశువులకు పరిహారంనకు అప్లికేషను (ఫారెస్ట్)9. సమ్మిల్ /టింబర్ డిపో ఫ్రెష్, రెన్యువల్ కు అప్లికేషను (ఫారెస్ట్)

జిల్లా కేంద్రంలోని మీసేవ కేంద్రాలను ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మరియు టీజీ టీఎస్ డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయ్ మీసేవ కేంద్ర యజమానులకు నూతన సర్వీసులపై అవగాహన కల్పించారు. ఎటువంటి సంబంధిత పత్రాలు నమోదు చేయాలో తెలిపారు. ములుగు జిల్లాలోని ప్రజలందరూ ఈ నూతన సర్వీసులను వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే మీ సేవ సెంటర్ కి వచ్చిన ప్రతి సిటిజన్ కి నూతన సర్వీసుల గురించి అవగాహన కల్పించాలని మీసేవ ఆపరేటర్లని ఆదేశించారు. ఎటువంటి తప్పులు లేకుండా అప్లికేషను చేయాలని, ప్రతి ఒక్క మీసేవ సెంటర్లో సిటిజెన్ చార్టర్ , మీసేవ ఫ్లెక్సీస్, స్టేషనరీ తప్పకుండా ఉండాలని, దరకాస్తుదారునితో దురుసుగా ప్రవర్తించవద్దని తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
13 డిసెంబర్ 2024

## తెలంగాణపై ప్రేముంటే
# ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయండి

- కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- 14న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
- ఎమ్మెల్సీ కవితను కలిసిన తెలంగాణ సగర, వంశరాజుల సంఘం నాయకులు



హైదరాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి) : బీజేపీకి తెలంగాణ పట్ల చిత్తశుద్ధి, ప్రేమ ఉంటే బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఉక్కు పరిశ్రమ కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తడి తీసుకురావాలని సూచించారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం సాధ్యంకాదని లోక్ సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన ప్రకటన పట్ల ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కాదని పార్లమెంటు సాక్షిగా తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడం బాధాకరమని అన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలను గెలిపిస్తే ఒక్కరు కూడా స్పందించకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గతంలో ఎంపీగా ఉన్న సమయంలో ఉక్కు పరిశ్రమ కోసం డిమాండ్ చేశారని, ఇప్పుడు మాత్రం మాట్లాడటం లేదని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి ఉక్కు పరిశ్రమలు ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో ఉందని, కాబట్టి కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న చట్టాన్ని మాత్రం అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పారు. ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు సాధ్యం కావడానికి అవసరమైన మరో 100 మిలియన్ టన్నుల ఐరన్ ఓర్ ను ఛత్తీస్ ఘడ్ నుంచి తీసుకువచ్చేందుకు కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వంతో కేసీఆర్ మాట్లాడారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

**ఎమ్మెల్సీ కవితను కలిసిన తెలంగాణ సగర, వంశరాజుల సంఘం నాయకులు**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గురువారం నాడు తన నివాసంలో తెలంగాణ సగర, వంశరాజుల సంఘాల నాయకులు వేర్వేరుగా కలిశారు. ఇటీవల డెడికేటెడ్ కమిషన్ కు బీసీ కుల గణనపై నివేదిక సమర్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొల్ల శివ శంకర్ యుపిఎఫ్ నాయకులు వంశ రాజ రాష్ట్ర అధ్యక్షులు, ఇదిగిచ్చే మురళీకృష్ణ చిందం పాండు నిమ్మల వీరన్న, సగర సంఘ రాష్ట్ర అధ్యక్షులు శెన్ శెట్టి విజయేంద్ర సాగర్ మరియు ఎస్ పి శ్రీను సాగర్, బోశెట్టి భాస్కర్ సాగర్, శ్రీధర్ సాగర్ , గోపి సాగర్, చెన్నయ్య సాగర్, సిద్ది రాములు సాగర్ పాల్గొన్నారు. అయితే, తమ సమస్యలపై శాసన మండలిలో ప్రస్తావించాలని సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విజయేందర్ సాగర్ విజ్ఞప్తి చేశారు. తమకు ప్రభుత్వం ఆరోగ్య భద్రత కల్పన కోసం కృషి చేయాలని కోరారు.

**14న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**

తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చి తెలంగాణ సంస్కృతి, అస్థిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడి చేయడం, అధికారిక ఉత్సవాలు, వేదికలపై విష సంస్కృతిని ప్రవేశపెట్టడంపై ఈ నెల 14వ తేదీన సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలో రౌండ్ టేబుల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో మేధావులు, కళాకారులు, కవులు, రచయితలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు.

# నలుగురు హాస్టల్ సిబ్బందిపై వేటు



వికారాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 12 (జనం సాక్షి): గిరిజన సంక్షేమ వసతిగృహంలో అస్వస్థకు గురైన విద్యార్థినిలు కోలుకున్నారని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం తాండూర్ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమపాఠశాల ను స్థానిక శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... విద్యార్థుల అస్వస్థకు గురికి కారణమైన వార్డెన్ ను, ముగ్గురు వంట సిబ్బందిని తొలగించి కొత్తవారిని నియమించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు. వసతి గృహాల్లోని పిల్లల ఆరోగ్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, అధైర్య పడకూడదని విద్యార్థులకు సూచించారు. వంట కోసం, తాగునీటి నాణ్యతను పరిశీలించేందుకు 12 వేల హెచ్ టు ఎస్ టెస్ట్ వైల్ కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి పాఠశాలలో త్రాగునీటిలో ఏదైనా బ్యాక్టీరియా ఉన్నట్టు తెలుసుకోవడానికి ఇట్టి వైల్ ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనో హా ర్ రెడ్డి మాట్లాడుతూ.. వసతి గృహంలో బాలికలు అస్వస్థకు గురి కావడం తో జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. వసతి గృహం బాలికలకు అండగా ఉంటామని, ఇప్పటికీ బాలికలందరూ కోలుకున్నారని, వైద్యుల పర్యవేక్షణలో వారికి చికిత్సలు చేయడం జరిగింది అని తెలిపారు. తనిఖీలో గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ , కౌన్సిలర్ రత్నమాల, తహసిల్దార్ తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయాల వసతుల కల్పనలో కాంగ్రెస్ విఫలం

- చలికివణుకుతున్న విద్యార్థులు : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,డిసెంబర్ 12 (జనంసాక్షి) : రాష్ట్రంలో గురుకులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదని, దీంతో విద్యార్థులు చలికి వణుకుతున్నారని బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాలయాల్లో వసతులు కల్పించడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కష్టాల కడలిలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలు కొట్టుమిట్టాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులు దుప్పట్లు లేక చలికి వణికిపోతూ నేలపైనే నిద్రిస్తున్నారని, చన్నీటితో స్నానం చేస్తున్నారన్నారు. ఇది ప్రభుత్వ చేతగానితనానికి, అసమర్థతకు నిదర్శనమని మండిపడ్డారు. కేవలం జగిత్యాల జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఇదే రకమైన పరిస్థితులు ఉన్నాయని చెప్పడంలో సందేహం లేదన్నారు. ఆడబిడ్డలు చదువుతున్న పాఠశాల్లో అన్ని వసతులు కల్పించాలని, తగిన విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం సారంగాపూర్ కస్తూర్బా విద్యాలయంలో తొమ్మిది మంది విద్యార్థినులు అస్వస్థత చెందగా, అందులో ముగ్గురిని స్థానిక దవాఖానకు, మరో ఆరుగురిని జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స అనంతరం కోలుకోవడంతో సాయంత్రం ఇండ్లకు పంపించిన విషయం తెలిసిందే. మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన బాలికల హాస్టల్లో ఫుడ్ పాయిజన్ జరిగింది.

# అణు విద్యుత్ ఉత్పత్తిలో ముందున్నాం

- 60 ఏళ్లలో సాధించలేనిది.. రెండు దశాబ్దాల్లో సాధించాం
- వచ్చే పదేళ్లలో మూడు రెట్లు పెరగనున్న అణుశక్తి సామర్థ్యం
- కేంద్ర అణుశక్తి శాఖ మంత్రి జితేంద్ర సింగ్
- లోక్‌సభలో సమావేశాల్లో ప్రకటన



న్యూఢిల్లీ,డిసెంబర్ 12(జనంసాక్షి) : భారత అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గత దశాబ్ద కాలంలో 2014లో 4,780 మెగావాట్ల నుంచి 2024 నాటికి 8,081 మెగావాట్లకు చేరుకుందని కేంద్ర అణుశక్తి శాఖ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం లోక్‌సభలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2031-32 నాటికి అణుశక్తి సామర్థ్యం మూడు రెట్లు పెరిగి 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం తొమ్మిది అణు విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని, అనేక ఇతర ప్రాజెక్టులు ప్రీ-ప్రాజెక్ట్ దశలో ఉన్నాయని, అణుశక్తి సామర్థ్యాన్ని విస్తరించడంలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. 10 అణు రియాక్టర్లకు పెద్దమొత్తంలో ఆమోదం, పెరిగిన నిధుల కేటాయింపులు, ప్రభుత్వ రంగ సంస్థలతో సహకారం, పరిమిత ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో సహా అనేక కార్యక్రమాల వల్ల అణు విద్యుత్ ఉత్పత్తి పెరిగిందన్నారు. గడిచిన 60 ఏళ్లలో సాధించలేనిది, గత రెండు దశాబ్దాల్లో సాధించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ రంగం వంటి వివిధ రంగాలలో అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగిందని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే ఆయన థోరియంపై కూడా మాట్లాడారు. భారత్ దేశంలో 21 శాతం థోరియం నిల్వలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. భారత్ యురేనియంపై ఆధారపడటం తగ్గించాలని చూస్తుందని.. అందుకే భవానీ ప్రాజెక్టు ద్వారా థోరియం నిల్వలను అన్వేషిస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. గత 10 ఏళ్లలో భారతదేశం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు అయినట్లు, 2031-32 నాటికి మూడు రెట్లు పెంచాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. 2031-32, 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2014 తర్వాత రాజకీయ నాయకత్వం అందించిన ఎనేబుల్ పరిసరాలు కీలకంగా మారినట్లు వెల్లడించారు.

# రైతులేమైనా ఉగ్రవాదులా!

- హీరానాయక్‌కు బేడీలు వేయడం అమానవీయం
- గవర్నర్ కూడా అంశంపై విచారణకు ఆదేశించాలి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్‌లోని నంది నగర్‌లో ఉన్న తన నివాసంలో కేటీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తోందని.. బేడీలు వేసి అవమానించడాన్ని తీవ్రంగా ఖండిరచారు. ఈ సందర్భంగా లగచర్ల రైతులకు తాము అండగా ఉంటామని ప్రకటించారు. 'హీర్యా నాయక్‌తోపాటు లగచర్ల రైతులు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం బాగాలేదని.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి' అని కేటీఆర్ వివరించారు. రైతుబిడ్డకు బేడీలు వేసి అన్యాయంగా.. అమానవీయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకువచ్చింది. స్ట్రెచర్‌పై.. అంబులెన్స్‌లో తీసుకురావాల్సిన మనిషిని బేడీలు వేసి తీసుకువచ్చారు. ఇంతటి దుర్మార్గమైన అమానవీయమైన ప్రవర్తన క్షమార్హం కాదు' అని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. 'ఇలా చేయడం రాజ్యాంగంలోని 14, 16, 19 ఆర్టికల్స్ ప్రకారం వారి హక్కులను హరించడమే. కొత్త క్రిమినల్ చట్టం బీఎన్ఎస్ఎస్ ప్రకారం కూడా.. పోలీస్ మాన్యువల్స్, జైల్ మాన్యువల్స్ ప్రకారం అండర్ ట్రావెల్స్ ఖైదీల హక్కులను హరించడమే' అని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. 'హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించాలి. గవర్నర్ కూడా ఈ అంశంపై విచారణకు ఆదేశించాలి' అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. 'రైతులను వేధిస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం జైపూర్‌లో విందులు.. వినోదాలలో జల్సాలు చేసుకుంటూ చిందులు వేస్తున్నారు. కానీ తెలంగాణ గిరిజన రైతులు మాత్రం జైళ్లలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు' అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి హృదయం ఉంటే గిరిజనుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే కేసులు రద్దు చేయాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 'మేము చెప్పిందే నడవాలని అహంకారంతో రేవంత్ రెడ్డి ఆయన సోదరులు గిరిజన రైతన్నల ప్రాణాలు తీస్తున్నారు' అని ఆరోపించారు. 'నా మాట వినలేదు అనే ఏకైక కారణంతోనే లగచర్ల రైతులపై రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు' ని తెలిపారు. బేషజాలకు పోకుండా గిరిజన రైతులపై అక్రమ కేసులను వెనక్కి తీసుకొని జైలు నుంచి విడిపించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. 'రేవంత్ రెడ్డి మాత్రం కక్షపూరితంగా రైతులపై కేసులు పెట్టించారు. ఆయన అహంకారం దెబ్బతిన్నదని, ప్రతిష్టకు తీసుకొని అదే రోజు 17 మంది రైతన్నలను అరెస్ట్ చేయించారు' అని గుర్తుచేశారు. అదుపులోకి తీసుకున్న రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ టార్చర్ చేశారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలతోనే కాలం గడుపుతోంది**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలతో కాలం గడుపుతుందని, కావల్సింది ప్రకటనలు కాదని పథకాలని అవి గుర్తుపెట్టుకుంటే మంచిదని మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌వేదికగా కాంగ్రెస్ ప్రభు త్వాన్ని ఎద్దేవా చేశారు. కోతలు, కూతలు కాదు చేతలు కావాలంటూ చురకలంటించారు. అధి కారంలోకి వస్తే ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అని ఊదరగొటారన్నారు. కానీ ఏడాదిగా ప్రకటనలతోనే కాలం వెళ్లదీస్తున్నారని మండి పడ్డారు. అర్హుల కోసం, అమలు కోసం మం త్రివర్గ ఉపసంఘం అని సభలు, సమావేశాలు పెట్టారని, ఏడాదిగా రైతుబంధు మీద కొండను తవ్వి ఎలుకను పట్టలేదు.. మంత్రివర్గ ఉప సంఘం నివేదిక ఊసేలేదు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసం అబద్ధాలు చెప్పారని, అధికారం దక్కిన తర్వాత పథకాల ఎగ వేతకు కుంటిసాకులు వెతుకుతున్నారని విమ ర్శించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఆత్మ విశ్వాసంతో మీసం మెలేసిన రైతన్నలను.. ఏడాది కాంగ్రెస్ పాలనలోనే అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. ఇప్పటికైనా కల్లు తెరవాలని సూచించారు. వర్షం కురుస్తుందో లేదో, సాగునీరు, కరెంట్, పెట్టిన పెట్టుబడికి తగిన దిగుబడి వస్తుందో.. లేదో? అని తెలియకున్నా భూమిని నమ్మి సేద్యం చేసి ప్రపంచానికి బువ్వను అందించే రైతన్నలకు భరోసా ఇవ్వాలన్నారు. అమ్మల విషయంలో, అన్నదాతల విషయంలో వివక్ష చూపొద్దన్నారు. పథకాల అమలు ఎగవేతకు కారణాలు వెతకొద్దన్నారు.

# వైకల్యం విజయానికి అవరోధం కాదు

- తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- అధిత్య మెహతా ఫౌండేషన్ ఇన్ఫినిటీ పారా స్పోర్ట్స్ అకాడమీ - హై పెర్ఫార్మెన్స్ పారా స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభం
- వరల్డ్ ఎబిలిటీ గేమ్స్ విజేతలకు సత్కారం





హైదరాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి) : వైకల్యం విజయానికి అవరోధం కాదని నిరూపించారని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు. బేగంపేటలోని ఆదిత్య మెహతా ఫౌండేషన్ 'ఇన్ఫినిటీ పారా స్పోర్ట్స్ అకాడమీ'లో ఆధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న హై పెర్ఫార్మెన్స్ అకాడమీని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ ఎబిలిటీ గేమ్స్ 2024లో పతకాలు సాధించిన పారా అథ్లెట్లను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాలపై సంకల్ప బలం సాధించిన విజయం అన్నారు. ఈ క్రీడాకారులు అసమానతలను ధిక్కరించారన్నారు. అవిశ్రాంతంగా శిక్షణ పొంది, అసాధారణ మైలురాళ్లను సాధించారన్నారు. ఇది సంకల్పంతోనే సాధ్యమైందన్నారు. వీరి ప్రయాణం స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ అకాడమీలో సౌకర్యాలు నిజంగా ప్రపంచ స్థాయిలో ఉన్నాయన్నారు. క్రీడాకారులను శక్తివంతం చేయడంలో ఆదిత్య మెహతా ఫౌండేషన్ నిబద్ధత తిరుగులేనిదన్నారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ ఒక వేదిక మాత్రమే కాదని, కలలను సాకారం చేసే కేంద్రం అన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో మధుకర్ నాయిక్ డీ మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో మొదటి పారా స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేయడం చాలా గర్వంగా భావిస్తున్నామని తెలిపారు. ఇది ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు తమ ప్రతిభను ప్రదర్శించడానికి గొప్ప అవకాశాన్ని అందిస్తుందన్నారు. క్రీడాకారులకు అపారమైన ప్రోత్సాహం, శిక్షణ, హ్యాండ్‌హోల్డింగ్ లభిస్తుందన్నారు. పారాలింపిక్స్ 2028లో పారా-అథ్లెట్లను కీర్తి వైపు నడిపించే లక్ష్యంలో ఆదిత్య మెహతా ఫౌండేషన్ ఉందన్నారు. ఈ విజన్‌కు మూలస్తంభంగా పనిచేస్తూ.. పునరుద్ధరించబడిన హై-పెర్ఫార్మెన్స్ పారా-స్పోర్ట్స్ అకాడమీలో అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఈ అకాడమీలో శిక్షణ క్రీడాకారులను ప్రపంచ వేదికపై ప్రకాశించేలా చేస్తాయన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ ట్రస్టీ, ఎలికో లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ వనిత దాట్ల మాట్లాడుతూ ఆసియా ఖండంలో మొదటిసారిగా స్థాపించబడిన లాభాపేక్షలేని ధార్మిక సంస్థ ఇదన్నారు. ఇది క్రీడలను ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఎనిమిది వేల మందికి పైగా మెంటర్‌షిప్, స్క్రీనింగ్, శిక్షణ అందించామని తెలిపారు. ప్రాథమిక స్థాయి ప్రతిభను అంతర్జాతీయ చాంపియన్లుగా మార్చామన్నారు. 300 అంతర్జాతీయ పతకాలు సాధించడంలో కీలక పాత్ర పోషించామన్నారు. జవహర్ నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలు, కేంద్ర సాయుధ పోలీసు దళాల వంటి సంస్థలతో కలిసి పని చేయడం గర్వంగా ఉందన్నారు. పారా ఒలింపిక్స్ 2028, యూత్ ఆసియన్ గేమ్స్‌లో భారతదేశానికి గౌరవాన్ని తీసుకురావడం లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ అధినేత ఆదిత్య మెహతా మాట్లాడుతూ ఇన్ఫినిటీ పారా స్పోర్ట్స్ అకాడమీలో ప్రపంచ స్థాయి సౌకర్యాలు, శిక్షణా కార్యక్రమాలు కలవన్నారు.

**పారా అథ్లెట్లకు సత్కారం**

థాయ్‌లాండ్ లో జరిగిన వరల్డ్ ఎబిలిటీ గేమ్స్‌లో దేశానికి కీర్తి తీసుకొచ్చిన పారా అథ్లెట్లను, జాతీయ, అంతర్జాతీయ పారా అథ్లెట్లను గవర్నర్ సత్కరించారు. పారా సైక్లిస్టులు అర్షద్ షేక్, జ్యోతి గదేరియా.. వీరు పారాలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. హ్యాండ్ సైక్లిస్టులు ప్రశాంత్ అర్కల్ (మహారాష్ట్ర), యూసీఐ పారా సైక్లింగ్ రోడ్ వరల్డ్ కప్-1(ఆస్ట్రేలియా), వరల్డ్ కప్-2 (బెల్జియం), వరల్డ్ కప్ (ఇటలీ) లో పాల్గొన్నారు. ఆసియా పారా సైక్లింగ్ రోడ్ ఈవెంట్ (కజకిస్తాన్)లో పురుషుల హ్యాండ్ సైక్లింగ్ విభాగంలో రజత పతకం గెలిచారు. యోగేశ్ అహిరే (మహారాష్ట్ర), కజకిస్తాన్ రోడ్ ఆసియన్ ఛాంపియన్‌షిప్ పారా సైక్లింగ్ ఈవెంట్‌లో కాంస్య పతకం గెలిచారు. అర్యవర్ధన్ చీలంపల్లి (తెలంగాణ) ఆసియన్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ (2024, ఢిల్లీ)లో 2 రజత పతకాలు గెలిచారు. పవన్ కనోజి (ఆంధ్రప్రదేశ్) ఆసియన్ ఛాంపియన్‌షిప్ ట్రాక్ (2024, ఢిల్లీ)లో 2 కాంస్య పతకాలు గెలిచారు. వరల్డ్ ఎబిలిటీ గేమ్స్ 2024లో మెడల్స్ సాధించిన జేఎన్వీ రంగారెడ్డి అథ్లెట్లను సత్కరించారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, జేఎన్వీ రంగారెడ్డి (నవోదయ విద్యాలయ సమితి)లో శిక్షణ పొందిన యువ అథ్లెట్లు, ఏఎంఎఫ్ పారాస్పోర్ట్స్ అకాడమీ సహకారంతో వరల్డ్ ఎబిలిటీ గేమ్స్ 2024లో 16 పతకాలు సాధించారు. వీడిలో 5 స్వర్ణ పతకాలు, 8 రజత పతకాలు, 3 కాంస్య పతకాలు ఉన్నాయి. వీరిని ఈ సందర్భంగా సత్కరించారు. ప్రథమేశ్ (16) మహారాష్ట్ర, పవర్‌లిఫ్టింగ్‌లో 2 రజత పతకాలు గెలిచారు. దేవేంద్ర (14) తెలంగాణ, షాట్‌పుట్, డిస్కస్ త్రోలో 2 స్వర్ణ పతకాలు, స్ప్రింటింగ్‌లో 1 రజత పతకం విజేత. జ్యోతి (16) హర్యానా జావెలిన్ త్రోలో ఒక స్వర్ణ పతకం, డిస్కస్ త్రో, షాట్‌పుట్‌లో 2 రజత పతకాలు సాధించారు. శివాని (16) ఆంధ్రప్రదేశ్, షాట్‌పుట్‌లో 1 స్వర్ణ పతకం గెలుచారు. సతీష్ (14) ఆంధ్రప్రదేశ్, షాట్‌పుట్, డిస్కస్ త్రోలో 2 రజత పతకాలు వచ్చాయి. ప్రీతమ్ (15) హరియాణా, షాట్‌పుట్‌లో 1 రజత పతకం, జావెలిన్ త్రోలో 1 కాంస్య పతకం పొందారు. జానూ (16) ఉత్తరప్రదేశ్, షాట్‌పుట్, జావెలిన్ త్రోలో 2 కాంస్య పతకాలు, లక్ష్మీకాంత్ (16) కర్ణాటక, ట్రిపుల్ జంప్‌లో 1 స్వర్ణ పతకం సాధించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా జవహర్ నవోదయ విద్యాలయ దక్షిణ విభాగ ఉప కమిషనర్, ప్రాంతీయ అధిపతి టీ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మళ్లీ తుపాకుల మోత

కోసం ముమ్మర గాలింపు చేపట్టారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌పై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ స్పందించారు. యాంటీ నక్సల్ ఆపరేషన్‌లో ఏడుగురుని మావోయి స్టులను మట్టుబెట్టడంలో భద్రతా దళాలు విజయం సాధించాయన్నారు. "ముందస్తు సమచారంతో ఈ రోజు ఈ చర్యలు తీసుకున్నాము. గత ఐదేళ్లలో 219 మంది నక్సల్కైట్లు చనిపోయారు. కానీ ఈ ఏడాది ఇప్పటివరకు 220మంది నక్సల్కైట్లు మృతిచెందారు." అని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా డిసెంబర్ 15న బస్తర్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టు దళం యాక్టివ్ అయ్యిందని పోలీసులకు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమై పోలీసులు, బస్తర్ రేంజ్‌లోని నాలుగు జిల్లాల నుంచి దాదాపు వేయి మంది భద్రతా బలగాలను రంగంలోకి దింపారు. మావోయిస్టుల ఆచూకీ కోసం భారీ ఆపరేషన్ చేపట్టారు. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు.

# ప్రకటనలు కాదు కావల్సింది.. పథకాలు : కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలతో కాలం గడుపుతుందని, కావల్సింది ప్రకటనలు కాదని పథకాల ని అవి గుర్తుపెట్టుకుంటే మంచిదని మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. కోతలు, కూతలు కాదు చేతలు కావాలంటూ చురకలంటిం చారు. అధికారంలోకి వస్తే ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అని ఊదరగొటారన్నారు. కానీ ఏడాదిగా ప్రకటనలతోనే కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. అర్హుల కోసం, అమలు కోసం మంత్రివర్గ ఉపసంఘం అని సభలు, సమావేశాలు పెట్టారని, ఏడాది గా రైతుబంధు మీద కొండను తవ్వి ఎలుకను పట్టలేదు.. మంత్రివర్గ ఉప సంఘం నివేదిక ఊసేలేదు ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఆత్మవిశ్వాసంతో మీసం మెలేసిన రైతన్నలను.. ఏడాది కాంగ్రెస్ పాలనలోనే అప్పులపాలు చేశారని మండిపడ్డారు. రైతన్నలకు భరోసా ఇవ్వాలన్నారు. అమ్మల విషయంలో, అన్నదాతల విషయంలో వివక్ష చూపొద్దన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370